




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక








హైదరాబాద్ సంపుటి:05 సంచిక :67 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ గురువారం- 30 -అక్టోంబర్- 2025


## లొంగిపోయిన 21 మంది మావోలు...

రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన అధికారులు



2

- ఛత్తీస్‌గఢ్‌లో పోలీసుల ఎదుట
- 21 మంది మావోయిస్టుల లొంగుబాటు
- వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు
- ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాలు అప్పగింత
- ఎన్‌కౌంటర్లకు బదులు లొంగుబాటుకే ప్రభుత్వ ప్రాధాన్యం
- మావోయిస్టు అగ్రనాయకత్వం కుదేలు అయిందన్న బస్తర్ ఐజీ

## రూ. 500కే గ్యాస్? సిలిండర్

## రిమోట్ కంట్రోల్‌లో నీతీశ్‌కుమార్ ప్రభుత్వం'



2లో

- బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో అగ్రనేత తేజస్వీ యాదవ్, రాహుల్ గాంధీ
- "బిహార్‌లో బిహారీలకు ఎలాంటి భవిష్యత్తు లేదు. ఇది వాస్తవం.

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు

# ఖాళీగా లేదన్న అమిత్ షా

నితీశ్ బీహార్ సీఎంగా, కేంద్రంలో మోదీ ప్రధానిగా ఉంటారన్న అమిత్ షా మరోవైపు, తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన మహాఘట్‌బంధన్



2లో

ఢిల్లీ : బీహార్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదని ఆయన స్పష్టం చేశారు. నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని, కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రధానమంత్రిగా ఉంటారని తేల్చి చెప్పారు. బీహార్‌లోని దర్భంగాలో బుధవారం జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ, ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు వారసత్వ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి...

## ఎల్లుండి ప్రమాణ స్వీకారం?




2

- మంత్రి వర్గ విస్తరణకు అధిష్ఠానం నుంచి అనుమతి!
- ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఇంకా ఆమోదం తెలపని గవర్నర్
- అయినప్పటికీ మంత్రిగా ప్రమాణ స్వీకారానికి ఏఐసీసీ ఆమోదం!

## మొంథా తుఫాను ప్రభావం...

# అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

- రైతులకు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచన
- మొంథా ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న సీఎం
- ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై హైడ్రా, జీహెచ్‌ఎంసీ వెంటనే స్పందించాలన్న ముఖ్యమంత్రి



2లో

హైదరాబాద్ : మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాయుగుండం ప్రభావంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## మొంథా తుఫాను..

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి



2

- మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు.
- రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు.

## 249 మండలాల్లో తుపాను ప్రభావం

ఏపీని గజగజలాడించిన 'మొంథా' ఎట్టకేలకు మంగళవారం అర్ధరాత్రి తీరం దాటింది.

'మొంథా' ఉత్తర వాయువ్యంగా తెలంగాణ మీదుగా ప్రయాణించి బుధవారం మధ్యాహ్నం ఛత్తీస్‌గఢ్ వద్ద మరింత బలహీన పడనుంది.

బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా ఏర్పడి ఏపీని గజగజలాడించిన 'మొంథా' ఎట్టకేలకు మంగళవారం అర్ధరాత్రి తీరం దాటింది. మచిలీపట్నం-కళింగపట్నం మధ్య కాకినాడకు దక్షిణంగా నరసాపురానికి దగ్గరలో మిగతా..2లో



## మెలిసా హరికేన్.. వణుకుతున్న కరీబియన్ దీవులు

- కరీబియన్ దీవులపై విరుచుకుపడిన మెలిసా హరికేన్
- కేటగిరీ 5 హరికేన్ గా ప్రకటించిన అధికారులు
- గంటకు 295 కిలోమీటర్ల వేగంతో పెను గాలులు
- మెలిసా ధాటికి ఇప్పటివరకు ఏడుగురు మృతి
- 15 వేల మంది పునరావాస కేంద్రాలకు తరలింపు

కరీబియన్ దీవులను 'మెలిసా' హరికేన్ అతలాకుతలం చేస్తోంది. కేటగిరీ 5 హరికేన్ గా మారిన మెలిసా పలు దేశాలపై పెను విధ్వంసం సృష్టిస్తోంది. గంటకు 295 కిలోమీటర్ల భయానక వేగంతో వీస్తున్న ప్రచండ గాలులకు కరీబియన్ దేశాలు వణికిపోతున్నాయి. ఇప్పటికే జమైకాను దాటిన ఈ హరికేన్, మిగతా..2లో



## తుపాను బాధితులకు ఆర్థికసాయం ప్రకటించిన ఏపీ ప్రభుత్వం



2

- మొంథా తుపాను బాధితులకు ఏపీ ప్రభుత్వం ఆర్థిక సాయం
- పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి తొలి దశలో సాయం
- ప్రతి వ్యక్తికి రూ.1000, కుటుంబానికి గరిష్ఠంగా రూ.3000
- ఇళ్లకు వెళ్లే ముందు బాధితులకు నేరుగా నగదు అందజేత
- విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ
- గత వారం కోస్తాంధ్రను అతలాకుతలం చేసిన మొంథా తుపాను

# డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఉంది..

కాని రాసిపెట్టి ఉండాలి: డీకే సురేశ్

విధి రాత ఉంటే తన అన్న ఉన్నత స్థానాన్ని అధిరోహిస్తారని వ్యాఖ్య

అధికార మార్పిడి గురించి తనకు సమాచారం లేదన్న డీకే సురేశ్

పార్టీకి మచ్చ తేకుండా కష్టపడి పనిచేస్తాడని కితాబు



కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని ఉందని ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. విధి రాత ఉంటే తన అన్న ఆ పదవిని అధిరోహిస్తారని వ్యాఖ్యానించారు. అయితే, త్వరలో ముఖ్యమంత్రి మార్పు జరుగుతుందనే ఊహాగానాలపై స్పందించడానికి ఆయన నిరాకరించారు. బీహార్ ఎన్నికల ఫలితాల తర్వాత నవంబర్ నెలలో కర్ణాటకలో అధికార మార్పిడి, మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణ గురించి మీడియా ప్రశ్నించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార మార్పిడి గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని స్పష్టం చేశారు. నవంబర్ అంటే కన్నడ రాజ్యోత్సవం, కన్నడిగుల పండుగ జరుపుకోవడం గురించి తనకు తెలుసన్నారు. నవంబర్ విప్లవం గురించి ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు, ఏఐసీసీ నాయకులను అడగాలని ఆయన అన్నారు. తన సోదరుడు డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావాలని రాసిపెట్టి ఉంటే అవుతారని, లేదంటే లేదని, దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అయితే, తన సోదరుడిని ముఖ్యమంత్రిగా చూడాలని తాను వ్యక్తిగతంగా కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి అయ్యేందుకు అతను ఎలాంటి లాబీయింగ్ చేయడం లేదని అన్నారు. డీకే శివకుమార్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పదవుల్లో ఉన్నారని, కష్టపడి పని చేయాలని అన్నారు. పార్టీకి ఎలాంటి మరక అంటించకుండా ముందుకు సాగాలని సూచించారు. ఆయన చాలా బాగా పని చేస్తున్నారని, ఇదే తీరు కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

- మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష
- తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి
- ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచన
- దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టాలన్న ఆదేశాలు
- బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం



అమరావతి : మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు మిగతా..2లో

విజేత
గురువారం- 30 -అక్టోబర్- 2025

# మొంథా తుఫాను ప్రభావం... అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన




ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

# రూ. 500కే గ్యాస్? సిలిండర్- రిమోట్ కంట్రోల్?లో నీతీశ్‌కుమార్ ప్రభుత్వం’

మొదటి పేజి తరువాయి

ఢిల్లి : భారతీయ జనతా పార్టీ బిహార్‌లో రిమోట్ కంట్రోల్ ద్వారా నీతీశ్‌కుమార్ ప్రభుత్వాన్ని నడిపిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. అధికారం కోసం నీతీశ్ కుమార్‌ను ఆ పార్టీ వాడుకుంటోందని విమర్శించారు. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముజఫర్‌పుర్ సభలో అగ్రనేత తేజస్వీ యాదవ్‌తో కలిసి రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పై రాహుల్‌గాంధీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్ సామాజిక న్యాయానికి వ్యతిరేకమన్నారు. “బిహార్‌లో బిహారీలకు ఎలాంటి భవిష్యత్తు లేదు. ఇది వాస్తవం. బిహార్‌లో 20ఏళ్లుగా నీతీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఆయన తనను తాను వెనుకబడినవర్గంగా చెప్పుకుంటారు. నేను మిమ్మల్ని అడగాల నుకుంటున్నాను. బిహార్‌లో విద్య, ఆరోగ్యం, ఉపాధి కోసం గత 20ఏళ్లలో నీతీశ్ కుమార్ ఏం చేశారో చెప్పండి. మీకు ఇక్కడ ఏమీ దొరక్కపోయినా అదానీకి మాత్రం ఒక్కరూపాయికి భూమి లభిస్తుంది. మీకు మాత్రం ఉద్యోగాలు లేవు. అలాంటి బిహార్ మనకొద్దు. మనకు ఆరోగ్యం, విద్య, ఉపాధి లభించే బిహార్ కావాలి. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో



కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు.”

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

### రూ. 500కే గ్యాస్? సిలిండర్?

మహాగఠ్‌బంధన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే బిహార్‌లో వలసలకు ముగింపు పలుకుతామని అగ్రనేత తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. బిహార్‌ను నేరరహితంగా, అవినీతిరహితంగా మారుస్తామన్నారు. తనకు ఒక్క అవకాశం ఇస్తే బిహార్‌ను దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మారుస్తానని తేజస్వీ యాదవ్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని ఎద్దేవా చేశారు. అవినీతి, శాంతిభద్రతలపై రాజీలేని వైఖరిని అవలంబిస్తానని, బయటి వ్యక్తుల నియంత్రణలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు.

# లొంగిపోయిన 21 మంది మావోలు...
# రెడ్ కార్పెట్ స్వాగతం పలికిన అధికారులు

మొదటి పేజి తరువాయి

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు వ్యతిరేక కార్యాచరణలో భద్రతా బలగాలకు భారీ విజయం లభించింది. ఉత్తర బస్తర్ ప్రాంతంలో బుధవారం 21 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో 13 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. తమ వెంట తెచ్చిన ఏకే-47, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ వంటి 18 అత్యాధునిక ఆయుధాలను వారు పోలీసులకు అప్పగించారు. జంగిల్‌వార్ కాలేజీలో జరిగిన ఈ లొంగుబాటు కార్యక్రమాన్ని అధికారులు ప్రత్యేకంగా నిర్వహించారు. జనజీవన స్రవంతిలోకి వస్తున్న మావోయిస్టులకు రెడ్ కార్పెట్ పరిచి స్వాగతం పలికారు. పునరావాసం కల్పించి తిరిగి సమాజంలోకి ఆహ్వానించాలనే ప్రభుత్వ కొత్త వ్యూహానికి ఇది అద్దం పడుతోంది. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్వయంగా లొంగిపోయిన వారికి రాజ్యాంగ ప్రతులను బహూకరించి, ప్రజాస్వామ్య వ్యవస్థలోకి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ, “ఈరోజు ఉత్తర బస్తర్ ప్రాంతానికి చెందిన 21 మంది నక్సలైట్లు లొంగిపోయారు. వారిని సమాజంలోని అన్ని వర్గాల తరఫున మేము స్వాగతిస్తున్నాం. ఇంకా మిగిలి ఉన్న మావోయిస్టులు కూడా హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పాలసీ ప్రకారం




రక్షణ కల్పిస్తాం. ఒకవేళ ఆయుధాలు వదిలిపెట్టకపోతే, భద్రతా బలగాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది” అని స్పష్టం చేశారు. ఈ నెలలో ఎన్‌కౌంటర్లకు బదులుగా లొంగుబాట్లను ప్రోత్సహించాలన్న ప్రభుత్వ వ్యూహం సత్ఫలితాలనిస్తోంది. హింసను వీడేవారికి అండగా ఉంటామని, ప్రతిఘటించే వారిపై కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వం స్పష్టమైన సందేశం పంపుతోంది. ఈ నెల ప్రారంభంలోనే జగదల్‌పూర్‌లో 208 మంది మావోయిస్టులు 109 ఆయుధాలతో లొంగిపోయిన విషయం తెలిసిందే. మావోయిస్టు అగ్రనాయకత్వం కూడా తీవ్రంగా బలహీనపడిందని ఐజీ సుందర్‌రాజ్ వివరించారు. “ఒకప్పుడు మావోయిస్టు పొలిట్‌బ్యూరో, సెంట్రల్ కమిటీలో 45 మంది సభ్యులు ఉండేవారు. 2025 ప్రారంభానికి ఆ సంఖ్య 18కి పడిపోయింది. ప్రస్తుతం కేవలం 6 నుంచి 7 మంది మాత్రమే మిగిలి దక్షిణ బస్తర్ అడవుల్లో దాక్కున్నారు” అని ఆయన తెలిపారు. లొంగిపోవడానికి ఇంకా సమయం ఉందని, లేదంటే డీఆర్‌జీ వంటి భద్రతా బలగాలు ఎలాంటి ముప్పునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు.

# ప్రణాళిక లేని కాంగ్రెస్ పాలన

దిల్‌సుఖ్‌నగర్‌లో ఉండే పరిచయస్తుడు ఒకరు ఇంటింటికి తిరిగి ఇడ్లీలు అమ్మేవారు. స్వయంకృషితో ఎదిగిన ఆయన ఆ స్థితి నుంచి ఎకరాల్లో భూములు కొనే స్థితికి చేరుకున్నారు. 2014లో రాష్ట్ర విభజన తర్వాత మిత్రులతో కలిసి అమరావతిలో భూముల మీద కోట్లలో పెట్టుబడి పెట్టారు. 2018లో ఆయన పూర్తిగా ఢీలా పడిపోయారు. డిప్రెషన్‌లోకి వెళ్లిపోయే పరిస్థితి. ఓ సారి కలుస్తానని నా దగ్గరికి వచ్చారు. అమరావతిలో భూములు కొని దెబ్బతిన్నానని ఆవేదన వ్యక్తం చేశారు. అతనిలాగానే చాలామంది అమరావతి మరో హైటెక్ సిటీ అవుతుందని నమ్మి పెట్టుబడులు పెట్టి చేతులు కాల్చుకున్నారు. మూడు దశాబ్దాల నుంచి ఆయన వద్ద నేను చిట్టీలు వేసేవాణ్ని. ఇదంతా విన్నాక నా ముఖంలో మార్పు చూసి ‘మీరు కంగారు పడవద్దు. మీ డబ్బు ఎక్కడికీ పోదు. హైదరాబాద్ బంగారం అన్నా. అమరావతిలో నిండా మునిగినా హైదరాబాద్ వల్ల తిరిగి నిలబడ్డా. ఎప్పుడో కోకాపేటతో పాటు అక్కడక్కడ ఎకరం, అర ఎకరం భూమి కొన్నా. ఆ భూములే ఇప్పుడు ఆదుకున్నాయి’ అని ఆయన చెప్పుకొచ్చారు. ఇది తెలంగాణ ఏర్పడిన రెండేండ్ల తర్వాతి సంఘటన. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేండ్లు కావస్తున్నది. హైదరాబాద్‌లో పని చేసి రిటైర్ అయిన సీనియర్ జర్నలిస్ట్‌తో ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పరిస్థితి, ఉపాధి అవకాశాలు దెబ్బతినడం, రియల్ ఎస్టేట్ పడిపోవడం లాంటి విషయాల గురించి మాట్లాడాను. ఆయన నన్ను మధ్యలోనే ఆపేసి, ఎక్కడి వరకో ఎందుకు, ఈ ఇబ్బందులకు తానే ప్రత్యక్ష బాధితుడినని తన బాధ చెప్పుకొచ్చారు. ‘మెదక్ జిల్లాలో నాకు కొంత వ్యవసాయ భూమి ఉంది. అమ్మాయి పెళ్లి కోసం అమ్మడానికి చూస్తే కొనేవారు దిక్కులేరు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రెండెకరాలు అమ్మేశా. అదే ధరకు సులువుగా ఇప్పుడూ అమ్మేయవచ్చని అనుకున్నా. కానీ, రంగంలోకి దిగిన తర్వాత చుక్కలు కనిపిస్తున్నాయి. ధర తగ్గించినా కొనేవారు లేరు. అమ్మాయి పెళ్లి అంటే కొందరు మిత్రులు సహాయం చేసేందుకు ముందుకొచ్చారు. ప్లాట్ల అమ్మకానికి అడ్వాన్స్ వస్తే సాయం చేస్తామని చెప్పారు. అడ్వాన్స్ ఇచ్చేవారు కాదు కదా, కనీసం ప్లాట్ల వైపు చూసే వారే లేరు’ అని తన ఆవేదనను వెలిబుచ్చారు. పైన పేర్కొన్న ఈ రెండు సంఘటనలు తెలంగాణ ఏర్పడినప్పుడు రాష్ట్రంలో దూసుకెళ్లిన రియల్ ఎస్టేట్ పరిస్థితి, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉన్న దీనస్థితికి అద్దం పడుతున్నాయి. రియల్ ఎస్టేట్ పడిపోవడమంటే భూములు అమ్మేవారికి, కొనేవారికి మాత్రమే సంబంధించిన వ్యవహారం కాదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి, ఉపాధి అవకాశాలకు ప్రతీక. రియల్ ఎస్టేట్ ఢమాల్ అంటే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం మాత్రమే కాదు, ప్రజలకు ఉపాధి అవకాశాలు కూడా తగ్గిపోతాయి. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్నది ఇదే. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా స్తబ్దత నెలకొంది. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం కాగానే కొన్ని రోజులు ఇలాగే స్తబ్దత ఏర్పడింది. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏకపక్ష విజయం సాధించగానే రియల్ ఎస్టేట్ రాకెట్‌లా దూసుకెళ్లింది. ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడి పెట్టుబడులు పెట్టారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో కూడా ప్రభుత్వ విధానం ఏమిటో చూద్దామన్నట్టు కొద్ది రోజులు వేచిచూశారు. కానీ, ఆ తర్వాత పరిస్థితి మారిపోయింది. అప్పటివరకు మూణ్నాలుగు లక్షల రూపాయలు పలికిన ఎకరం వ్యవసాయ భూముల ధర కోటి రూపాయలకు చేరుకున్నది. అంతకుముందు తెలంగాణలో



రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యం. భూముల ధరలకు రెక్కలు రావడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్వరూపమే మారిపోయింది. దాంతో ఆత్మహత్యలు ఆగిపోయాయి. ఒక ఎకరం అమ్మి అమ్మాయి పెళ్లి చేస్తానని రైతు ధీమాగా మాట్లాడే రోజులు వచ్చాయి. నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఉన్న వ్యూహం, ప్రణాళికల వల్లనే ఇది సాధ్యమైంది. ఇలాంటి ప్రణాళికల తోనే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను తెలంగాణకు తీసుకురాగలిగారు. సొంత రాష్ట్రం కేరళలో ఇబ్బందులు పడిన వస్త్ర పరిశ్రమ యాజమాన్యాన్ని అప్పటికప్పుడు హెలీకాప్టర్‌లో నాటి పాలకులు తెలంగాణకు తీసుకొచ్చారు. వరంగల్‌లో భారీ వస్త్ర పరిశ్రమ ఏర్పాటు చేయడానికి నాటి మంత్రి కేటీఆర్ చూపిన చొరవ ఎనలేనిది. ఆయన చేసిన కృషి వరంగల్‌కు వరంగా మారింది. ఒక పరిశ్రమ వస్తే ఆ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. కానీ, కాంగ్రెస్‌కు ఈ విషయాల గురించిన పట్టింపే లేదు. కాంగ్రెస్ పాలకులకు ఒక ప్రణాళిక లేదు, రాష్ట్ర అభివృద్ధి, ప్రయోజనా ల గురించి ఆలోచన లేదు. ఐడీపీఎల్ వల్ల రాష్ట్రం ఔషధ పరిశ్రమల కేంద్రంగా మారింది. అలాంటి హైదరాబాద్‌కు కాదని, ఆంధ్రకు కేంద్రం ఫార్మా హబ్‌ను ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల ఫార్మా హబ్‌ను కోల్పోయాం. కేంద్రంతో సంబంధం లేకుండానే కేసీఆర్ హయాంలో ఫార్మా సిటీ ఏర్పాటుకు భూసేకరణ పూర్తయింది. కానీ, కేసీఆర్‌పై వ్యతిరేకతతో సీఎం రేవంత్ ఈ ప్రాజెక్టును అటకెక్కించారు. కొనసాగించి ఉంటే, వేలాది మందికి ఉపాధి లభించేది. మరోవైపు సిమెంట్ కంపెనీ యజమానికి గన్ గురి పెట్టి కమీషన్ కోసం డిమాండ్ చేసినా చర్యలు లేవు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల మెట్రోకు నష్టం వాటిల్లుతున్నదని మెట్రో ఉన్నతాధికారి చెప్తే, ఆయన పారిపోకపోయి ఉంటే అరెస్ట్ చేయించేవాడినని ఢిల్లీ వేదికగా స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. పారిశ్రామికవేత్తలపై ఆ వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపుతాయో పాలకులు గుర్తించడం లేదు. నిర్మొహమాటంగా మాట్లాడుతారని పేరున్న బజాజ్ కంపెనీ యజమాని రాహుల్ బజాజ్ ఏకంగా ప్రధాని మోదీ సమక్షంలోనే పారిశ్రామిక విధానంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కానీ, మన సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఏకంగా అరెస్ట్ చేస్తామంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 2024-25లో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ల ఆదాయం రూ.14,307 కోట్లకు పడిపోయింది. అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 25 శాతం తక్కువ. తెలంగాణ జీఎస్డీపీలో రియల్ ఎస్టేట్ వాటా 8-10 శాతం ఉంటుంది. రియల్ ఎస్టేట్ పడిపోవడంతో ఉపాధి తగ్గిపోయింది. నిర్మాణాలు నిలిచిపోయాయి. కొనుగోళ్లు పడిపోయాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 2023లో 39,869 నిర్మాణాలకు అనుమతులిస్తే, 2024లో 14,043 అనుమతులు మాత్రమే ఇచ్చారు. అంటే 65 శాతం పడిపోయింది. ఇవన్నీ అధికారిక లెక్కలే. రియల్ ఎస్టేట్ అయి నా, స్టాక్ మార్కెట్ అయినా పెరుగుతుంటేనే పెట్టుబడులు వస్తాయి. రియల్ రంగం ప్రభావం ఐటీ ఉద్యోగాలపైనా పడింది. గతంలో ఎన్ఆర్ఐలు పెద్ద మొత్తంలో హైదరాబాద్ రియ ల్ ఎస్టేట్‌పై పెట్టుబడులు పెట్టేవారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రియల్ ఎస్టేట్ దెబ్బతినడంతో ఈ పెట్టుబడుల ప్రవాహం నిలిచిపోయింది. హైడ్రా పేరుతో పేదల ఇండ్లతో పాటు నిర్మాణరంగాన్ని కూల్చడంతోనే ఈ పరిస్థితి దాపురించింది. రాచకొండలో కొత్త నగరాన్ని నిర్మిస్తామని అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల తర్వాత ఫ్యూచర్ సిటీ అని కొత్త రాగం అందుకున్నారు. సిటీల మాట దేవుడెరుగు కనీసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే పరిస్థితి కనిపించడం లేదు. పాలించేవారికి తెలంగాణ గురించి ఒక ప్రణాళిక లేకపోవడం రాష్ట్రానికి శాపంగా మారింది.

మొదటి పేజి తరువాయి

## మరో 48 గంటల పాటు
## అప్రమత్తంగా ఉండాలి: మంత్రి నారా లోకేశ్

వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి” అని ఆదేశించారు. పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్ఠపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. “అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి” అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.

## రాజకీయాల్లో ప్రస్తుతం ఏ సీటు ఖాళీగా లేదన్న అమిత్ షా

లాలూ ప్రసాద్ యాదవ్ తన తనయుడిని ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తే, సోనియా గాంధీ తన కొడుకును ప్రధానమంత్రిని చేయాలనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను ఆర్జేడీ నేతృత్వంలోని మహాఘట్‌బంధన్ ప్రకటించింది. ఎన్డీయే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించలేదు. దీంతో విపక్షాలు ఈ అంశాన్ని లేవనెత్తాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే బీహార్ ఎన్నికలకు వెళతామని ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తాజాగా, నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అమిత్ షా తేల్చి చెప్పారు.

## మొంథా తుఫాను.. అధికారులు
## అప్రమత్తంగా ఉండాలి: మంత్రి సీతక్క

హైదరాబాద్, అక్టోబరు 29: మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫానుపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సీతక్క ఇవాళ(బుధవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు మంత్రి సీతక్క. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్పా ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

## అజారుద్దీన్‌కు మంత్రి పదవి...
## ఎల్లుండి ప్రమాణ స్వీకారం?

హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి లభించినట్టు తెలుస్తోంది. ఎల్లుండి తెలంగాణ మంత్రివర్గ విస్తరణ జరగనుందని, ఆయన మంత్రిగా ప్రమాణం చేస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధిష్ఠానం నుంచి అనుమతి లభించినట్లు సమాచారం. తెలంగాణ మంత్రివర్గంలో 18 మందికి అవకాశం ఉండగా, ప్రస్తుతం 15 మంది మంత్రులు ఉన్నారు. మరో ముగ్గురికి అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మైనార్టీ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు మంత్రిగా అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. అజారుద్దీన్ గత అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ప్రస్తుత ఉప ఎన్నికల్లోనూ పోటీ చేసేందుకు ఆసక్తి చూపినప్పటికీ, ఆయనకు ఎమ్మెల్సీ పదవిని ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాంల పేర్లను ఎంపిక చేసి, గవర్నర్ ఆమోదం కోసం పంపింది. గవర్నర్ ఇంకా ఆమోదం తెలపాల్సి ఉంది. అయినప్పటికీ అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఏఐసీసీ ఆమోదం తెలిపినట్లు సమాచారం.

## మెలిసా హరికేన్.. వణుకుతున్న కరీబియన్ దీవులు

క్యూబాలోని రెండో అతిపెద్ద నగరమైన శాంటియాగో డి క్యూబా వైపు దూసుకెళుతోంది. హరికేన్ తీవ్రతకు అనేక ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకూలాయి. వేలాది ఇళ్ల పైకప్పులు గాలిలో ఎగిరిపోయాయి. ఈ విలయానికి ఇప్పటివరకు ఏడుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో జమైకా, హైతీ దేశాలకు చెందిన వారు చెరో ముగ్గురు ఉండగా, డొమినికన్ రిపబ్లిక్‌లో ఒకరు మరణించారు. జమైకాలోని బ్లాక్ నది పరివాహక ప్రాంతంలో మూడు కుటుంబాలు తమ ఇళ్లలోనే చిక్కుకుపోయినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. వరద ప్రవాహం కారణంగా సహాయక సిబ్బంది వారిని చేరుకోలేకపోతున్నారని తెలిపాయి. ప్రమాద తీవ్రతను గుర్తించిన అధికారులు సహాయక చర్యలను ముమ్మరం చేశారు. హరికేన్ ప్రభావిత ప్రాంతాల నుంచి దాదాపు 15 వేల మందిని ఖాళీ చేయించి తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. మెలిసా హరికేన్‌ను అత్యంత ప్రమాదకరమైన కేటగిరీ 5గా ప్రకటించడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు.

## మొంథా తుఫాను నష్టాన్ని
## అంచనా వేస్తున్న ఏపీ ప్రభుత్వం

శరవేగంగా అధికారులు పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్నారు. అయితే, ప్రాథమిక అంచనాలు వచ్చాక కేంద్ర ప్రభుత్వానికి నివేదించనుంది ఏపీ ప్రభుత్వం. 249 మండలాలు, 48 మున్సిపాలిటీల్లో 18 లక్షల మందిపై తుఫాను ప్రభావం ఉందని అధికారులు గుర్తించారు. మొంథా తుఫానుతో ఏపీలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారని అధికారులు తెలిపారు.

### పశ్చిమ గోదావరి జిల్లాలో భారీగా దెబ్బతిన్న పంటలు

మొంథా తుఫానుతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో పంట నష్టంపై అధికారులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. జిల్లాలో పంటలు భారీగా దెబ్బతిన్నాయని చెప్పుకొచ్చారు. 10 వేల హెక్టార్లలో వరిపంట దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. 5 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం కలిగినట్లు అధికారులు గుర్తించారు. అలాగే, రెండు వేల ఎకరాల్లో రొయ్యల చెరువులు నీట మునిగాయని అధికారులు తెలిపారు.

## తుపాను బాధితులకు ఆర్థికసాయం
## ప్రకటించిన ఏపీ ప్రభుత్వం

మొంథా తుపాను కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. తుపాను ప్రభావంతో పునరావాస కేంద్రాల్లో తలదాచుకుంటున్న వారికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు కేంద్రాల్లో ఉన్న ప్రతి వ్యక్తికి రూ.1,000 చొప్పున, ఒక కుటుంబానికి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు అందించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంపై విపత్తు నిర్వహణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. పునరావాస కేంద్రాల నుంచి బాధితులు తమ ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో ఈ నగదును నేరుగా అందించాలని స్పష్టం చేశారు. మూడు లేదా అంతకంటే ఎక్కువ మంది సభ్యులు ఉన్న కుటుంబాలకు రూ.3,000 సాయం అందుతుంది. ఈ తక్షణ సాయం బాధితుల రోజువారీ అవసరాలకు, అత్యవసర ఖర్చులకు ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. కోస్తాంధ్రను మొంథా తుపాను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం ఇప్పటికే ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పిస్తోంది. తాజాగా ప్రకటించిన ఆర్థిక సాయం బాధితులకు కొంత ఊరట కలిగించే అంశం. అయితే ఇది కేవలం తక్షణ సాయం మాత్రమేనని, ఆస్తి నష్టానికి సంబంధించి పూర్తిస్థాయి పరిహారం అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. బాధితులు తమ స్థానిక అధికారుల ద్వారా ఈ సాయం పొందవచ్చని అధికారులు సూచించారు. తుపాను ప్రభావిత ప్రజలు తిరిగి సాధారణ జీవితం గడిపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. బాధితుల పూర్తి వివరాలు, పంపిణీకి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేస్తున్నారు.

# సింగూర్ ప్రాజెక్ట్ నుండి 10,000 క్యూసెక్కుల వరద నీరు విడుదల మంజీరా పరివాహక ప్రజలు అప్రమత్తం




**అక్షర విజేత మెదక్ :** ఉమ్మడి మెదక్ జిల్లా పరిధిలోని సింగూర్ ప్రాజెక్ట్‌లో నీటి మట్టం వేగంగా పెరుగుతోంది. ప్రాజెక్ట్ పరిసర, ఎగువ ప్రాంతాల్లో కొనసాగుతున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్ట్‌లోకి పెద్దఎత్తున వరద నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు వరద నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు గేట్లు తెరవడానికి సిద్ధమయ్యారు. బుధవారం మధ్యాహ్నం 1 గంటల సమయంలో సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు తెరచి సుమారు 10,000 క్యూసెక్కుల వరద నీరు మంజీరా నదిలోకి విడుదల చేయనున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో, మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున పశువులు, గొర్రెల కాపరులు, రైతులు మరియు నది తీర ప్రాంత ప్రజలు నది సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి అని అధికారులు సూచించారు. ఇక రేవెన్యూ, పోలీస్ మరియు గ్రామ పంచాయతీ అధికారులు నది తీర గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. , పశువులు నది తీర ప్రాంతాల్లోకి వెళ్లకుండా నిరోధించాలని గ్రామస్థులను కోరుతున్నారు. వరద నీరు విడుదల కారణంగా మంజీరా నది పరిసర ప్రాంతాల్లో నీటి మట్టం వేగంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణమే స్థానిక అధికారులను సమాచారం ఇవ్వాలని అధికార వర్గాలు హెచ్చరించాయి నీరు విడుదల నేపథ్యంలో మంజీరా నది పరిసర గ్రామాల ప్రజలు, రైతులు మరియు పశువుల కాపరులు జాగ్రత్తగా ఉండాలి. నది తీర ప్రాంతాల్లోకి వెళ్లకుండా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు.

# పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ డా.రాజునాయక్



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన అవనీల ధనమ్మ, ముత్యాలు దంపతుల రెండవ కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్ డా.రాజునాయక్ 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద ఆడబిడ్డలకు వి ఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. గ్రామంలోని నిరుపేదలకు ఏ ఆపద వచ్చిన సహాయం చేయడంలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పగిల్ల శ్రీనివాస్, కొండాపురం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన మంకు నాగరాజు అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒకే గ్రామానికి చెందిన పంబాల నందిని (19), మంకు నాగరాజు (22) ఇద్దరు ప్రేమించుకున్నారు. కాగా సోమవారం నందిని తన ఇంట్లో ఉరేసుకుని చనిపోయింది. దీంతో మంగళవారం ఆమె కుటుంబ సభ్యులు బంధువులు కలిసి మంచాల పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. అనంతరం బాధిత కుటుంబానికి పరిహారాన్ని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇదిలా ఉండగా నందిని మృతి చెందిన విషయం తెలుసుకున్న నాగరాజు ఆరుట్ల నుండి వెళ్లి ఆగపల్లి గ్రామంలోని తన అక్క వద్ద ఉన్నాడు. మనస్థాపానికి గురైన నాగరాజు ఆగపల్లీ నుండి పెత్తుళ్ల గ్రామం వెళ్ళే రోడ్ లో ఓ చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం గొర్రెల కాపరి మృతదేహాన్ని చూసి స్థానికులకు తెలపడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపముఖ్యమంత్రిని కలసిన డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తెలంగాణ రాష్ట్ర ప్రజాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, నల్గొండ డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టీజీ క్యాబ్ ఎండీ వై.కే. రావు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కంట్రోల్ రూమ్ నెంబర్ పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్




**అక్షర విజేత ఖమ్మం:-** తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితులు, సమస్యలకు వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా మన ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని అన్నారు. వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు వాటి కారణంగా ఏర్పడిన వరద నీటి ప్రవాహ పరిస్థితిని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి బుధవారం క్షుణ్ణంగా సమీక్షించారు. రాబోయే రోజుల్లో కూడా మరింతగా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, జిల్లా ప్రజలు ఎంతో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఈ సందర్భంగా సూచించారు. పోలీస్ అధికారులకు ఎస్పీ ఆదేశాలు జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పోలీస్ అధికారులు వెంటనే తమతమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వాగులు, కుంటలు, చెరువులలోని వరద నీటి ప్రవాహంపై నిరంతరం దృష్టి పెట్టాలని ఆదేశించారు. మరింత పటిష్టంగా బందోబస్త్ నిర్వహించాలని, ముందస్తు జాగ్రత్త చర్యలను పటిష్టం చేయాలని సూచించారు. ముఖ్యంగా, రాకపోకలకు ఆటంకం కలిగించేలా పొంగిపొర్లుతున్న వాగులు,నాళాల దగ్గర రోడ్డులను బ్లాక్ చేయాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలీస్ అధికారులు ఇతర శాఖల అధికారులు, గ్రామాల పెద్దలతో కలసి సమన్వయంతో పని చేయాలని కోరారు. బందోబస్త్ విధులలో పాల్గొనే సిబ్బంది, అధికారులు తప్పకుండా రెయిన్ కోట్లను వినియోగించి, తగు జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ తెలిపారు.

**జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు**

అనంతరం ఎస్పీ జిల్లా ప్రజలకు కొన్ని కీలకమైన సూచనలు చేశారు. ప్రజలు ఎవ్వరూ కూడా నీటి ప్రవాహం వేగంగా వెళ్తున్న వాగులను, కాలువలను, రోడ్డులను దాటే ప్రయత్నం చేయవద్దు. సంయమనం పాటించి, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి. పాతబడిన ఇండ్లు శిథిలావస్థలో ఉన్న భవనాలలో ఎవ్వరూ కూడా ఉండవద్దు. ప్రమాదాలు జరగకుండా తక్షణమే సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని అన్నారు. వర్షాకాలానికి సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఎవరికైనా ఏదైనా అత్యవసరం ఉండి, పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే ఆయా పోలీస్ స్టేషన్స్ అధికారులకు గాని, డైల్ 100 కి గాని, లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056 కు గాని కాల్ చేయాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ప్రజలందరూ సహకరించి, సురక్షితంగా ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# 30 న రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయండి

పేద విద్యార్థుల జీవితాలతో చేలగటమాడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ వికారాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నగర కేంద్రంలోని ఎస్ ఎఫ్ ఐ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి అక్బర్ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నా.రు గత రెండు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంది అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, పిజి కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బంద్ కు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి 1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై , పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ను, ఫీజు రియంబర్స్మెంట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ కళాశాలలు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రొఫెషనల్ కళాశాలలు, యూనివర్సిటీల బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందని,ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ బంద్ లో విద్యార్థులు తల్లిదండ్రులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు రాకేష్ ,జునేద్,అఖిల్, సల్మాన్, రాజు,షోయబ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# 60 శాతం ఉన్న బీసీలకు42 శాతం న్యాయం చేయని అసమర్థ ప్రభుత్వం

సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలె

బి.ఆర్.కృష్ణ ముదిరాజ్,రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు, తక్షణమే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి ప్రముఖులైన బిసి న్యాయవాదులను పెట్టి "స్టే" తీసుకొచ్చి 42 శాతం బీసీల రిజర్వేషన్లతో తక్షణమే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బి ఆర్ కృష్ణ ముదిరాజ్ సూచన చేశాడు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 137ని సూచిస్తుంది. సుప్రీంకోర్టుకు తన నిర్ణయాలను స్వయంగా సమీక్షించుకునే అధికారం ఉంటదని న్యాయం ఉంటే "స్టే ఇచ్చే అధికారం సుప్రీంకోర్టుకు ఉందని అన్నారు. అన్ని అవకాశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యమైన నిర్వహణ కారణంగా గవర్నర్ కు ఆర్డినెన్స్ అమలు కాకపోవడం, జీవో నంబర్ 9పై హైకోర్టులో స్టే ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ తిరస్కరించిందని ఇది కారణం అని చూపించారు, కానీ హైకోర్టులో, సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాదనలు శాస్త్రీయమైనవి సమగ్రమైనవి వాదనలు చేయకపోవడంతో, తెలంగాణలో గ్రామాలలో పట్టణాల్లో మేయర్స్ చైర్మన్ కార్పొరేటర్స్ కౌన్సిలర్స్ చాలా రిజర్వేషన్లు నష్టపోతున్నారు. గ్రామాలలో బీసీ జడ్పిటిసిలు, ఎంపిటీసీలు, వేయిలాది రిజర్వేషన్లు నష్టపోతున్నారు. సర్పంచ్లు అయితే స్వతంత్రం వచ్చి,79 సంవత్సరాల నుండి లక్షలాది సర్పంచుల రిజర్వేషన్లు నష్టపోతున్నారనీ ఉన్నారు.నోటి కాడికి వచ్చిన బీసీల రాజకీయ భవిష్యత్తును బీసీల బతుకులను బజారు పాలు చేసిందని బిఆర్ కృష్ణ ముద్రాజ్ తీవ్రంగా విమర్శించారు. ఇక విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు లేక, లక్షలాది ఉద్యోగాలు నష్టపోతున్నారు.బీసీ లక్షలాది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక పట్టణాల్లో హొటలల్లో స్విగ్గిలలో రకరకాల కూలి నాలి చేస్తూ కఠితమైన బతుకులు బతుకుతున్నారు అని బిఆర్ కృష్ణ ముదిరాజ్ ఆవేదన వ్యక్తపరిచినారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినంత సోయి లేదనీ , గ్రామాలలో పట్టణాల్లో ప్రజా ప్రతినిధులు లేక సరైన రోడ్ లేక సరైన కరెంటు లేక మౌలిక వసతులు లేక గ్రామీణ ప్రజలు కష్ట నష్టాలు పడుతున్నారనీ ఆవేదనను వ్యక్తం చేశారు.రెండున్నర కోట్లు బీసీలకు సరైన న్యాయం చేయక,యావత్తు బీసీల రాజకీయ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేసిందని సగం తెలంగాణ ను బజారు పాలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే అని ఆయన ఆరోపించారు.యావత్తు తెలంగాణ బిసి ప్రజలు రోడ్లపైకి వచ్చి న్యాయము న్యాయం అని కేకలు వేస్తుంటే మా బీసీ బంధువుల ఆర్తనాదాలు ఈ గుడ్డి ప్రభుత్వానికి వినిపిస్తే లేదా? అని బి ఆర్ కృష్ణ ముదిరాజ్ ఆశ్చర్యపోయినాడు. సత్వర మార్గాలు చాలా ఉన్నాయి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన వాగ్దానం అమలు చేయండి, బీసీల రాజకీయ భవిష్యత్తును రాజ్యాంగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నాడు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి స్టే తీసుకొని అంత లోపల అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధానమంత్రి మోడీకి మా బీసీల సాధక బాధకాలు వివరించి, మోడీని ఒప్పించి పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ,బిల్లు పెట్టి పాసు చేయించి 9వ షెడ్యూల్లో పెట్టించాలని అప్పుడే బీసీలకు 42 శాతం రాజ్యాంగ భద్రత కలుగుతదిఅని బి ఆర్ కృష్ణ ముదిరాజ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేసినారు లేని యెడల లక్షలాది బీసీలు, సగం తెలంగాణ ప్రజలు రోడ్లపైకి వచ్చి ధర్మ పోరాటం చేస్తారనీ రాష్ట్ర ప్రభుత్వానికి, బి.ఆర్. కృష్ణ ముదిరాజ్ హెచ్చరించారు.

# మధ్యాహ్న భోజన రికార్డులను పరిశీలించిన యంపిడిఓ శ్రీ కిశోర్ కుమార్




**అక్షర విజేత :** కృష్ణ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో యంపిడిఓ కిశోర్ కుమార్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, బియ్యం నాణ్యత, వంటకు వాడే నీరు, స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్,టేస్ట్ రిజిస్టర్,ఫుడ్ సెఫ్టి కమిటీ రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్మికులతో, విద్యార్థులతో మధ్యాహ్న భోజనం వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజనం సర్వ్ చేసి,భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా యంపిడిఓ భాధ్యతలు చేపట్టిన తరువాత మొదటగా ముడుమాల ప్రాథమిక పాఠశాలను సందర్శించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు అందజేయడం జరిగింది అని ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, పంచాయతీ కార్యదర్శి రాజు,ఉపాధ్యాయులు భారతి,రవికుమార్,ఆస్మా నిషాత్,జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష,సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, నర్సమ్మ, సురేఖ, హఫీజా తదితరులు పాల్గొన్నారు..

# భారీ వర్షం వల్ల మండలం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ప్రజల భద్రత, మా బాధ్యత సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ యం నవీద్




**అక్షర విజేత కృష్ణ :** కృష్ణ మండల సబ్ ఇన్స్పెక్టర్ నవీద్ మండలం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది అని కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా అవసరం లేకపోతే బయటకు వెళ్ళవద్దు అలాగే విద్యుత్ తీగలు, చెట్లు, నీటి ప్రభసాల దగ్గరకు వెళ్లొద్దు. ఇండ్లలోనే సురక్షితంగా ఉండండి అని దీంతోపాటు రైతులు తమ పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించండి. ఎవరికి ఎలాంటి ప్రమాదం గానీ అత్యవసర పరిస్థితి ఉంటే వెంటనే కృష్ణ పోలీస్ స్టేషన్ సంప్రదించండి అని అలాగే 100 డయల్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని. ప్రజల భద్రత మా బాధ్యత అని సబ్ ఇన్స్పెక్టర్ నవీద్ తెలిపారు.

# గోపాల్పేట్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలి






**అక్షర విజేత గోపాల్పేట్ ,రేవల్లిబీ :** వనపర్తి జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం గోపాల్పేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, అటెండెన్స్ వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాల ప్రభావం ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో ఆస్పత్రికి వచ్చే రోగులకు డెంగ్యూ పరీక్షలు కొనసాగించాలని. అదేవిధంగా మలేరియా, డెంగ్యూ కు సంబంధించిన మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో రూపొందించిన హెల్త్ యాప్ లో టీబీ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్ కు సంబంధించిన రిపోర్టులను అప్లోడ్ చేయాలని ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని కలెక్టర్ ఆదేశించారు. వీరితోపాటు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, వైద్యాధికారులు పరిమళ ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం

**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా సమాజ సేవలో భాగస్వామ్యాన్ని గుర్తుచేస్తూ కొముర౦ భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబచారు ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కాంతిలాల్ లాల్ పాటిల్ ఐపిఎస్ ప్రారంభించి స్వయంగా రక్తదానం చేశారు ఆసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఐపీఎస్ రక్తదానం చేసి పోలీస్ వ్యవస్థ సమాజ సేవలో ఎప్పుడూ ముందుంటుందనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ**

రక్తదానం మనిషి చేయగలిగే అత్యున్నత మానవతా సేవ అని తెలిపారు మన రక్తం మరొకరి ప్రాణానికి ప్రాణాధారం అవుతుంది.ఇది కేవలం దానం కాదు మనిషితనం పట్ల ఉన్న నిజమైన నిబద్ధత అని పోలీసు ఉద్యోగం అంటే కేవలం చట్టం పరిరక్షణ మాత్రమే కాదు ప్రజల జీవన రక్షణ కూడా అని అందుకే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ప్రతి పోలీస్ పాల్గొనాలి అని తెలిపారు పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మనం చేసే ప్రతి సేవా కార్యక్రమం



వారికి అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు అలాగే రక్తదానం చేయడానికి ముందుకొచ్చిన 103 మంది స్థానిక యువతకి పోలీస్ అధికారులకు పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది కి ఎస్పీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు వారి సేవాభావం సమాజంలో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు రేపు అనగా అక్టోబర్ 30 అమరవీరుల పోలీస్ అమరవీరుల సంస్మరణ



వారోత్సవాలలో భాగంగాసైకిల్ ర్యాలీనీ నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు కాగజ్ నగర్ డిఎస్పి వాహిదుద్దీన్ సిఐలు ఆర్ఐ లు ఏఆర్ హెడ్ క్వాటర్స్ సిబ్బంది స్పెషల్ పార్టీ సిబ్బంది పోలీస్ స్టేషన్ సిబ్బంది హెూం గార్డులు మరియు ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు

# ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై బీజేపీ దేశవ్యాప్త కుట్ర

### ఇది చరిత్రలోనే అతిపెద్ద రాజకీయ కుట్ర

### నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు ఆన్ రాక్స్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్ హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, దేశంలో అందరికన్నా ముందుగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రం చేయడం, దాన్నికర్ణాటక కాంగ్రెస్ సర్కార్ ఫాలో అవ్వడం, దేనికి నిదర్శనం అని నేషనల్ ప్రెసిడెంట్ ఫర్ మాల మహానాడు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్.ఎస్ రత్నాకర్ ప్రశ్నించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఇదంతా తెలిసే జరుగుతోందా అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని డప్పు కొట్టుకునే రేవంత్ రెడ్డి, ఈ సామాజిక న్యాయం ఎస్సీలకు రిజర్వేషన్ పేరుతో పడేసే కేవలం ఎంగిలి మెతుకుల్లోనేనా? ఈ దేశ సంపద, ముఖ్యమంత్రి పదవి, మంత్రి పదవులు ఈ దేశ పరిశ్రమలు జడ్జెస్ నియామకాలు, పరిశ్రమల్లో అక్కర్లేదా? ఆ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిజానికి ఎస్సీ వర్గీకరణ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందన్నారు. ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ అని అడిగారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని ప్రశ్నించారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు మాల సామాజిక వర్గం పై ప్రగతించుకుంటే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలపై తనకు ఏ విధమైన ఈర్ష ద్వేషాలు ఉన్నాయో చేసి చూపించారని, ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి.. ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటుపడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా మాల జాతిని




తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి. తెలుగు రాష్ట్రాల్లో ఏనాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉందని, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయామని అన్నారు. శాంతియుత పోరాటానికి సిద్ధంగా ఉన్నామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గైని గంగారామ్, సక్కి ప్రభంజన్, సక్కి సంజీవ్, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, కొప్పుల ప్రేమ్ బాబు, నెల్లి సూరిబాబు, కనికెళ్ల నాని తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవాలని పిలుపు

**అక్షర విజేత: ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా కౌన్సిల్ సమావేశం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం భూక్తపూర్ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశం కు ముఖ్యతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఇంచార్జి యస్ విలాస్ పాల్గొన్నారు. అయన రాష్ట్ర రిపోర్టును ప్రవేశ పెట్టి మాట్లాడుతు, ఈ నెల 31న ఏఐటీయూసీ106 ఆవిర్భావ దినోత్సవన్ని, జిల్లా వ్యాపితంగా ఘనంగా జరుపుకోవాలని అలాగే ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా అనుబంధ సంఘాలు లో ఉన్న అన్ని మండలాల 2024-25 సంవత్సరాలకు సంబందించిన సభ్యత్వం వెంటనే చెల్లించుకొని, అన్ని మండలాల మహాసభల తేదిలు, నిర్ణయించి మంచి నాయకత్వాన్ని ఎన్నుకొని ఏఐటీయూసీ ఆదిలాబాద్ జిల్లా మహాసభలు 2026 జనవరి 31న ఘనంగా జరుపుకొని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల అవాలంబిస్తున్న, వ్యతిరేక విధానాలను ఎండ కట్టడం కోసం




కార్యాచరణ రూపొందించుకోని, పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. అలాగే శ్రామిక బాట లు మండల కొటాలవారీగా పూర్తి చేసుకోవాలని 2026 రాష్ట్ర మహాసభలకు సిద్ధ కావాలని కార్మికులకు కార్మిక నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో




ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, డిప్యుటీ ప్రధాన కార్యదర్శి గాజంగుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకళ, అఫ్రోజ్, గంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు ఉస్మాన్, రమణ, ఆశన్న, కాంతారావు, ఏ . ఐ.టి.యు.సి జిల్లా కోశాధికారి రాజన్న, ఖాసీం, మండల నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సార్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది



ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.

**అక్షర విజేత షాద్నగం :** కేసీఆర్ సార్ చేసిన అభివృద్ధితో సునీతమ్మనే గెలుస్తుంది ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచార



పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడి జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలె స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి గూడలో మాగంటి సునీతమ్మ ఎన్నికల ప్రచారం

**పాల్గొన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రా రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మను కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గెల్పిస్తామని ప్రజలె స్వచ్ఛందంగా చెప్తున్నారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. సోమాజిగూడ డివిజన్ లోని ఎల్లారెడ్డిగూడలో మాగంటి సునీతమ్మ ఇంట్టింటి ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పోరేటర్ మహేష్ యాదవ్, భూత్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శనకు పిలుపు

### సుప్రీం న్యాయమూర్తిపై దాడిని ఖండించిన ఎం.ఆర్.పి.ఎస్., ఎం.ఎస్.పి. నాయకులు

**అక్షర విజేత గరిడేపల్లి :** సుప్రీం న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1న హైదరాబాద్ నగరంలో "దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన" నిర్వహించనున్నట్లు ఎం.ఎస్.ఎఫ్. సూర్యాపేట జిల్లా సమన్వయకర్త పందింటి నవీన్ తెలిపారు ఈ సందర్భంగా గరిడేపల్లి మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎం.ఆర్.పి.ఎస్. మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి అధ్యక్షత వహించారు. రవి మాట్లాడుతూ %-% దేశ రాజ్యాంగాన్ని కాపాడే అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. సనాతన ధర్మం పేరిట జరుగుతున్న అరాచకాలు రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదని ఆయన పేర్కొన్నారు. దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌తో పాటు ప్రేరేపించిన వారిపై కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1న చలో హైదరాబాద్ ఈ దాడి భారత రాజ్యాంగంపైనే కాకుండా దేశంలోని ప్రతి పౌరుడిపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామని తెలిపారు. నవంబర్ ఒకటవ తేదీన హైదరాబాద్ నగరంలో తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దళిత సంఘాలు, ప్రజా సంఘాలు భారీ స్థాయిలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఈ మహా ప్రదర్శన ద్వారా ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు దృష్టి సారించేలా నిర్వహించనున్నామని పిలుపునిచ్చారు. పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్.%-%ఎం.ఎస్.సి. మండల సమన్వయకర్త కుర్రి వెంకన్న, కళాకారుల సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కోట వీరస్వామి, మండల ప్రచార కార్యదర్శి కడప వీరస్వామి, ఉపాధ్యక్షులు దూరే వినోద్, గారకుంట తండా అధ్యక్షులు బచ్చలకూరి నవీన్, రాజ్ మహమ్మద్, పిట్ట శ్రీను, కాశయ్య, మహేష్,




మచ్చ వేణు, పిట్ట నాగరాజు, రాజరత్నం, సిద్దు, నకరికంటి రవి, బచ్చలకూరి నాగార్జున, అలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




# భారీ వర్షం వల్ల మండలం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

### ప్రజల భద్రత, మా బాధ్యత రేవల్లి సబ్ ఇన్స్పెక్టర్ రజిత

### అత్యవసర పరిస్థితి ఎదురైతే 8712670615 నంబర్ను సంప్రదించండి

**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ రజిత రేవల్లి మండలం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం ప్రకారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. కావున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అదేవిధంగా అవసరం లేకపోతే బయటకు వెళ్ళవద్దు అలాగే విద్యుత్ తీగలు, చెట్లు, నీటి ప్రభసాల దగ్గరకు వెళ్లొద్దు. ఇండ్లలోనే సురక్షితంగా ఉండండి. దీంతోపాటు రైతులు తమ పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించండి. ఎవరికి ఎలాంటి ప్రమాదం గానీ అత్యవసర పరిస్థితి గానీ వెంటనే రేవల్లి పోలీస్ స్టేషన్ సంప్రదించండి. అలాగే 87126 70615 అనే నెంబర్ కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని. ప్రజల భద్రత మా బాధ్యత అని రేవల్లి సబ్ ఇన్స్పెక్టర్ రజిత తెలిపారు.

# చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమం

### ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి... భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం




**అక్షర విజేత షాద్నగర్ :** విద్యార్థిని విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు శీలం శ్రీకాంత్ మరియు బీఆర్ఎస్వి నాయకులు పాల్గొన్నారు. ఈ రోజు బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చలో కలెక్టరేట్ ధర్నా కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట బీఆర్ఎస్వీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది..వేంటనే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు...

# కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తెలకపల్లి ఎస్సై బి నరేష్




**అక్షర విజేత తెలకపల్లి :** తెలకపల్లి మండలంలోని 24 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బి నరేష్ సూచించారు. అలాగే శిథిలా వ్యవస్థలో ఉన్న ఇండ్లలో గాని మట్టి ఇండ్లలో ఉండేవారు, ప్రమాద స్థాయిలో ఉంటే గ్రామాలలో ఉన్న గవర్నమెంట్ బిల్డింగ్లలో ఉండవచ్చని, అదేవిధంగా తెలకపల్లి నుండి అచ్చంపేట తెలకపల్లి నుండి కల్వకుర్తి వెళ్లే మార్గంలో దుందుభి వాగు భారీగా ప్రవహిస్తున్నందున ఆ యొక్క రోడ్డు బ్లాక్ చేయడం జరిగిందని తెలిపారు. ఎవరు కూడా యొక్క రోడ్డులో ప్రయాణం చేయకూడదని, మీ యొక్క పరిసర ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బంది వాతావరణం నెలకొన్న వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరని ఆదేశించారు. అదేవిధంగా గ్రామాలలో ప్రజలు ఎవరూ కూడా చెరువులు, వాగులు ప్రవహిస్తున్న ప్రదేశంలోకి వెళ్లకూడదని సూచించారు.

# గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి పట్టణంలోని జంగిడిపురం సంతోష్ నగర్ లో కడుకుంట్ల జిల్లా పరిషత్ హై స్కూల్లో పీ టి గా విధులు నిర్వహించే బొల్లారం కు చెందిన నిరంజన్ గౌడ్ నూతన గృహప్రవేశానికి బుధవారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన సత్యనారాయణ స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించి నూతన గృహాన్ని నిర్మించుకున్న నిరంజన్ గౌడ్ తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, వనపర్తి పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి , వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు చివరి గింజ వరకు కొంటాం

### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి దాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి స్పష్టం చేశారు.వనపర్తి జిల్లా పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.జిల్లా మొత్తంలో మొదటి విడతగా 396 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఇందులో మహిళా సంఘాల ద్వారా 170 కేంద్రాలు పి ఏ సి ఎస్ ద్వారా 218 కేంద్రాలు మెప్మా ద్వారా 8 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారుఈ సందర్భంగా బుధవారం పెద్దమందడి మండలం వెల్టూరు, చిట్యాల సమీపంలోని వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆయన ప్రారంభించారు.కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నిర్వాహకులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రఘుపతిరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ, పట్టణ ప్రముఖ వైద్యులు, పగిడాల శ్రీనివాస్ రెడ్డి, ఎత్తం రవి, లక్కాకుల సతీష్, గోపాల్పేట ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశీలారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల సభ్యురాలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మామడ మండల పరిషత్ కార్యాలయం లో డి ఎల్ పి ఓ సమీక్షా సమావేశం...



**అక్షరవిజేత మామడ :** డివిజనల్ పంచాయతీ అధికారి లింగమయ్య మండలం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.అనంతరం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన డిఎల్పివోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపిడివో సుశీల్ రెడ్డి, ఎంపివో ఉపేందర్, కార్యదర్శులు సన్మానించారు.గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ఎక్కడో పుట్టి ఎక్కడో చావు



**అక్షర విజేత కృష్ణ :** బ్రతుకు దేరువుకోసం ముంబయి కి వలస వెళ్ళాడు మురర్ దొడ్డి గ్రామానికి చెందిన జిందప్ప అయన దినసరి కూలి గా గత పది సంవత్సరాలుగా బొంబాయి లో రోజువారి కూలిగా పనికి పోయేవాడు అని పని చేస్తూ బిల్డింగ్ నుండి కింద పడి మృతి చెందినట్టు తెలిపారు ఎక్కడో పుట్టి ఎక్కడో చావడం అనేది ఒక దినసరి కూలికే ఉంటుంది అని పుట్టిన ఊరుని కుటుంబాన్ని చుట్టాలని వదిలి బొంబాయి లో బ్రతుకు దేరువుకోసం వెళితే ఇలా జిందప్ప చనిపోవడం మురర్ దొడ్డి గ్రామం లో విషాదచాయలు అలుముకున్నాయి

# మెంథాస్ తుఫాను కారణంగా జాగ్రత్తలు పాటించండి

## కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ



**అక్షర విజేత ఖమ్మం:-** 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ దగ్గర ఉండి డివిజన్ లో వర్షాల కారణంగా పలుచోట్ల నిల్వ ఉన్న నీటిని మున్సిపాలిటీ సిబ్బంది సాయంతో గాడి గొట్టించి తొలగించడం మరియు సైడ్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయించడం జరిగినది. అలాగే మొంథా తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నిల్వ ఉన్న నీటి దగ్గరకు గాని, తడిచిన కరెంటు స్తంభాల దగ్గరకు గాని వెళ్లకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ గారు పిల్లల తల్లిదండ్రులకు తెలియ చేయడం జరిగినది . ఈ కార్యక్రమంలో జవాన్ నాగరాజు, పాషా, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# యువకుల రక్త దానం - అభినందించిన సిపి



**అక్షర విజేత, ఏర్గట్ల :** ఈ ఆర్మూర్ లో పోలీస్ అమరవీరుల దినోత్సవ సంతాప దినాల సందర్భంగా ఏర్గట్ల మండల కేంద్రం నుండి 25మంది యూత్ సభ్యులు పాల్గొని రక్త దానం చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య , ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ సత్యనారాయణ గౌడ్, ఎస్ ఐ రాజేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన యువకులను సిపి అభినందించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు డొనేషన్ సంస్థ చొరవ




**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో తరచు జరుగుతున్నటువంటి రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి అదే గ్రామానికి చెందిన డొనేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు స్థానిక ఎస్సై దామోదర్ ను కలిసి రోడ్డు ప్రమాదాల గురించి వివరించగ,తక్షణమే ఎస్సై చొరవ తీసుకొని 4 బారి గేట్లు ఎర్రవల్లి గ్రామపంచాయతీకి అందించడం జరిగింది.ఈ బారి గేట్లు రహదారి ఇరువైపులా డొనేషన్ సేవ సంస్థ సభ్యులు అందరూ కలిసి ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ వికాస్ రెడ్డి ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

## విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ దాడి దుర్మార్గపుచర్య

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం

## దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ

## విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.




**అక్షర విజేత ఖమ్మం :** భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారుదేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో దిక్కు జరుగుతూనే ఉన్నాయి. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నాం. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగింది. ఆ సంఘటనతో దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారు. ధర్మం ముసుగులో విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశ భక్తులు ఎట్లా అవుతామని అని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారని అన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించారని ఐదుగురు జడ్జిల బృందం అర్థగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని దళితులు అవమానాలు దాడులు, హత్యలు, జరిగినా న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు మానవ హక్కుల కమిషన్ రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ మా విశ్వాసాల పరంగా దాడి చేశాం దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాల్సిందే నని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకు అని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడ జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని కుల మత రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదులు రావాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్శపు ఇసుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే కళాశాలల ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ మద్దతు

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్

## పెండింగ్ లో ఉన్న 1200 ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి

**అక్షర విజేత ఆదిలాబాద్ ప్రతినిధి:-** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ పెండింగ్లో ఉంది దీనిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం రోజు రాష్ట్రవ్యాప్త కళాశాలల బందుకు డివైఎఫ్ఐ మద్దతు ఇస్తుందని అన్నారు కొమురం భీం జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలు బంద్ పాటించాలని వారు అన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ డిగ్రీ విద్యార్థులు మరియు పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉండటం తోని పేద విద్యార్థుల్లో పై చదువులు చదవలేక పోతున్నారని అన్నారు ఫీజుల ద్వారానే పేద విద్యార్థులు విద్యాని అభ్యసిస్తున్నారని అలాంటి పెద విద్యార్థులకు నేడు పెండింగ్లో ఉన్న ఫీజు రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు దాదాపు 1200 కోట్లు పెండింగ్లో ఉందని అన్నారు దీనిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు కళాశాలల యజమానం ప్రభుత్వానికి పలుసార్లు సమాచారం ఇచ్చిన విడుదల చేయకపోవడంతో విద్యార్థుల సర్టిఫికెట్ కోసం యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు గత పాలకులు మరియు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఇది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు ఫీజులు విడుదల కాక పేద విద్యార్థులు విద్యాకు దూరమవుతున్నారని వారు అన్నారు గురువారం రోజు జరగబోయే కళాశాల బందుకు డివైఎఫ్ఐ మద్దతిస్తూ బందులో పాల్గొంటామని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికానంద్ జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు మామడ మండల పరిషత్ కార్యాలయం లో డి ఎల్ పి ఓ సమీక్షా సమావేశం... అక్షరవిజేత మామడ: డివిజనల్ పంచాయతీ అధికారి లింగమయ్య మండలం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.అనంతరం బుధవారం మండల పరిషత్




కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన డిఎల్పివోగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఎంపిడివో సుశీల్ రెడ్డి, ఎంపివో ఉపేందర్, కార్యదర్శులు సన్మానించారు.గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని అధికారులకు సూచించారు. ఇందులో మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారులకు ఊడిగం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కార్మిక చట్టాలను మార్చేసి కార్మికులకు ఉన్నహక్కులను హరించేవిధంగా 4 కోడులుగా విభజించి కార్మికులకు భద్రత లేకుండా చేసి కార్మికుల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ విధానాలను కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ వీరయ్య అన్నారు. సిఐటియు 11వ జిల్లా మహాసభల ముగింపు సందర్భంగా హాజరైన ప్రతినిధులను ఉద్దేశించి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్. వీరయ్య మాట్లాడుతూ దేశంలో కనీస వేతనాలు అమలు జరపకుండా, పనిగంటలను పెంచుతూ లాభాలను చేకూర్చే పద్దతుల్లో విధానాలను రూపొందించి శ్రమ దోపిడీకి పాల్పడే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు పోతున్నదని దీంతో కార్మికులు శ్రమదోపిడీకి గురవుతున్నారని అన్నారు. మరొకవైపు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వ్యవస్థలను పెట్టుకుని శాశ్వతంగా తామే అధికారంలో ఉండే విధంగా ఆలోచించటం, మనువాద సిద్ధాంతానికి అనుగుణంగా తన విధానాలను అమలు జరపాలని చూస్తున్నారని ఈ విధానాలను తిప్పి కొట్టడానికి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పటానికి కార్మిక వర్గం ఐక్యంగా కుల మతాలకు అతీతంగా సమరశీల పోరాటాలు చేయటం ద్వారా మాత్రమే తమ హక్కులను కాపాడుకుంటారని అందుకు కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులుగా, శంకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నూర్జహాన్, కోశాధికారిగా ఈవీఎల్ నారాయణ. ఉపాధ్యక్షులుగా స్వర్ణ, రమేష్ బాబు, మోహన్, శ్రీనివాస్ రాజు సహాయ కార్యదర్శులుగా నన్నేసాబ్, చంద్రకళ, సుకన్య లతోపాటు మరొక 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాబోయే మూడు సంవత్సరాల కాలంలో జిల్లాలో కార్మిక వర్గం ఎదుర్కొనే సమస్యల పైన చిత్తశుద్ధితో కృషి చేస్తామని కార్మిక వర్గ ఐక్యత కోసం చేస్తామని వారు అన్నారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ అన్నారు. విలేకరుల సమావేశంలో తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ అధిక వర్షాల వల్ల ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.పిల్లలు ఎక్కడకి వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.కుంటలు చెరువులు బాగా నిండి ఉన్నాయి కాబట్టి పిల్లలు అక్కడికి వెళ్లకుండా చూడాలన్నారు.రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, వరద నీరు వెళ్లే నాలాలు,మ్యాన్ హోల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.విద్యుత్ స్తంభాలు,చెట్లు విరిగిపడే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. వర్షా కాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ఉండాలంటేతడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు , తడి చేతులతో స్టార్టర్లు,మోటార్లు పట్టుకోరాదు.కరెంట్ లైన్లకు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదు ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డులను తడి చేతులతో టచ్ చేయకూడదు అని చెప్పారు.

# మొంథా తుఫాన్ ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి

## ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ల తో మాట్లాడిన మంత్రి తుమ్మల



**అక్షర విజేత ఖమ్మం:-** మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఇవాళ రేపు భారీ వర్షాలు కురుస్తాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని చేలల్లో ఉన్న పత్తి రైతులు సేకరించే దశలో ,తుఫాన్ ప్రభావంతో చేతికి అందే దశలో పత్తి తడిచి నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు.ఇళ్లలో ఉన్న పత్తిని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచన చేశారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తుఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి వరి ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు. సీసీఐ కేంద్రాల్లో మార్కెట్ యార్డ్స్ లో ఉన్న పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలుతీసుకోవాలనమార్కెటింగ్ అధికారులను మంత్రి తుమ్మల అప్రమత్తం చేశారు.ఖమ్మం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలని మున్సిపల్ కమీషనర్ కు దిశా నిర్దేశం చేశారు మంత్రి తుమ్మల. రైతులు వ్యవసాయ కూలీలు వాగులు వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు కాపరులు అప్రమత్తంగా ఉండాలని దెబ్బతిన్న కల్వర్టు లు, వాగులు పొంగుతున్న లో లెవెల్ కాజ్ వే ల వద్ద స్థానిక పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలిపారు. వర్షాలు తగ్గాక పూర్తి స్థాయిలో పంట నష్టం వివరాలు అందాక ప్రభుత్వం రైతులని ఆదుకుంటుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# ప్రయాణికుల నడ్డి విరుస్తున్న గుంతల రోడ్లు..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ లో రోడ్లు గుంతలమయం కావడంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ఒక వైపు వర్షాలు మరోవైపు గుంతలు, ప్రయాణికుల పాలిట శాపంగా మారినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీ బస్టాండ్ నుంచి కేజేఆర్ గార్డెన్ మధ్యలో ఉన్నా ట్రాఫిక్ సింగల్ పక్కన, డైమండ్ పోయింట్ సింగల్ వద్ద రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రాకపోకలకు తీవ్ర అనంతరాయం తప్పడం లేదని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య గత ఆరు నెలలుగా ఉన్నా బోర్డు అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని మరియద్దారు. ప్రయాణికుల సమస్యను చూసిన ట్రాఫిక్ పోలీసులు గుంటల్లో మట్టిపోసి కాస్త ఉపశమనం కలిగించేలా చర్యలు చేపట్టారు. ఇక వర్షాలు కురిస్తే చాలు ఈ రోడ్లపై వరద నీరు నిలిచిపోవడం తో రోడ్లు పడవ్వడం, ప్రయాణికుల రాకపోకలకు అంతరాయం తప్పడం లేదని స్పష్టం చేశారు. ఇంత ఇబ్బందులు ఎరుకుంటున్నా బోర్డు అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు లేదన్న అపవాదు తెరమీదికి వస్తుంది. స్వచ్ఛ కంటోన్మెంట్, పేరుతో అవార్డు లు తీసుకుంటున్న అధికారులు ఈ సమస్యను ఎందుకు పరిష్కారం చేయడం లేదు అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు..

# దేశాల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీయడానికి ట్రంప్ ప్రయత్నం

**ఎగుమతులు దిగుమతులపై అధిక సుంకాలు విధించడం సరికాదు**

**చరిత్రలో నిలిచే సిపిఐ శత జయంతి ఉత్సవ కార్యక్రమం విజయ వంతం చేద్దాం**

**జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మ**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశాల ఆర్థిక స్థితిగతులను దెబ్బతీయడానికి ట్రంప్ ప్రయత్నం చేస్తున్నారని, ఎగుమతులు దిగుమతులపై అధిక సుంకాలు విధించడం సరికాదని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు పశ్యపద్మ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా సిపిఐ కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేశ్వర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ కార్యదర్శి వర్గసభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర నాయకులు కంజర భూమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై ఓమయ్య పాల్గొన్నారు. ఈ జిల్లా కౌన్సిన్ ను ఉద్దేశించి పశ్యపద్మ మాట్లాడుతూ డిసెంబర్ 26న నిర్వహించనున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని, అందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. చరిత్రలో నిలిచే సిపిఐ శత జయంతి ఉత్సవ కార్యక్రమం విజయ వంతం చేద్దామని పిలుపు నిచ్చారు. మెక్ అమెరికా బిగ్ అగైన్ అని అతిపెద్ద సంపద గల దేశంగా మార్చుకోవడంలో భాగంగా ఎగుమతులు దిగుమతులను పెంచుతూ ట్రంప్ కుట్ర చేస్తున్నారన్నారు. అమెరికా దేశ ఆర్థిక స్థితి గతులను పెంచేలా చేస్తున్నారు. ఏక పక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు న్యాయ బద్ధగా లేకపోవడంతో పాటు వివిధ దేశాల సార్వభౌమాధికారాన్నిదెబ్బతీసే విధంగా ప్రయత్నిస్తున్నారన్నారు. రష్యా నుంచి దిగుమతి అవుతున్న క్రూడాయిల్ కు సంబంధించి వెంటనే ఆపాలని లేదా25 శాతం అదనంగా సుంకాలు వసూలు చేస్తామని బెదిరింపులకు అనుకుంటున్నాడు. రష్యా నుంచి ఆయిల్ ను దిగుమతి చేసుకోమని మోడీ తనతో చెప్పినట్లుగా ప్రకటనలను గుప్పిస్తున్నాడు. ఈ ప్రకటనల పట్ల మోడీ మౌనం వహించడం ఏంటని ప్రశ్నించారు. బిజెపి అవలంబిస్తున్న తీరుపై ప్రశ్నించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజా పోరాటాలు, సిపిఐ సాధించిన విజయాల గురించి చర్చించగలిగె ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు. కేంద్రం ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నవంబర్ 26న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమం ఉంటుందని అన్నారు. నవంబర్ 18న మైనారిటీలపై దళిత లోనై మహిళల పై జరుగుతున్న దారుణమైన హత్యలు దాడులను నిరసిస్తూ కార్యక్రమం చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం ఇచ్చిన పిలుపుని విజయవంతం చేయాలని కోరారు. ఈ కౌన్సిల్ సమావేశంలో బి రఘురాం, బొంబాయి గంగారం, కే గంగామణి, ఎం సాయిలు, ఎన్ సాయిలు, అనిల్, హనుమాన్లు, ఆలీ ఇమ్రాన్, కే ప్రసాద్ పాల్గొన్నారు.

# రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుంది



పోలీస్ కమిషనర్ సాయిచైతన్య






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మనం చేసే రక్తదానం అత్యవసర సమయాల్లో ఇతరులకు ప్రాణదానం అవుతుందని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం రక్తదాన శిబిరం" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటంలో తమ వంతు సహాయంగా రక్తదానం చేయడం అనేది ఒక సామాజిక కార్యక్రమం అని అన్నారు. ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. మీరు ఒకరి ప్రాణం కాపాడినవారు అవుతారని తెలియజేశారు. ఈ రక్తదానం చేయడం ద్వారా మనం ఎందరికో కొత్తజీవం అందించిన వారు అవుతారు అని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 177 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పోలీస్ కమిషనర్ హెల్మెట్ లు ప్రదానం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో అదనపు డి.సి.పి (ఎ.ఆర్) రామ్ చందర్ రావ్, నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఎ.సి.పి. మస్తాన్ అలి,పోలీస్ యునిట్ ఆఫీసర్ డా? సరళ,రిజర్వు ఇన్స్పెక్టర్ సతీష్,శ్రీనివాస్,జిల్లా ప్రభుత్వ హాస్పటల్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ ఇమ్రాన్ అలీ, సి.ఐలు, ఎస్.ఐలు, మోక్ష డ్రెస్సెస్ యాజమాన్యం ప్రవీణ్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది,పోలీస్ యునిట్ హాస్పటల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అర్ధ సుధాకర్ రెడ్డికే ఇవ్వాలి

**కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని ఆదుకున్న నాయకుడు అర్థ సుధాకర్ రెడ్డి**

**ఎన్ని ఆఫర్లు వచ్చిన పార్టీ మారని నాయకుడు**

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని సమర్ధవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి శేఖర్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని అర్ధ సుధాకర్ రెడ్డికే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగళి శేఖర్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పాత్రేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగళి శేఖర్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తి అర్ధ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. కష్ట కాలంలో పార్టీని విడవకుండా ఆదుకున్న నాయకుడని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఆఫర్లు వచ్చినా పార్టీ మారని మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.వికారాబాద్ పట్టణంలో సుధాకర్ రెడ్డి వల్లనే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎక్కువగా ఉందని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గెలుపు కోసం కృషి చేసిన అర్ధ సుధాకర్ రెడ్డికి వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని అన్నారు. డిసిసి అధ్యక్ష పదవిని సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న నాయకుడు అర్ధ సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండే నాయకుడని, కాంగ్రెస్ కార్యకర్తకు కష్టం వస్తే అండగా ఉండే నాయకుడు అర్ధ సుధాకర్ రెడ్డి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న నాయకుడని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం వికారాబాద్ జిల్లా ఏర్పాటు గురించి కృషిచేసిన నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎన్నో కేసులను తమ మీద వేసుకొని ఉద్యమాన్ని ముందుకు నడిపించిన నాయకుడని అన్నారు. అలాంటి నాయకునికి కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మంగలి శేఖర్ అన్నారు.




# మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బాణాల లక్ష్మణ్ జిల్లా కాంగ్రెస్ నాయకులు.**









**అక్షర విజేత ఖమ్మం:-** బారి వర్షాల కారణంగా వరంగల్ ప్రాంతంలో పడుతున్న వర్షాలకు మున్నేరు నది పొంగుతున్న నేపద్యంలో ప్రస్తుతం 19 అడుగులకు చేరువలో నీటి ప్రవాహం చేరుకుంది వరద పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తాం..కావున మన46 డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుకుంటున్నాం.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

**ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం.**





**అక్షర విజేత ఖమ్మం:-** మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వోబీల పెండింగ్ బిల్లులు మంజూరు చేయండి

**ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ను కోరిన ఎంపీ అర్వింద్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో ఎంపీ ధర్మపురి అరవింద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గత కొన్ని నెలలుగా పెండింగ్ లో ఉన్న నిజామాబాద్ జిల్లాకు చెందిన మాధవ్ నగర్, అర్సపల్లి, అడవి మామిడిపల్లి ఆర్వోబీలకు సంబంధించి సుమారు 13.5 కోట్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని మంత్రిని కోరారు. మంత్రి భట్టి సానుకూలంగా స్పందించి, పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి భట్టికి ఎంపీ ధన్యవాదాలు తెలియజేశారు.

# బసవరాజు పల్లి ఓసి త్రీ బొగ్గు టిప్పర్ల లోడింగ్ అడ్డుకోవడం సరికాదు

**చెల్పూర్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కం భద్రయ్య**



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం చెల్పూర్ టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ అక్టోబర్ 26న బసవరాజుపల్లి ఓసి%-%3 వద్ద చెల్పూర్ అసోసియేషన్కు చెందిన రెండు టిప్పర్లు బొగ్గు లోడింగ్కు వెళ్లగా, గణపురం గ్రామానికి చెందిన కొప్పూరి మహేందర్, కర్కపల్లి గ్రామానికి చెందిన బాలవేణి రాకేష్లు మద్యం మత్తులో రౌడీల్లా ప్రవర్తించి టిప్పర్లను లోడింగ్కు అనుమతించకుండా డ్రైవర్లను ఓనర్లను తిట్టి లోడింగ్ కు వెళ్లకుండా ఖాళీగా పంపించినట్లు తెలిపారు.మళ్లీ వస్తే టైర్ల గాలి తీసేస్తాం, అద్దాలు పగలకొడతామని బెదిరించినట్లు టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కం భద్రయ్య వివరించారు.ఈ ఘటనపై అసోసియేషన్ స్పందించి అక్టోబర్ 27న రాత్రి కేటీపీపీ రోడ్డులో ఆ వ్యక్తుల టిప్పర్లను నిలిపినట్లు ఆయన తెలిపారు.ఈ సంఘటనకు ఎటువంటి రాజకీయ సంబంధం లేదని, అసోసియేషన్ వ్యవస్థను రాజకీయాల్లోకి లాగి స్వలాభం పొందాలనే ప్రయత్నాలు చేస్తే ఇక సహించమని హెచ్చరించారు. కొన్ని పత్రికల్లో ప్రచురితమైన అపార్థపు వార్తలను ఖండిస్తున్నామని టిప్పర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జక్కం భద్రయ్య స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పొనగంటి సతీష్, ఉపాధ్యక్షుడు దొంగల నవీన్ రెడ్డి, కోశాధికారి వీరనేని రాజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ కోరే మహేందర్, సభ్యులు పెరుకు కుమారస్వామి, బోళ్ల సతీష్, దాసరి ప్రశాంత్, బిళ్ల దేవేందర్ రెడ్డి, కొడగాని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మొంథా తుఫాన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎస్సై రమేష్ కుమార్




**అక్షర విజేత ఎర్రుపాలెం :** తుఫాన్ వలన రాష్ట్ర మొత్తం అల్లకల్లోలంలో ఉన్న తరుణంలో మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎర్రుపాలెం ఎస్సై రమేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న రెండు రోజుల్లో తుఫాను కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలకు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పాతబడిన ఇళ్లల్లో కరెంటు స్తంభాలను తాకకుండా ఉండాలని, నివాసయోగంగానే ప్రదేశాలలో ఉండకుండా సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు, అత్యవసర పరిస్థితుల్లో బయటికి వెళ్లాలనుకుంటే సహాయం కొరకు 100 నెంబర్కు తెలియజేసిన యెడల వారికి రక్షణగా పోలీస్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవుల ప్రకటించడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి ఇళ్లల్లో ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.వాతావరణం ప్రభావంతో వాగులు వంకలు పొంగి వరద ముంపు సంభవించ వచ్చునని దానికి అనుగుణంగా ప్రజలు మెలగాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు

# బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్ట్



**అక్షర విజేత :** జల్సాలకు అలవాటు పడి డబ్బులు లేక బైక్ లు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను 1వ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వీక్లీ మార్కెట్ లో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఇద్దరు యువకులు హెచ్ఎఫ్ డిలక్స్ టీఎస్ 16 ఈవీ 1553 నెంబర్ గల బైక్ వస్తుండగా వారిని ఆపి?బైక్ పత్రాలు అడుగగా పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని పోలీసులు పట్టుకొని విచారించారు. వారు హనుమాన్ నగర్ కు చెందిన గజాబారే నగేష్, న్యాల్ కల్ రోడ్డుకు చెందిన హన్మంతే మోహన్ లు గా తెలిపారన్నారు. వారు నడుపుతున్న బైక్ ను మహాలక్ష్మి హాస్పిటల్ నుండి దొంగిలించినట్టు ఒప్పుకున్నారన్నారు. వారు చెడు అలవాట్లకు బానిసై డబ్బులు లేక బైక్ దొంగతనాలు చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలకు వాడుకోవచ్చనే ఉద్దేశంతో దొంగతనాలు చేస్తున్నట్టు తెలిపారన్నారు. వీరు గతంలో ప్రభుత్వ ఆసుపత్రి లో ఒక బైక్ ను దొంగతనం చేసి దానిని వినాయక నగర్ కి చెందిన షేక్ గౌస్ అనే వ్యక్తి కి విక్రయించినట్లు తెలిపారు. దొంగ బండి అని తెలిసి కూడా షేక్ గౌస్ కొనుగోలు చేశారు. అలాగే అర్యనగర్ లో ఒక టీవీఎస్ ఎక్స్ ఎల్?ను, వీక్లీ మార్కెట్ లో మరొక బైక్ ను దొంగిలించి వాటిని రైల్వే స్టేషన్ వద్ద గల చెట్ల పొదల్లో దాచినట్టు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి మూడు బైక్ లను స్వాధీనపర్చుకుని, వీరితో పాటు దొంగ బైక్ ను కొన్న షేక్ గౌస్ ను కూడా పట్టుకొని అతని వద్ద నుండి కూడా బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ హెచ్ వో రఘుపతి తెలిపారు. ముగ్గురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ హెచ్ వో తెలిపారు.

# మొంతా తుఫాన్ ప్రభావంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు**




**అక్షర విజేత, గణపురం:** గణపురం మండలం మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశంఉందనివాతావరణశాఖ హెచ్చరించడంతో గణపురం సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ కరుణాకర్ రావు సూచించారు.మండల వ్యాప్తంగా కొనసాగుతున్న తుఫాను ప్రభావం వల్ల వర్షాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలు అత్యవసర పనుల కోసం తప్ప బయటకు వెళ్లరాదన్నారు. ప్రస్తుతం చెరువులు, వాగులు నిండుకుండల ఉండి మత్తల్లు పోసే ప్రమాదం ఉన్నందున వాటి సమీపానికి వెళ్ళకూడదని హెచ్చరించారు. రైతులు, గొర్రెల కాపర్లు, కాలువల ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చెట్ల కింద నిలబడరాదని, విద్యుత్ స్తంభాలు, తీగలు, పరికరాల దగ్గరికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లరాదని ఆయన తెలిపారు. “ప్రజల ప్రాణాలు విలువైనవి. పోలీసులు ఎప్పుడూ ప్రజల రక్షణకే సిద్ధంగా ఉంటారు. ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలి” అన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో పోలీస్ సిబ్బంది పహారా విధుల్లో ఉన్నారని, అవసరమైతే వెంటనే సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. రోడ్లపై నీటి మడుగులు, గుంతలు ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు వేగంగా ప్రయాణించవద్దని, గ్రామాల్లో చిన్నారులను చెరువుల దగ్గరికి పంపరాదని, విద్యుత్ మోటార్ల వద్ద వ్యవసాయ పనులు చేసేటప్పుడు పూర్తిగా జాగ్రత్త వహించాలని గుర్తు చేశారు. తుఫాన్ ప్రభావం మరుసటి 48 గంటలపాటు కొనసాగవచ్చని వాతావరణశాఖసూచించినందున, ప్రజలు ఎలాంటి పరిస్థితులనైనా ముందు జాగ్రత్త చర్యలతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. “పోలీస్ శాఖ ప్రజలతో ఉంటుంది.మీ భద్రత మా బాధ్యత,” అని గణపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా పీఎంజి యువసేన సభ్యులు.!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల ఆపద్బాంధవుడు సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మరియు పీఎంజియువజన సభ్యులు తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మృతి చెందడంతో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త తో పాటు పీఎంజి యువసేన సభ్యులు మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు. అనంతరం తన్నీరుసత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి హరీష్ రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శివంపేట గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ రాజి పేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్, తాజా మాజీ వార్డు సభ్యులు బి, పోచ గౌడ్.ఎం, సింహం. వి, కొండల్. కే, అంజనేయులు. గ్రామ తెరాస అధ్యక్షులు ఎం ,లక్ష్మీ నరసయ్య. పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు ఎం, రాజు. డి అశోక్. ఎల్ గూండాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో వర్షంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన పద్మా దేవేందర్ రెడ్డి



**అక్షరవిజేత,పాపన్నపేట :** బ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా బుధవారం మాజీ డిప్యూటీ స్పీకర్- మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్కచేయకుండా వర్షం లోనే తన అనుచరగణాన్ని,కార్యకర్తలతో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ శ్రీహరి,మెదక్ కౌన్సిలర్ ప్రభురెడ్డి, బూత్ ఇంచార్జ్ లు కుమ్మరి జగన్నాథం (జగన్), కొత్త వెంకటేశం,మల్లేశం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**




**అక్షర విజేత, గణపురం :** గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో జరిగిన దొంగతనానికి సంబంధించిన కేసులో గణపురం పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. బుధవారం ఎస్ఐ రేఖ అశోక్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ గణపురం మండలంలోని నగరంపల్లి గ్రామంలో జూన్ 9న రాత్రి ఆకుల కట్టయ్య తన ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేయడంతో162/2025 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ మేరకు బుధవారం నమ్మదగిన సమాచారం ఆధారంగా నిందితులైన గుర్రం సౌజన్య, ఆమె తండ్రి గుర్రం శ్రీనివాస్‌లను గణపురం ఎస్సై తమ పోలీసు సిబ్బందితో నగరంపల్లి ధర్మరావుపేట జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 1.9 గ్రాముల బంగారు ఉంగరం, 6 గ్రాముల బంగారు కమ్మలు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో సౌజన్య, శ్రీనివాస్‌లు తమ బంధువు ఆకుల కట్టయ్య ఇంట్లో నుండి బంగారం దొంగలించినట్లు అంగీకరించారు. అలాగే గతంలో 2.1 తులాల బంగారు నెక్లెస్ ను పరకాలకు చెందిన శ్రావణ్ జ్యువెలరీ షాప్ యజమాని కనుకూరి శ్రావణ్ కు విక్రయించినట్లు వెల్లడించారు. ఇంకా మిగిలిన దొంగ సొత్తును అమ్మేందుకు పరకాలకు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో దొంగ సొమ్ము దొంగలించిన వ్యక్తులు గుర్రం సౌజన్య, గుర్రం శ్రీనివాస్, కొనుగోలు చేసిన కనుకూరి శ్రావణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# జంట జలాశయాలకు భారీగా వరద నీరు

**నిండుకుండల్లా మారిన రెండు జంట జలాశయాలు**

**గండిపేట్ ఆరు గేట్లు, హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు, ఎత్తివేత**

**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం జలమండలి అధికారులు**





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** జంట జలాశయాలైన గండి పేట హిమాయత్ సాగర్ లు నిండుకుండల్లా మారాయి. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరుతుండడంతో జలమండలి అధికారులు అప్రమత్తమయ్యారు.హిమాయత్ సాగర్, గండి పేట్ జలాశయాల గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారు. హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ నిండిపోతున్న సమయంలో అధికారులు మిన్నకుండిపోయారు. దీంతో పూర్తిగా నిండిన తర్వాత హడావుడిగా గేట్లు ఓపెన్ చేయడంతో మూసీ పరివాహక ప్రాంతాలు నీట మునిగాయి. హిమాయత్ సాగర్, గండిపేట్ ల నీటి విడుదలలో ఎలాంటి జాప్యం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడంలో అధికారులు అప్రమత్తతతో వ్యవహరించడంతో పెను ప్రమాదం బారిన పడకుండా చేశారు.తాజాగా కురుస్తోన్న వర్షాలకు రెండు జంట జలాశయాలకు వరద నీరు చేరుతుంది. దీంతో అధికారులు గండిపేట్ లో ఆరు గేట్లు, హిమాయత్ సాగర్ నాలుగు గేట్లు, నీటిని దిగువకు వదులుతున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు. గండిపేట్ నుంచి భారీగా నీటి విడుదల చేయడంతో నార్సింగి, మున్సిపాలిటీ మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టుపై, హిమాయత్ సాగర్ భారీగా వరద నీరు సర్వీస్ రోడ్ పై నుంచి నీరు పారుతోంది. దీంతో అధికారులు ఈ కల్వర్టుపై నుంచి రాకపోకలు నిలిపివేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.o

# ఎమ్మెల్యే మెగా రెడ్డి వెయ్యి కోట్ల నిధులు ఎక్కడ.?

**వనపర్తి అభివృద్ధిపై శ్వేతా పత్రం విడుదల చేయాలి.**

**కేవలం 20 శాతం మ్యాచింగ్ గ్రాంట్ కే కాంగ్రెస్ నాయకుల ప్రగల్బాలు**

**మున్సిపాలిటీ అభివృద్ధికి విడుదలైన 18.70 కోట్లలో 80% 15 కోట్లు కేంద్ర ప్రభుత్వానివే.**

**బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి అభివృద్ధిపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి సీఎం ప్రకటించిన వెయ్యి కోట్ల నిధులు ఎక్కడ? శ్వేత పత్రం విడుదల చేయాలని యాసంగి సీజన్ సన్న వడ్ల బోనస్ దాదాపు 48 కోట్లకై 4 నెలలుగా రైతుల ఎదురుచూపులు ఇవ్వాలని మర్రికుంట చెరువు అరువు నీటికై కల్వర్టు కాంగ్రెస్ ప్రభుత్వం లోనే కట్టారు నాయకులు గమనించాలని విజ్ఞులైన వనపర్తి ఓటర్లు అభివృద్ధిని అభివృద్ధి చేస్తున్నట్లు చేసే ప్రచారాన్ని అంతా గమనిస్తున్నారు ఈ సందర్భంగా తెలియజేశారు కాంగ్రెస్ పాలనలో రైతులకు యాసంగి సన్నాల బోనస్ బకాయి మరియు అలుగునీటి సమస్య పరిష్కరించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం. ఈ సందర్భంగా హెచ్చరించారు వనపర్తి బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో పాతికేయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్స్(యు ఐ డి ఎఫ్ ) ద్వారా 11 మున్సిపల్ కార్పొరేషన్లు 36 మున్సిపాలిటీలలో డ్రైనేజీ, సిసి రోడ్లు, త్రాగునీరు సరఫరాకై 2954.52 కోట్లు మంజూరు చేసిందని అందులో కేంద్ర ప్రభుత్వం నేషనల్ హౌసింగ్ బ్యాంకు(ఎన్ హెచ్ బి ) ద్వారా 80% నిధులు 2352.42 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద 523 కోట్లలో వనపర్తి మున్సిపాలిటీకి 18.70 కోట్లలో 15 కోట్లు వాటా,3.70 కోట్లు రాష్ట్ర వాటా అని మున్సిపల్ కార్యదర్శి స్పష్టంగా ఉత్తర్వుల్లో పేర్కొనడం జరిగిందని కానీ స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులు పూర్తిగా రాష్ట్ర బడ్జెట్ మేమే ఇస్తున్నామని ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని 80% నిధులను ఆధారాలతో సహా ఏ వేదిక ద్వారానైనా నిరూపించడానికి బిజెపి సిద్ధంగా ఉందని, సీఎం రేవంత్ రెడ్డి వెయ్యి కోట్ల నిధులపై ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి వనపర్తి ప్రజల పట్ల అభిమానం చిత్తశుద్ధి ఉంటే జీవోలు,ఆర్థిక శాఖ అనుమతులు ఎక్కడెక్కడ శంకుస్థాపనలు జరిగి పనులు కొనసాగుతున్నాయో ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని, రాష్ట్రంలో ఎమ్మెల్యేలు సీఎం ని కలవడం ఆనవాయితీ అని కలిసిన ప్రతి సందర్భంలో 100, 200 కోట్ల నిధులు వనపర్తికి సాధించానని పత్రికల్లో రాయించుకుని ఆనందపడితే అది అభివృద్ధి కాదని ఇది పూర్తిగా కాంగ్రెస్ అబద్ధాల పాలనని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాల ధాన్యానికి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి యాసంగి సీజన్లో రైతులకు బకాయి పడ్డ సన్నాల్ల బోనస్ డబ్బులు రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని 4 నెలలుగా రైతులు వ్యవసాయ కార్యాలయాలు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని వరి ధాన్యం కొనుగోలులో కేంద్ర ప్రభుత్వానికి రైతులకు మధ్య నోడల్ ఏజెన్సీగా ఉంటున్న పౌరసరఫరాల సంస్థ రైతులకు మద్దతు ధర ప్రకారం వారం లోపు అకౌంట్లో డబ్బులు వేస్తే రాష్ట్ర ప్రభుత్వ మాత్రం నాలుగైదు నెలలుగా రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారని జిల్లాలోని రైతులకు బోనస్ బకాయిలను విడుదల చేయించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి బిజెపి కలెక్టరేట్ ముట్టడిస్తుందని హెచ్చరించారు. సమావేశంలో అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి సర్పంచ్ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ మీడియా కన్వీనర్ తిరుమలేష్ కార్యాలయ కార్యదర్శి ఆగపోగు కుమార్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నవంబర్ 1న చలో హైదరాబాద్



**అక్షర విజేత ఇల్లంతకుంట :** ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడికి ఇప్పటికి కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న దళితుల ఆత్మ గౌరవ నిరసన ర్యాలీ కార్యక్రమానికి మండలములోని దళితులంతా తరలి రావాలని కోరుతూ సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు,ఈ కార్యక్రమం లో ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గుండ్రెడ్డి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్, మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,బడుగు లింగం,తడ్కపెల్లి రాములు, సంపతి కొమురయ్య, ఎర్ర దేవరాజు,సావనపెల్లి ప్రభాకర్ మాదిగ,బోయిని మహేష్ మాదిగ,కొమ్ముల మహేష్,వివిధ గ్రామల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధనకు పోరాడాలి.

**జిల్లాలోని వివిధ మండలాల నూతన కమిటీల నియామకం**

**వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు.**




**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జాతీయ బీసీ సంక్షేమ సంఘం వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు అధ్యక్షతన వనపర్తి జిల్లాకేంద్రంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ముఖ్య సమావేశం నిర్వహించి వివిధ మండలాల కమిటీ నియామకం చేశారు. నూతన నియామకాల్లో భాగంగా బీసీ యువజన సంఘం నుంచి వనపర్తి మండల అధ్యక్షులుగా జె. చంద్రశేఖర్ మరియు బీసీ యువజన సంఘం గోపాల్ పేట మండల అధ్యక్షుడుగా ఎ. శివ మరియు పెబ్బేర్ మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్. మహేందర్ ను నియమించినట్టు వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ముకుంద నాయుడు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సభ్యులు తమ పరిధిలోని బీసీలను ఏకధాటిపైకి తీసుకొచ్చి ఉద్యమించాలనీ, బీసీలు అందరూ తమ హక్కుల సాధనకు పోరాడాలనీ పేర్కొన్నారు. మండల పరిధిలోని బీసీల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేయాలని ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో జరిగే భవిష్యత్ కార్యాచరణలో పాల్గొని బీసీల న్యాయపోరాటంలో యువకులు ముఖ్యపాత్ర వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధానకార్యదర్శి ముకుంద నాయుడు మరియు బీసీ సంఘం ఉపాధ్యక్షులు చిట్యాల రాములు, బీసీ సంక్షేమ సంఘం శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు జి. విరాట్, నూతనంగా ఎన్నికైన వనపర్తి మండల యువజన సంఘం అధ్యక్షులు జె. చంద్ర శేఖర్, గోపాల్ పేట మండల యువజన సంఘం అధ్యక్షుడు ఎ. శివ, పెబ్బేరు మండల యువజన సంఘం ప్రధానకార్యదర్శి ఎన్. మహేందర్ మరియు కోటేష్, ఆంజనేయులు, రాజు, గణేష్, యుగెంధర్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.


# వాన ముసురు చలితో 6 గొర్రెలు, 14 లేత గొర్రె పిల్లలు మృతి

**దాదాపు రెండు లక్షల ఆస్తి నష్టం కలిగిందని కిల్ల రాజు ఆవేదన**

**తమను ప్రభుత్వం ఆదుకోవాలని కంటతడి పెట్టిన గొర్ల కాపరి**







**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లిబీ :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పరిధిలోని కొంకలపల్లి శివారులో గల 14 గొర్రె పిల్లలు 6 గొర్లు తీవ్రంగా కురుస్తున్న వానకు ముసురు, చలికి వాతావరణం అనుకూలించక చనిపోయిన ఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గొర్ల కాపరి యజమాని అయిన కిల్ల రాజు వివరాల ప్రకారం తమది నాగర్ కర్నూలు జిల్లా, కోడేరు మండలం, మాచుపల్లి గ్రామం గత మూడు రోజుల నుంచి గొర్రెలు మెప్పుకుంటూ ఇటు రావడం జరిగింది అయితే గత మూడు రోజుల నుంచి ఎడతెరూపు లేకుండా కురుస్తున్న వాన, ముసురు, చలికి వాతావరణం అనుకూలించక పోవడంతో 14 లేత గొర్రె పిల్లలు అలాగే 6 గొర్రెలు మృతి చెందడం జరిగిందని ఆయన అన్నారు. తమ కండ్ల ముందే మూగజీవాలు కొన ఊపిరితో కొట్టుమిట్టు లాడుతూ చనిపోవడం జరిగిందని ఆయన కంటతడి పెడుతూ బోరుణ విలపించాడు. చనిపోయిన వాటి విలువ దాదాపు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని. తమను ఎలాగైనా ప్రభుత్వం ఆదుకోవాలని గొర్ల కాపరి కిల్ల రాజు వేడుకుంటున్నాడు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప ఇళ్లనుండి బయటకు రాకండి.**

**తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బరిగెల హేమలత రాజ గౌడ్**



**అక్షర విజేత మహేశ్వరం :** రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అవసరమైన వస్తువులు, నగదు,విలువైన వస్తువులను సురక్షితంగా నిల్వ చేయాలి.బలమైన గాలులు వీచినప్పుడు చెట్ల కిందకు వెళ్లవద్దు. అత్యవసర వైద్య కిట్‌ను సమీపంలో ఉంచుకుని అధికారుల సూచనలను పాటించండి. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు లేదా ట్రాన్స్‌ఫార్మర్‌లను తాకవద్దు. మ్యాన్‌హోల్స్ మరియు డ్రైనేజీల కోసం వెతుకుతూ తిరగండి వేగంగా ప్రవహించే చెరువులు మరియు వాగుల దగ్గరకు వెళ్లవద్దు. వ్యవసాయ మరియు ఇతర పరిసర ప్రాంతాలలో విషపూరిత పాముల పట్ల జాగ్రత్త వహించండి పాత గోడలు, పాత ఇళ్ళు కూలిపోయే ప్రమాదం ఉంటే జాగ్రత్తలు తీసుకోండి బరిగెల హేమలత రాజు గౌడ్, బిజెపి అధ్యక్షురాలు మాజీ చైర్ పర్సన్ తుక్కుగూడ మున్సిపాలిటీ

# అకాల వర్షాలకు పంట నష్ట తీవ్రతను పరిశీలించిన అధికారులు

## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్




**అక్షర విజేత, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశానుసారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్ రెడ్డి అధిక వర్షాల వలన పంటలకు తెగుళ్ల బారిన పడి దెబ్బతిన్న ఉల్లిగడ్డ, మొక్కజొన్న, వరి పంటలను పరిశీలించారు. దెబ్బతిన్న పంటలను చూపిస్తూ ఈ సంవత్సరం మొదటి నుండి వర్షాల కారణంగా ఉల్లిగడ్డ, మొక్కజొన్న పంటలు 60% దెబ్బతినగా ఇప్పుడు వున్న 40% పంటలు కూడా కోతకు వచ్చిన గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ఉల్లిగడ్డ పంటలో వేరు భాగంలో కుళ్లిపోయిందని అలాగే మొక్కజొన్న పంటలు కూడా అధిక వర్షాలకు పొలాలో నీరు నిలవడం తో దిగుబడి పూర్తిగా తగ్గిపోయింది అని అన్నారు. రైతులు ఎకరం ఉల్లిపంటకు 75 వేల నుండి లక్షకు పైగా అయిన ఖర్చు చేసిన రైతులకు ఏమి మిగలట్లేదంటూ అధికారులకు తెలియజేశారు. ఎంతో కొంత వచ్చిన పంటని మార్కెట్ కు తీసుకెళ్లిన మార్కెట్ ధరలు క్వింటాలు ఉల్లిగడ్డ 300 రూపాయల నుండి 600 వరకు పలుకుతుంది. కాబట్టి మార్కెట్ కు తీసుకెళ్లిన రవాణా ఖర్చు కూడా సరిపోవట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు, కలెక్టర్ చొరవ తీసుకొని చిన్నంబావి మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టం పరిహారం కనీసం ఎకరకు 50,000/- రూపాయలు ఇప్పించాలని అధికారులను రైతులు కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట నష్ట తీవ్రత 33 % శాతం కంటే ఎక్కువగా ఉన్న పంటలను స్థానిక అధికారులకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి రిపోర్ట్ ఇవ్వాలని వారికి ఆదేశాలు ఇచ్చామన్నారు. రిపోర్ట్ వచ్చిన వెంటనే వారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని రైతులుకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు గౌడ్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఏవో మురళీధర్, మండల ఉద్యానవన శాఖ అధికారి కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఎండి. సుభహాన్ పాషా, హెచ్ఈఓ శిరీష, కొప్పునూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తలారి వెంకటేశ్వర్లు, దేగ ప్రసాద్, బూర్గ ఆంజనేయులు,గ్రామ రైతులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలకై టీఎస్ టిసిఈఏ సమావేశం

## కళాశాలల బంద్ పై శనివారం కార్యాచరణ ప్రకటిస్థాం.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు 2-6 నెలలుగా జీతాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి ప్రధాన కారణం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాలేదు కావున జీతాలు ఇవ్వడం లేదు అని కళాశాలల యజమాన్యాలు చెబుతున్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ ప్రతి సంవత్సరం విడుదల చేయాలని ఉన్న అది విడుదల చేయడం లేదు. ప్రస్తుతం 8500 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బాకీ ఉన్నది. ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. లేని పక్షంలో మా కార్యాచరణ ప్రకటిస్థాం. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని టీఎస్ టిసిఈఏ సంఘం శనివారం సాయంత్రం 7 గంటలకి ఆన్లైన్ గూగుల్ మీటింగ్ పెట్టడం జరుగుతుంది. అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం టీఎస్ టిసిఈఏ పోరాటం చేస్తుంది. మనమందరం కలిసి టీఎస్ టిసిఈఏకి మద్దతుగా నిలువ్వాలి.కావున ప్రతి ఒక్కరూ మీటింగుకి హాజరు కావాలని టీఎస్ టిసిఈఏ అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ తెలిపారు.

# నేడు పోలీసుల అమరవీరుల వారోత్సవాలలో భాగంగా మెగా రక్తదాన శిబిరం

## విజయవంతం చేయవలసిందిగా కోరిన సిఐ మహేందర్ రెడ్డి.




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** పోలీస్ అమరవీరుల వారోత్సవలకు సంబంధించి ఇబ్రహీంపట్నం డివిజన్ ఏసిపి కే పి వి రాజు ఆధ్వర్యంలో నేడు ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం పట్టణ పరిధిలోని వైష్ణవి ఫంక్షన్ హాల్ - 2 నందు మెగా రక్తదాన శిబిరం కలదు. దీనికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం జోన్ డిసిపి డి.సునీత రెడ్డి ఐపిఎస్ హాజరవుతారు. ఇబ్రహీంపట్నం డివిజన్ లోని, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, యాచారం, మంచాల, గ్రీన్ ఫార్మా సిటీ, మాడ్గుల పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఇబ్రహీంపట్నం డివిజన్ పరిధిలోని యువకులు, యువజన సంఘల సభ్యులు, క్రీడాకారులు, ప్రజలు ఈ రక్త దాన శిబిరంలో పాల్గొనవలసిందిగా ఇబ్రహీంపట్నం ఎస్ హెచ్ ఓ మహేందర్ రెడ్డి కోరారు.

# కారును ఢీకొన్న డీసీఎం. ముగ్గురికి తీవ్రగాయాలు





**అక్షర విజేత, చేవెళ్ల :** కారును డీసీఎం ఢీకొట్టి ముగ్గురికి తీవ్ర గాయాలయినా సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం ఉదయం 7:30 గంటల సమయంలో ఊరేళ్ళ గ్రామానికి చెందిన బండ్ల శేఖర్ తన కుటుంబంతో కలిసి కుమ్మెరగ్రామంలో లో ఓ ఫంక్షన్ లో పాల్గొని తిరిగి వస్తుండగా దేవుని ఎర్రవల్లి గేట్ వద్ద ఊర్లోకి మళ్ళుతుండగా షిఫ్ట్ కారు(%ూ07న్%6651 ను, చేవెళ్ల నుండి శంకర్ పల్లి వైపు వెళుతున్న డీసీఎం(%ఖూ33దీ%7019) అతివేగంతో డ్రైవర్ నిర్లక్ష్యంతో వెనుకనుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ముగ్గురుకి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం లో కారులో ఉన్న ఊరేళ్లకు చెందిన బండ్ల శేఖర్ కు స్వల్ప గాయాలు కాగా, అతని తల్లి చంద్రమ్మ , చెల్లెలు స్వప్న కు ఎడమ బుజం ఎముకలు విరిగాయి. తలకు కూడా బలమైన గాయాలు కావడంతో ప్రస్తుతం చేవెళ్ల మున్సిపాలిటీలోని ప్రైవేట్ (లలిత) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై బాధితులు చేవెళ్ల పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు. బాధితులు చేవెళ్ల పట్టణకేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రి ( లలిత హస్పెటల్ )లో చికిత్స పొందుతున్నారు.

# విద్యార్థులకు ప్రజా రక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించిన,సీఐ సీతారాం




**అక్షర విజేత మహేశ్వరం :** పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య స్కూల్, కందుకూరు ఎక్స్ రోడ్ విద్యార్థుల కోసం "ఓపెన్ హౌస్ ప్రోగ్రాం" ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థులకు పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజా రక్షణలో పోలీస్ విభాగం పాత్ర, చట్టపరమైన అవగాహన తదితర విషయాలను వివరించారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్ను సందర్శించి వివిధ విభాగాల పనితీరును ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోలీస్ సేవల పట్ల అవగాహన, గౌరవభావం పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది.ఇట్టి కార్యక్రమం లో కె.సీతారామ్, ఇన్స్పెక్టర్ , ఎస్ ఐ లు బి. పరమేష్, వి. మహేందర్, కందుకూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువత,విద్యార్థులు మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు ఋ రాయికల్ ఎస్సై సిహెచ్ సుధీర్ రావు




**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ లో అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సైబర్ నేరాలు డ్రగ్స్ నిర్మూలన ట్రాఫిక్ నియమాలు మూఢనమ్మకాలు ఆధునిక చట్టాల మీద పోలీస్ కళా బృందం చేత పాటలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సి.హెచ్.సుధీర్ రావు పాల్గొని మాట్లాడుతూ యువత విద్యార్థులు మత్తుపదార్థాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దని, మాదకద్రవ్యాలు వినియోగిస్తే చట్టపరమైన శిక్షకు లోనవుతారని, మాదకద్రవ్యాల డ్రగ్స్ వినియోగాన్ని నిరోధించేందుకే పాఠశాల విద్యార్థులకు పోలీసు కళాబృందాల పాటలతో అవగాహన కల్పిస్తున్నామని, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమ,నిబంధనలు తెలియజేస్తూ గ్రామాలలో ఇంకా ఉన్న మూఢనమ్మకాలను రూపుమాపేందుకే ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎస్సై సుధీర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కొల్లూరు సంతోష్ ఉపాధ్యాయులు,విద్యార్థులు, పోలీస్ కళాబృందం పాల్గొన్నారు.

# ఏడుపాయల ఆలయం మూసివేత

## సింగూర్ ప్రాజెక్టు నుండి 12 వేల క్యూసెక్కుల నీరు విడుదల

## రాజగోపురంలో పూజలందుకుంటున్న వనదుర్గాదేవి





**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎం బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి 12 వేల క్యూసెక్కుల నీటి విడుదలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయాన్ని ముందస్తు చర్యల్లో భాగంగా అధికారులు మూసివేశారు.ఆలయం ముందు నుండి నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. భారీగా వర్షాలు కురుస్తున్న దృష్ట్యా, సింగూరు ప్రాజెక్టు కు పెద్దఎత్తున నీరు వచ్చే అవకాశం ఉండడంతో ఏ క్షణానైనా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. బుధవారం ఉదయం మంజీర ప్రవాహం పెరిగి ఆలయం ముందు బ్రిడ్జి క్రింది నుండి నీరు ప్రవహిస్తున్నా, రాజగోపురం నుండి ఆలయానికి వెళ్ళేదారిలో నీరు ప్రవహిస్తుండడంతో ముందస్తు జాగ్రత్తగా అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ప్రధాన ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏడుపాయలకు వచ్చిన భక్తులు,పర్యాటకులు మంజీరను తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, రాజగోపురంలో ఉన్న దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.

# గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనం

## ప్రభుత్వ పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ద్వారా మధ్యాహ్నం భోజనం.

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో కట్టెల ద్వారా వంట చేసే పద్ధతికి స్వస్తి చెప్పాలని, అన్ని పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ ద్వారానే మధ్యాహ్న భోజనానికి వంట చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ఎల్పిజి కనెక్షన్ ప్రతి పాఠశాలలో తీసుకునే విధంగా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. రాబోయే నెల రోజుల్లో కనెక్షన్లు తీసుకునే ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా, మండల విద్యాశాఖ అధికారులు, క్లస్టర్ హెడ్మాస్టర్లు ప్రభుత్వ పాఠశాలల్లో నిత్యం సందర్శనలు చేయాలన్నారు. పాఠశాలల విజిట్స్ కు సంబంధించి అక్టోబర్ నెలలో నిర్దేశించిన లక్ష్యాలను రాబోయే రెండు రోజుల్లో సాధించాలన్నారు. విద్యార్థులకు అపార్ ఐడి జనరేషన్ లో మెరుగుదల కనిపించిందని, ఇంకా వేగంగా అపార్ ఐడి జనరేషన్ ప్రక్రియ నిర్వహించి మొత్తం విద్యార్థులకి పూర్తి చేయాలన్నారు. ఇక గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణిత విషయానికి సంబంధించిన మార్కుల రిపోర్టులను ఎప్పటికప్పుడు నివేదించాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్స్ చేయించడమే కాకుండా అట్టి సమాచారాన్ని సంబంధిత పీఎం పోషన్ పర్ఫామెన్స్ పోర్టల్ లో అప్డేట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బందికి సంబంధించిన ఎఫ్ఆర్ ఎస్ అటెండెన్స్ సైతం మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, మండల విద్యాశాఖ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కవితక్క జనం బాట ఘన విజయం

## రంగారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** బుధవారం విలేఖరులకు అందజేసిన ఒక ప్రకటనలో పాండురంగారెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశంలో రాష్ట్రంలోని ప్రాజెక్టు పనులపై అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. తెలంగాణ జాగృతి జనం బాటలో కవితక్క, ముంపు గ్రామాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకుంటూ, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, ముంపు గ్రామాల్లో పునరావాస పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. గత రెండు సంవత్సరాలుగా ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రెస్ మీట్‌లు, సోషల్ మీడియా విమర్శలతోనే సరిపెట్టుకున్నాయి తప్ప, ప్రజల మధ్యకు వెళ్లి వారి బాధలను తెలుసుకున్న సందర్భాలు చాలా తక్కువ. కానీ, కవితక్క నీళ్లు, నియామకాలు, నిధులు, అమరవీరులు, సామాజిక తెలంగాణ అంశాలపై ప్రజల్లోకి వెళ్లి మాట్లాడడంతో ప్రతిపక్ష పార్టీలు కలవరపడుతున్నాయి అని పాండురంగా రెడ్డి అన్నారు.

# మున్సిపాలిటీ హెల్ప్ లైన్ ను వినియోగించుకోండి



**అక్షర విజేత, దేవరకొండ :** రాత్రి నుండి తుఫాన్ కారణంగా కూసుస్తున్న వర్షం వలన పట్టణంలోని లోతట్టు ప్రాంతాలైన షాలిబండ, గణేష్ నగర్, పాత రామాలయం, ముత్యాలమ్మ బజారు నందు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ తెలిపారు. అయ్యప్ప నగర్, ముదిగొండ ఎక్స్ రోడ్ వద్ద నీరు నిలవడం వలన జె సి బి ద్వారా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టినట్లు అదేవిధంగా పాత రామాలయం దగ్గర కులడానికి ఉన్న పాత ఇండ్లను జె సి బి సహాయంతో ఇండ్లను నెలమట్టం చేయడం చేయించడం జరిగింది. 24 గంటలు అందుబాటులో ఉండాలని అధికారులకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పట్టణంలో ఇంకా ఎక్కడైనా వర్షాల కారణంగా ఇబ్బందులు ఉన్నట్లైయితే 9885361336, 9618224224, 9705303143 నెంబర్లకు తెలియజేయాలని పట్టణ ప్రజలకు సూచించారు

# ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆదిత్య రెడ్డి కి సన్మానం



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులుగా నియమిత్రులైన వనపర్తి కాంగ్రెస్ యువ నాయకులు ఆదిత్య రెడ్డికి ఘన ఘన సన్మానం చేశారు కాంగ్రెస్ పార్టీ ఏఐపిసి విభాగం వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షునిగా నియమించిన సందర్భంగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన యాదవ్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఖిల్లా ఘనపురం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దేశసేవే బిజెపి ప్రధాన ధ్యేయం




రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు




**అక్షర విజేత ఖమ్మం:-** బిజెపి పార్టీ సిద్ధాంతం మరియు సంస్థాగత అంశాలు" అనే అంశంపై.భాజపా జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగ ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, దేశసేవకు అంకితమైన ఒక జాతీయ ఉద్యమం. పార్టీ సిద్ధాంతం 'సేవే పరమో ధర్మః'. అధికారానికి కంటే సేవా భావం ముఖ్యమని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలి," అని పేర్కొన్నారు.బిజెపి సిద్ధాంతానికి మూలం సాంస్కృతిక జాతీయత మరియు అంత్యోధయ. సమాజంలోని చివరి వ్యక్తి అభివృద్ధి చెందడమే బిజెపి లక్ష్యం.ప్రజల సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకుంటున్న నిర్ణయాలు ఈ సిద్ధాంతాలకు నిదర్శనం," అని అన్నారు.బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు బిజెపి ఒక క్రమశిక్షణ గల సంస్థ.ప్రతి బూత్ బలపడితేనే పార్టీ బలపడుతుంది. బిజెపి కార్యకర్త ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ విధానాలను, సంకల్పాలను తెలియజేయాలి," అని సూచించారు.బిజెపి కార్యకర్త అంటే సేవా భావం, దేశభక్తి, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి.పార్టీ కోసం, సమాజం కోసం పనిచేయడం మనందరి బాధ్యత.సేవ, క్రమశిక్షణ, నిబద్ధత ౦ ఇవే బిజెపి బలం. ప్రతి కార్యకర్త ఒక దీపంలా వెలిగితే, సమాజం మార్పు దిశగా కదులుతుంది," అని ప్రేరణాత్మకంగావ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా బాధ్యులు, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్‌లో కేవలం రూ.147 ప్లాన్‌తో

# 30 రోజుల వ్యాలిడిటీ.. బెనిఫిట్స్ ఇవే




ఈ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3% డేటా, రోజుకు 100 లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 %ఖఎజూం%కి తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు.. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన వినియోగదారుల కోసం అత్యంత చౌకైన ప్లాన్‌ను ప్రారంభించింది. మీరు తక్కువ బడ్జెట్‌లో ఒక నెల మొత్తం వ్యాలిడిటీ ఒక ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ వినియోగదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్ రూ. 147 నుండి ప్రారంభమవుతుంది. రూ. 147 ప్లాన్ 30 రోజులు. మీరు ఈ ప్లాన్ ఒక రోజు ధరను పరిశీలిస్తే, అది కేవలం రూ. 5 మాత్రమే. మీరు తక్కువ బడ్జెట్‌లో మంచి రీఛార్జ్ ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే ఈ ప్లాన్‌లు మీకు మంచి ఎంపిక కావచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.147, రూ.247, రూ.299 ప్రీపెయిడ్ ప్లాన్‌లను ప్రారంభించింది. ఈ మూడు ప్లాన్‌లు 30 రోజుల చెల్లుబాటుతో వస్తాయి. కానీ ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి.

**మహిళలకు షాక్.. భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!**

**రూ.147 ప్లాన్:**

బీఎస్ఎన్ఎల్ రూ.147 ప్రీపెయిడ్ ప్లాన్ 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ లో వినియోగదారులు అపరిమిత వాయిస్ కాలింగ్ సేవను పొందుతారు. దీనితో పాటు 10% డేటా కూడా లభిస్తుంది. 10%డేటా అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40 కి తగ్గుతుంది. ఎక్కువ కాల్స్ చేయాల్సిన, తక్కువ డేటా అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ మంచిది.

**రూ. 247 ప్రీపెయిడ్ ప్లాన్:**

247 రూపాయల బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. దీనిలో వినియోగదారులు అపరిమిత కాలింగ్, 50% డేటా, రోజుకు 100 ల సౌకర్యాన్ని పొందుతారు. డేటా అయిపోయిన తర్వాత వేగం మళ్ళీ 40 %ఖఎజూం% కి తగ్గుతుంది. ఈ ప్లాన్ అదనపు ప్రయోజనం ఏమిటంటే ఇందులో బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సౌకర్యం, రూ.10 టాక్ టైమ్ కూడా ఉన్నాయి.

**వంటగది గ్యాస్ సిలిండర్‌కు ఎరుపు రంగు ఎందుకు ఉంటుంది? అసలు రహస్యం ఇదే?**

**రూ. 299 ప్రీపెయిడ్ ప్లాన్**

రూ.299 ప్లాన్ కూడా 30 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఇది అపరిమిత కాలింగ్, రోజుకు 3%+ డేటా, రోజుకు 100 %వామీూ%లను అందిస్తుంది. డేటా పరిమితి అయిపోయిన తర్వాత ఇంటర్నెట్ వేగం 40$^{ి}$ తగ్గుతుంది. ప్రతిరోజూ ఎక్కువ ఇంటర్నెట్ అవసరమయ్యే వినియోగదారులకు ఈ ప్లాన్ ప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తంమీద బీఎస్ఎన్ఎల్ ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లు వివిధ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించారు. మీకు కాల్స్ మాత్రమే అవసరమైతే రూ. 147 ప్లాన్ మీకు ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు మరిన్ని డేటా, %వామీూ% సర్వీస్ కావాలంటే మీరు రూ. 247 లేదా రూ. 299 ప్లాన్‌లను ఎంచుకోవచ్చు.

# 1000 యూట్యూబ్ వ్యూస్‌కు ఎంత ఆదాయం

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత.. నేటి డిజిటల్ యుగంలో వినోదం, ఆదాయానికి ఒక ప్రధాన వేదికగా మారింది. ఎవరైనా తమ ఆసక్తి లేదా నైపుణ్యం వీడియోను ఇంటి నుండే సృష్టించి లో అప్‌లోడ్ చేయవచ్చు. ఆ వీడియో లక్షలాది మందికి చేరుతుంది. అందువల్ల చాలా మంది మనస్సులో ఎప్పుడూ ఒక ప్రశ్న ఉంటుంది: "లో 1000 వ్యూస్‌కు ఎంత ఆదాయం వస్తుంది? ఈ ప్రశ్నకు సమాధానం గురించి అనేక పుకార్లు, ఊహాగానాలు ఉన్నాయి. కానీ మీరు నిజమైన సమాచారం ఏంటో తెలుసుకుందాం.

**అంటే ఏమిటి?**

అంటే "కాస్ట్ పర్ మిల్లె", అంటే 1000 వ్యూస్‌లకు మీరు సంపాదించే డబ్బు. వీక్షకులు వీక్షించే ప్రకటనల ఆధారంగా ఆదాయాన్ని కొలవడానికి ఇది ఉపయోగపడుతుంది. అంటే "క్లిక్‌కి అయ్యే ఖర్చు", ఇది వీక్షకులు ఒక వీడియోపై క్లిక్ చేసినప్పుడు మీకు లభించే మొత్తం డబ్బు. వీక్షకుడు వీడియో మాత్రమే చూస్తే, వర్తిస్తుంది. కానీ వారు దానిపై క్లిక్ చేస్తే, వర్తిస్తుంది. ఈ రెండు మోడల్స్ సృష్టికర్తలకు ప్రాథమిక ఆదాయ వనరులు.

**1000 వ్యూస్‌ల నుండి ఎంత ఆదాయం వస్తుంది?**

1000 వ్యూస్‌లు వస్తే వెంటనే చాలా డబ్బు సంపాదిస్తామనే అపోహ చాలా మందికి ఉంది. కానీ వాస్తవం భిన్నంగా ఉంది. భారతదేశంలో సగటు రూ.20, రూ.150 మధ్య ఉంటుంది. కానీ ఇది కేవలం దాని వ్యూస్‌పై ఆధారపడి ఉంటుంది. ప్రతి వెయ్యి వీక్షణలకు సగటున 200 నుండి 300 వస్తున్నాయి. కాబట్టి వాస్తవ ఆదాయాలు రూ.5 నుండి రూ.40 మధ్య ఉంటాయి. ఈ రేట్లు ప్రతి ఛానెల్ అంశం, ప్రేక్షకులు, ప్రకటనల ఆకృతిని బట్టి మారుతూ ఉంటాయి.




**ఆదాయాలను ఏది ప్రభావితం చేస్తుంది?**

ఆదాయాలను చాలా విషయాలు ప్రభావితం చేస్తాయి. అతి పెద్ద తేడా ఏమిటంటే ప్రేక్షకుల దేశం. అమెరికన్, యూరోపియన్ ప్రేక్షకులకు చాలా ఎక్కువగా ఉన్నప్పటికీ, భారతదేశంలో ఇది చాలా తక్కువగా ఉంది. అదే సమయంలో వీడియో అంశం కూడా ముఖ్యమైనది. ఆర్థికం, సాంకేతికత, విద్య వంటి అంశాలపై ఎక్కువ ప్రకటనలు ఉన్నాయి. ఇది ఆదాయాన్ని పెంచుతుంది. ఇంకా, వీడియో నిడివి, ఎంగేజ్‌మెంట్ రేటు, థంబ్‌లైన్, టైటిల్ కూడా జనాలను ఆకర్షించడంలో పాత్ర పోషిస్తాయి.

**జబటీతీవఅ 500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**శీబుబఎవలో డబ్బు సంపాదించడానికి ఇతర మార్గాలు:**

ఒక్కటే సరిపోదు. %శీబుబఎవ% ఆదాయాలకు ఇంకా చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. స్పాన్సర్ చేయబడిన వీడియోలు బ్రాండ్‌లతో నేరుగా పని చేయడం ద్వారా పొందవచ్చు. అనుబంధ మార్కెటింగ్ ద్వారా సృష్టికర్త మరొక కంపెనీ ఉత్పత్తులకు లింక్‌ను అందిస్తారు. అలాగే కొనుగోళ్లపై కమీషన్ సంపాదిస్తారు. ఛానల్ సభ్యత్వాలు, సూపర్‌చాట్, వస్తువుల అమ్మకం కూడా ముఖ్యమైన వనరులు. అందువల్ల, క్రమం తప్పకుండా, తీవ్రంగా పనిచేసే యూట్యూబర్‌లకు వివిధ ఆదాయ ద్వారాలు తెరిచి ఉంటాయి.

## ఫింగర్ ప్రింట్, ఫేస్ అన్‌లాక్, పిన్.. ఇందులో

# ఏ పాస్‌వర్డ్ ఎక్కువ భద్రతను అందిస్తుంది!




నేడు చాలా మంది తమ ఫోన్‌ను లాక్ చేయడానికి ఫింగర్‌ప్రింట్ సెన్సార్‌ను ఉపయోగిస్తున్నారు. దీనికి కారణం సెన్సార్ ఫోన్‌ను త్వరగా అన్‌లాక్ చేస్తుంది. కానీ బలమైన భద్రత కోసం వేలిముద్ర సెన్సార్ మంచి ఎంపిక కాదు. ప్రతి వేలిముద్ర ప్రత్యేకంగా ఉంటుందనేది నిజమే. కానీ మీరు నిద్రపోతున్నప్పుడు ఎవరైనా సెన్సార్‌పై వేలు పెట్టడం ద్వారా మీ ఫోన్‌ను అన్‌లాక్ చేయవచ్చు.

**ఇవే 3 పెద్ద కారణాలు**

**ఫేస్ అన్‌లాక్:**

ముఖ గుర్తింపు సాంకేతికతను కూడా మోసం చేయవచ్చు. 2%ఱ% ముఖ గుర్తింపు ఉన్న సెన్సార్లను సులభంగా మోసం చేయవచ్చు. కానీ 3% స్కానింగ్ ఉన్న స్మార్ట్‌ఫోన్‌లలో (ఐఫోన్‌లు) అలాంటి ప్రమాదం తక్కువగా ఉంటుంది.

**పిన్ కోడ్:**

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత

ఫేస్ అన్‌లాక్, వేలిముద్రతో పాటు కొందరు పిన్ కోడ్‌ను కూడా ఉపయోగిస్తారు. వేలిముద్ర లేదా ఫేస్ అన్‌లాక్ ఉపయోగించడం కంటే పిన్ కోడ్‌ను ఉపయోగించడం మరింత సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపు ను దొంగిలించడం ద్వారా.. ఫోటోలు, వీడియోలు, ముఖ్యమైన పత్రాల నుండి బ్యాంకింగ్ వివరాల వరకు మన మొబైల్ ఫోన్లలో మన వ్యక్తిగతమైనవి చాలా వరకు సేవ్ చేసుకుంటాము. అందువలన ప్రతి ఒక్కరూ ఫోన్ భద్రతను బలంగా ఉంచడానికి ప్రయత్నిస్తారు. భద్రత కోసం కొంతమంది తమ ఫోన్‌ను సురక్షితంగా ఉంచుకోవడానికి వేలిముద్ర, ఫేస్ అన్‌లాక్‌ను ఉపయోగిస్తారు. మరికొందరు పిన్ కోడ్‌ను ఉపయోగిస్తారు. కానీ ఈ మూడు ఎంపికలలో ఏది బలమైన భద్రతను అందిస్తుంది? దీని గురించి తెలుసుకుందాం.

**వేలిముద్ర సెన్సార్:**

సురక్షితం. ఎందుకంటే మీ వేలు లేదా ముఖ గుర్తింపును దొంగిలించడం ద్వారా పిన్ కోడ్‌ను నకిలీ చేయడం సాధ్యం కాదు. మీరు కొన్ని ప్రత్యేక అక్షరాలతో పాస్‌వర్డ్‌ని ఉపయోగిస్తే మీ ఫోన్ భద్రతను బలోపేతం చేసుకోవచ్చు. పెద్ద అక్షరాలు, చిన్న అక్షరాలు, చిహ్నాలు, సంఖ్యలు బలమైన పాస్‌వర్డ్‌లో ఈ విషయాలన్నీ ఉండాలి. తద్వారా ఎవరైనా పాస్‌వర్డ్‌ను సులభంగా ఛేదించలేరు. మూడు ఎంపికలలో అత్యంత సురక్షితమైన ఎంపిక గురించి ఎంచుకోండి.

## సీటు వద్దకే భోజనం.. ఇక ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా.. ఐఆర్‌సీటీసీ కొత్త సర్వీస్



ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం గొప్ప, సౌకర్యవంతమైన సేవను ప్రారంభించింది. ఈ ఇ-ప్యాంట్రీ సేవ ఇప్పుడు రైలు సీట్లలో ప్రయాణికులకు శుభ్రమైన, సకాలంలో ఆహారాన్ని అందిస్తుంది. గతంలో ప్రీమియం రైళ్లలో మాత్రమే ఆహారం కోసం ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉండేది. ఇప్పుడు ఈ సౌకర్యం మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో కూడా ప్రారంభించారు. ప్రయాణ సమయంలో అధిక ఛార్జీలు, అనధికార విక్రేతలు, నాణ్యత లేని ఆహారం గురించి తరచుగా ఫిర్యాదు చేసే ప్రయాణికులకు ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. నాణ్యమైన ఆహారంతో పాటు బడ్జెట్ ధరల్లోనే లభించనుంది. ఈ-ప్యాంట్రీ అనేది ప్రారంభించిన డిజిటల్ భోజన బుకింగ్ సౌకర్యం, ఇది మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణికుల సీటు వద్ద భోజనం అందిస్తుంది. కన్ఫర్మ్, లేదా పాక్షికంగా ధృవీకరించిన టిక్కెట్లు ఉన్న ప్రయాణికులు ఈ సేవను పొందవచ్చు. ప్యాంట్రీ కార్ అందుబాటులో ఉన్న రైళ్లలో ఈ సేవ వర్తిస్తుంది.

**500 రూపాయల నోట్లు కూడా రద్దు అవుతాయా..? ఇవే 3 పెద్ద కారణాలు**

**సేవను ఎలా ఉపయోగించాలి?**

టికెట్ బుక్ చేసుకునేటప్పుడు లేదా తరువాత బుక్ చేసిన టికెట్ హిస్టరీ విభాగానికి వెళ్లి ఇ-ప్యాంట్రీ ఆప్షన్‌ను ఎంచుకోండి. బుకింగ్ తర్వాత, మీకు లేదా ఇమెయిల్ ద్వారా మీల్ వెరిఫికేషన్ కోడ్ అందుతుంది. ప్రయాణ రోజున మీ %వీఎజ% కోడ్‌ను చూపించడం ద్వారా మీ సీటు వద్ద భోజనం పొందండి.

**ఈ-ప్యాంట్రీ సేవ ముఖ్య లక్షణాలు:**

ఆన్‌లైన్‌లో ఆహారం బుక్ అవుతుంది. మీరు వెబ్‌సైట్ ద్వారా స్టాండర్డ్ మీల్ లేదా రైల్ నీర్‌ను ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. చెల్లింపు డిజిటల్‌గా ఉంటుంది. నగదు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆహారం నిర్ణీత ధరకే లభిస్తుంది. అధిక ఛార్జీలు ఉండవు. లైసెన్స్ పొందిన విక్రేతలు మాత్రమే ఆహారాన్ని అందిస్తారు. కోడ్ ద్వారా గుర్తింపును నిర్ధారించడం, సరైన ప్రయాణికుడికి ఆహారాన్ని డెలివరీ చేయడం. ప్రతి ఆర్డర్, పన్ను సమ్మతి డిజిటల్ పర్యవేక్షణ ఉంటుంది. ఆహారం డెలివరీ కాకపోతే డబ్బులు రీఫండ్ అవుతుంది. దానికి సంబంధించిన సమాచారం ఇమెయిల్/వాట్సాప్ ద్వారా ప్రయాణికుడికి అందుతుంది ఈ సేవ భారతదేశంలోనే అత్యంత దూరం ప్రయాణించే రైలు వివేక్ ఎక్స్‌ప్రెస్ (22503/04)తో ప్రారంభించింది. రాబోయే 60 రోజుల్లో మరో 25 రైళ్లలో (100 రాక్‌లు) ఇది అమలు చేయనున్నారు. ఇది విజయవంతం అయిన తర్వాత దేశవ్యాప్తంగా ఉన్న ఇతర మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రవేశపెట్టనున్నారు.

## 2వేల రూపాయల నోట్లపై రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన




జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను.. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) రూ.2,000 నోట్లను రద్దు చేసిన రెండు సంవత్సరాల తరువాత కూడా రూ.6,181 కోట్ల విలువైన నోట్లు ప్రజల వద్ద ఉన్నాయి. ఆర్బీఐ సోమవారం విడుదల చేసిన అధికారిక డేటాలో ఇందుకు సంబంధించి సమాచారం అందించింది. ఈ రూ. 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని, వంద శాతం ఇంకా తమ వద్దకు చేరలేదని తెలిపింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023న రూ.2000 నోట్లను చలామణి నుండి ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. మే 19, 2023న వ్యాపారం ముగిసే సమయానికి చెలామణిలో ఉన్న రూ.2000 నోట్ల మొత్తం విలువ రూ.3.56 లక్షల కోట్లుగా ఉండగా, మే 31, 2025న వ్యాపారం ముగిసే సమయానికి ఇది రూ.6,181 కోట్లకు తగ్గిందని ప్రకటనలో తెలిపింది. ఈ విధంగా మే 19, 2023 వరకు చెలామణిలో ఉన్న రూ. 2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని సెంట్రల్ బ్యాంక్ తెలిపింది. ఈ నోట్లను డిపాజిట్ చేయడానికి లేదా మార్పిడి చేసుకోవడానికి అక్టోబర్ 7, 2023 వరకు అన్ని బ్యాంకు శాఖలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సౌకర్యం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన 19 ఇష్యూ కార్యాలయాలలో మాత్రమే అందుబాటులో ఉంది. జారీ కార్యాలయాలు అక్టోబర్ 9, 2023 నుండి వ్యక్తులు, సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడానికి రూ. 2,000 నోట్లను స్వీకరిస్తున్నాయి. దీనితో పాటు ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా రూ. 2,000 నోట్లను ఇండియన్ పోస్ట్ ద్వారా ఏ ఆర్బీఐ కార్యాలయానికైనా పంపి తమ బ్యాంకు ఖాతాలలో జమ చేసుకోవచ్చు.

**మార్కెట్లో ఇంకా చాలా నోట్లు ఉన్నాయి:**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, 2000 రూపాయల నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చినప్పటికీ, రూ. 6,181 కోట్ల విలువైన 2000 నోట్లు ఇప్పటికీ మార్కెట్లో ఉన్నాయని ఆర్బీఐ పేర్కొంది. 6,181 కోట్ల విలువైన ఈ 2000 రూపాయల నోట్ల సంఖ్య దాదాపు 3 కోట్లు. మీ దగ్గర కూడా రూ.2000 నోటు ఉంటే, మీరు దానిని పోస్ట్ ఆఫీస్ ద్వారా రీఫండ్ కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తిరిగి పంపవచ్చు.

## వరద నీటిలో దూసుకుపోతున్న థార్.. వైరల్ అవుతున్న వీడియో..!




మన దేశంలో విడుదలైన అన్ని మోడళ్ల కార్లలోనూ మహీంద్ర థార్ కు ఎంతో ప్రత్యేకత ఉంది. పెద్దల నుంచి యువత వరకూ దీనికి అభిమానులే. రోడ్డుపై ఈ కారు కనిపించిందంటే ఛ్చాలు అక్కడే ఆగి చూసేవాళ్లు ఎందరో ఉంటారు. మహీంద్ర థార్ కారు గురించి పత్రికల్లో, సోషల్ మీడియాలో ఏ చిన్న వార్త వచ్చినా సరే దానికి వేల సంఖ్యలో వ్యూస్ ఉంటాయి. అలాంటి వార్త ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తెల్లటి రంగులో ఉన్న మహీంద్ర థార్ కారు వరద నీటి వచ్చిన నీటిలో దూసుకుపోతూ కనిపించింది. సుమారు 650 ఎంఎం (0.65 మీటర్లు)లోతు నీటిలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించింది. స్టాక్ థార్ 650 ఎంఎం లోతు నీటిలోనూ నడిచే సామర్థ్యం కలిగి ఉందని మహీంద్ర కంపెనీ వెల్లడించింది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు భారీ స్థాయిలో కురుస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. నగరాల్లోని రోడ్లన్నీ ముంపునకు గురవుతున్నాయి. అలా వరద నీరు నిండిన ఓ రోడ్డుపై దూసుకుపోతున్న థార్ ఎస్ యూవీ వీడియో వైరల్ గా మారింది. అయితే నిర్ణీత స్థాయికి మించిన నీటిలో ప్రయాణం చేయకూడదని కంపెనీ తెలిపింది. ముఖ్యంగా నీటి మట్టం కారు గ్రిల్ ను మించకూడదు. ఎందుకంటే ఇంజిన్ సక్రమంగా పనిచేయాలంటే గాలి అవసరం. గాలిని లోపలకు తీసుకునేందుకు ఎయిర్ ఇన్ టెక్ ఉంటాయి. ఇంజిన్ సక్రమంగా పనిచేయడానికి అవి ఛ్చాలా అవసరం. సాధారణంగా వరద నీటితో నిండిన రోడ్లపై కారు ప్రయాణం చేసినప్పుడు నీరు ఇంజిన్ లోకి ప్రవేశించి ప్రమాదం ఉంది. దీని వల్ల దాని పనితీరుకు ఆటంకం కలుగుతుంది. పిస్టన్ సీజర్ కారణంగా ఇంజిన్ నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ రకమైన స్థితినే హైడ్రో లాక్ అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో వాహనం విద్యుత్ భాగాలు పాడైపోతాయి. మహీంద్ర నుంచి విడుదలైన థార్ లైఫ్ స్టైల్ ఎస్ యూవీకి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అన్ని రకాల రోడ్లపై చక్కగా పరుగులు తీస్తుంది. దీని ధర రూ.13.16 లక్షల నుంచి రూ.17.62 లక్షల ఉంటుంది. ప్రస్తుత మార్కెట్ లో ఉన్న మారుతీ సుజుకి జిమ్నీ, ఫోర్స్ గూరా? తదితర మోడళ్లకు గట్టి పోటీ ఇస్తోంది.

# సంపాదకీయం

## రచన ప్రశ్నతో మొదలవ్వాలి

తమిళ రచయిత జయమోహన్ గారిని బుక్ బ్రహ్మ లిటరరీ ఫెస్టివల్‌లో చూసినప్పుడు ఒక సీనియర్ రచయిత లాంటి వేషభాషలు ఏం కనిపించలేదు. ఒక నార్మల్ సీనియర్ పర్సన్ లాగే అనిపించారు. నార్మల్ సీనియర్ పర్సన్స్‌కి కొన్ని కచ్చితమైన అభిప్రాయాలు ఉంటాయి, కొన్ని భేషజాలు ఉంటాయి, ముఖ్యంగా కొత్త తరం పట్ల ఒక చిన్నచూపు ఉంటుంది. కానీ, జయమోహన్ నా ఊహలు అన్నింటినీ తారుమారు చేశారు. సింపుల్, ఫ్రెండ్లీ, సులభంగా మాట కలపగలిగే వ్యక్తి. మూడో రోజు ఉత్సవం ముగిశాక అందరూ వీడ్కోళ్లు చెప్పుకొని వెళ్ళిపోతుంటే, నాకు ఈ ఉత్సవం నుంచి ఒక పరిపూర్తి కావాలనిపించింది. ఆయనతో, ఇలా గుంపులో నిల్చొని కాకుండా, ఒక ముఖాముఖి చర్చ చెయ్యాలనిపించింది. ఆయన్ని అడగ్గానే చాలా మామూలుగా 'ఒకే ష్యూర్' అన్నారు. రాత్రి సెంట్రల్ యూనివర్సిటీ తమ్ముళ్ళు లిఖిత్, హర్ష, ఝూన్సీ పబ్లికేషన్స్ శ్రీదివ్యలను వెంటేసుకుని, లైట్లు ఆర్పేసిన కారిడార్‌లో ఫోన్ టార్చ్ ఆన్ చేసుకొని ఆయన గదికి చేరుకున్నాను. తలుపు తీయగానే ఎదురుగా టేబుల్ ముందు కూర్చుని జయమోహన్ నవ్వుతూ కనిపించారు. దండం పెట్టి ఎదురుగా ఉన్న మంచం మీద కూర్చున్నాను. మేమంతా సెటిల్ అయ్యాక జయమోహన్ మాట్లాడం మొదలైంది.

ముందుగా, తెలుగు సాహిత్యంతో మీకు ఉన్న పరిచయం ఏంటి?

తెలుగులో నాకు బాగా నచ్చిన నవల అల్పజీవి. విశ్వనాథ శాస్త్రి (రావి శాస్త్రి) గారి ఆ నవల ఎంతో గొప్ప రచన. నేను వివిధ భారతీయ భాషలలో వచ్చిన నవలల్ని పరిచయం చేస్తూ తెలుగు నుంచి 'అల్పజీవి' నవలని పరిచయం చేశాను. అలాగే నాకు చలం రచనలు కూడా ఇష్టం. దేవులపల్లి కృష్ణశాస్త్రి గారి కవిత్వం నాకు ఎంతో ఇష్టం. అసలు మీరు ఎందుకు రాస్తారు? డబ్బు, పేరు, కీర్తి ఇలాంటి వాటి కోసమా లేక ఒక కథ చెప్పాలనే, లేదా మీ లోపల ఉన్నదాన్ని వ్యక్తపరచాలనే ఓ బలమైన కోరిక వల్లనా? ఇండియాలో రచయితగా మీరు బతకలేరు. రచన ఒక ఉద్యోగంగా అయ్యే పరిస్థితి లేదు. నేను ఇరవై ఏళ్ళు ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం చేసి, నాకు సినిమాల్లో అవకాశాలు రావడం మొదలయ్యాక నేను ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాను.

ఇంత సుదీర్ఘకాలం రచయితగా కొనసాగడం, ఇంత విస్తృతంగా రాయడం ఎలా సాధ్యం అయింది?

(ఆయన పేరు మీద మూడు వందల పైనే పుస్తకాలు ఉన్నాయి!) ఎవరైనా రచయిత ఎక్కువ కాలం రచయితగా కొనసాగాలంటే ఆరోగ్యకరమైన శరీరం ఉండడం ముఖ్యం. నేను నా శరీరాన్ని చాలా బాగా మెయింటైన్ చేస్తాను. ఆహారపు అలవాట్లు, నిద్రా, కాలకృత్యాలు అన్నీ పెర్ఫెక్ట్‌గా ఉంటాయి. నాకు ఇప్పుడు 63ఏళ్ళు. ఏ ఆరోగ్య సమస్యలూ లేవు. నేను అలోపతి మందులు కూడా అంత త్వరగా తీసుకోను, మత్తు కలిగించే ఎలాంటి మాదక ద్రవ్యాలూ ఎప్పుడూ తీసుకోలేదు. రచయితకి తన శరీరం పట్ల శ్రద్ధ ఉండాలి. మీరు ఒక రచనని ఏదైనా ఒక విషయం చెప్పాలనుకుని మొదలుపెడతారా? లేక ఏదైనా ఒక విషయం తెలిసినప్పుడు ఇది మంచి రచన అవుతుందని మొదలుపెడతారా రచన ఎప్పుడూ  అనే మాటని ఆయన అన్నారు)తో మొదలు అవకూడదు. నీకు ఆల్రెడీ తెలిసిందాన్ని నిరూపించడం కోసం అన్నట్టుగా రచన చెయ్యకూడదు. రచన ప్రశ్నతో మొదలు అవ్వాలి. ఇప్పుడు తెలుగులో వచ్చిన 'తెల్ల ఏనుగు' నవలే తీసుకుంటే, అది ఒక ప్రశ్నతో మొదలైంది? ఈ దేశంలో దళితులు తెల్లవాళ్ళ పాలనను సపోర్ట్ చేశారు. ఎందుకంటే, దేశీయ రాజసంస్థానాలతో పోల్చుకుంటే, బ్రిటిష్ పాలనలో వాళ్ళకి గౌరవప్రదమైన జీవితం దొరికింది. కానీ అదే తెల్లవాడు కొన్ని కోట్లమంది చనిపోయే కరువుకు కారణం అయ్యాడు. ఆ కరువులో కళ్ల ముందు అన్ని వేలమంది చనిపోతూ ఉంటే ఏ చదువుకున్న బ్రాహ్మడూ దాని గురించి రాయలేదు. వీటన్నింటికి కారణం ఏంటి అనే ప్రశ్నతో ఈ నవల మొదలైంది. నవల చివరిలో నాకు దొరికిన సమాధానం ఎలాంటిదైనా కావొచ్చు. కానీ, ఆ సమాధానాన్ని అన్వేషిస్తూనే నా రచన నడుస్తుంది.  ప్రస్తుతం తెలుగులో అస్తిత్వ వాద ఉద్యమాలు బలంగా ఉన్నాయి. ఎంతోమంది వివిధ నేపథ్యాల నుంచి వచ్చి రచనలు చేస్తున్నారు. ఒక వాదన ఏంటంటే  ఎవరి గురించి వాళ్లే రాసుకోవాలని, వేరే వాళ్ళు రాయడం అన్నది సరైనది కాదని. దాని గురించి మీరేం అంటారు? ఎవరి గురించి వాళ్ళు రాసుకోవడం మంచిదే. కాకపోతే మనం మనుషులు గానే ఎంతో వైవిధ్యం ఉన్న వాళ్ళం. మన పక్కనున్న వ్యక్తి గురించే మనకు తెలీదు. అలాంటప్పుడు వేరే వాళ్ళ గురించి నేను ఎలా రాయగలను? నేను రాసింది అంతా నా ఊహే అవుతుంది, లేదా నా అవగాహన అవుతుంది. ఇప్పటిదాకా వచ్చిన రచనలు అన్నీ అలా వచ్చినవే. ఇక్కడ మనం గుర్తుపెట్టుకోవాల్సింది%-% మనకు తెలీని దాని గురించి రాస్తున్నప్పుడు మనకు ఉండాల్సింది అవగాహన మాత్రమే కాదు  కూడా. వేరే జీవితో మనకు, 'తానే నేను' అన్నంతగా సహానుభూతి కలిగినప్పుడే మనం రాయగలం. ఇది ఒక నేపథ్యం కలిగిన వ్యక్తి మరొక నేపథ్యం గురించి రాసేటప్పుడూ ఉండాలి, ఒక వ్యక్తి మరొక వ్యక్తి గురించి రాసేటప్పుడూ ఉండాలి. తమిళంలో వెల్లలార్ అనే కవి అంటాడు "నీళ్ళు లేక ఎండిపోయిన మొక్కను చూస్తే, నా మనసుకి ఎంతో కష్టంగా ఉంటుంది" అని. ఒక మొక్కతో కూడా మనల్ని మనం ఎంపతైజ్ చేసుకోగలిగినప్పుడు, వేరే నేపథ్యం కలిగిన వ్యక్తులతో ఎందుకు చేసుకోలేం? క్రాఫ్ట్ గురించి మాట్లాడదాం, మీరు ఒక కల్పనని విస్తృతం చేసి, ఒక పెద్ద నవలగా రాయడం కోసం ఎలాంటి పద్ధతిని పాటిస్తారు బహుశా ప్రపంచంలో అతిపెద్ద నవల నేనే రాసానేమో. 'వెన్మురసు' (మహాభారతం కథ) ఇరవై నాలుగు వేల పేజీల నవల. వెయ్యి పేజీల నవలలు, ఐదు వందల పేజీల నవలలు కూడా ఓ పది దాకా రాసాను.

# కుక్క కథ



కుక్కల మీద మనిషికి ఎప్పుడూ సదభిప్రాయం ఉన్నట్టు లేదు. 'కుక్క' అనే మాటనే తిట్టుగా వాడగలడు. కుక్క బుద్ధి అని నిందించగలడు. కుక్కల కొట్లాట అని దూషించగలడు. కుక్క బతుకు అని బాధపడగలడు. కుక్క మూతి పిందెలు అని తూలనాడగలడు. కుక్క కాటుకు చెప్పుదెబ్బ అని దెప్పిపొడవగలడు. ఊళ్ళో పెళ్లికి కుక్కల హడావిడి అని వెక్కిరించగలడు. 'కనకపు సింహాసనమున శునకమును కూర్చుండబెట్టి' అని పాడగలడు. ఆఖరికి కుక్క చావును తనకు ఇష్టంలేని మనిషి జీవితయాత్రకు భరత వాక్యంగా జోడించగలడు. కుక్కలను వాటిమానాన వాటిని అడవిలో మననీయకుండా ఇంటిదాకా తెచ్చుకున్నది మనిషే. సుమారు 15,000 సంవత్సరాల క్రితమే మనిషి దాన్ని మచ్చిక చేసుకున్నాడు. మానవులు తొట్టతొలిగా మచ్చిక చేసుకున్న జంతువు కుక్కేనంటారు. కాదు, గొర్రె అని మరో వాదన. ఏమైనా మనిషితో తొట్టతొలిగా స్నేహం చేసిన జంతువుల్లో కుక్క అగ్రభాగాన ఉందన్నది సత్యం. అప్పటినుంచీ అది మనిషికి వేటలో సాయపడింది. పంటలను కాపు కాసింది. మంచులో స్లెడ్జ్ బళ్లను లాగింది. దొంగలు, హంతకుల జాడను పసిగట్టింది. బాంబులను గుర్తించింది. ఒంటరి జీవులకు తోడుగా నిలిచింది. 'దేవదాసు'లకు సాంత్వననిచ్చింది. తెగించి యజమానుల ప్రాణాలను కాపాడింది. మనిషి నాగరికతా ప్రస్థానంలో తనకు తెలియకుండానే విశ్వసనీయమైన పాత్రను పోషించింది. దాని తోక మాత్రమే వంకర కావొచ్చుగానీ దాని పనికి ఏ వంకా లేదు. అంతెందుకు! 1957లో రష్యన్లు 'స్పుత్నిక్'లో తొట్టతొలిగా ఒక జీవిని అంతరిక్షంలోకి పంపాలనుకున్నప్పుడు వాళ్లు ఎంచుకున్నది కూడా ఒక కుక్కనే. అది మాస్కో వీధుల్లో తిరుగాడిన మూడేళ్ల ఆడ ఊరకుక్క. పేరు లైకా. అది ప్రాణాలతో తిరిగిరాదని దానికి తప్ప శాస్త్రవేత్తలందరికీ తెలుసు! జపాన్ లో హచికో కుక్కది మరో కథ. తన యజమాని టోక్యో యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేసేవాడు. విధులు ముగించుకుని ఆయన సాయంత్రం షిబూయా రైల్వే స్టేషన్ లో రైలు దిగేవాడు. అప్పటికి రెండేళ్ల వయసున్న హచికో అతడి కోసం అక్కడ వేచివుండేది. ఒకరోజు ఉన్నట్టుండి ఆ ప్రొఫెసర్ విధుల్లోనే బ్రెయిన్  స్ట్రోక్‌తో కుప్పకూలి చనిపోయాడు. ఇదేమీ తెలియని హచికో రోజులాగే యజమాని కోసం స్టేషన్ కు వచ్చింది. తెల్లారీ వచ్చింది. మరునాడూ వచ్చింది. క్రమం తప్పకుండా వస్తూనే ఉంది, ఎదురుచూస్తూనే ఉంది. అప్పటికిగానీ స్థానికులు దాన్ని గుర్తించలేదు. తనని ప్రేమించిన యజమాని కోసం, తాను ప్రేమించిన యజమాని కోసం 1925%-% 1935 కాలంలో అది చనిపోయేదాకా సుమారు పదేళ్లపాటు ఆ స్టేషన్ లో ఎదురుచూసింది. జపాన్ లో ఇప్పుడు హచికో ఒక సాంస్కృతిక చిహ్నం. కుక్క అంటే విశ్వాసం అనే పేరు దానికి ఊరకే రాలేదు. వేల ఏళ్లుగా లక్షలాది కుక్కలు సమష్టిగా సముపార్జించుకున్న ఘనత అది. ప్రపంచంలో సుమారు 360 రకాల కుక్కలున్నాయి. వీటన్నింటినీ తిరిగి ఇంటికుక్క, ఊరకుక్క అని రెండు రకాలుగా విభజించవచ్చు. ఈ రెండింటికీ మధ్య ఉన్నది స్వల్ప భేదమే. ఇది జాతిపరమైనది కాదు. పెంచుకుంటే ఇంటి కుక్క. ఎవరికీ పట్టనిది ఊర కుక్క. 'మనిషిని కుక్క కరిస్తే వార్త కాదు, కుక్కను మనిషి కరిస్తే వార్త' అని జర్నలిజంలో ఒక తొలి పాఠం చెబుతుంటారు. కానీ మనుషులను కుక్క కరిచినా వార్త అవుతుండటం కుక్క కాట్ల తీవ్రతను తెలియజేస్తోంది. ఇది అత్యంత ఆందోళనకరంగా పరిణమించడం వల్లే ఊరకుక్కలను ఊళ్లో ఉంచాలా వద్దా అనే చర్చ దేశమంతా నడుస్తోందిబీ వాటికి అనుగుణంగా, వ్యతిరేకంగా ఎన్నో వాదనలు వినబడుతున్నాయి.జాక్ లండన్ రాసిన 'కాల్ ఆఫ్ ద వైల్డ్' నవలలోని బక్ కుక్క 'దుడ్డుకర్ర చేతగలవాడిది పైచేయి' అని ఇట్టే అర్థం చేసుకుంటుంది. ఆ పాఠాన్ని జీవితంలో ఎన్నడూ మరవదు. మనిషి సాధారణంగా ద్వంద్వ జీవి. దుడ్డుకర్రతో కుక్కలకు 'ఆటవిక శాసనాన్ని' పరిచయం చేయగలడుబీ లైకా అంతరిక్షంలో విలవిల్లాడి చచ్చిపోయిందంటే జీర్ణం చేసుకోలేక దాన్ని గ్రహాంతరవాసులు కాపాడినట్టు ప్రత్యామ్నాయ సాహిత్యాన్ని సృజించుకోగలడు (ఉదా: జూలియన్  మే రాసిన 'ఇంటర్వెన్షన్ '). 'పాతాళ్ లోక్' వెబ్‌సిరీస్‌లో హథోడా త్యాగికి తన గురువు ఒక మాట చెబుతాడు: ఒక మనిషి మంచివాడా కాదా అన్నది తెలుసుకోవడానికి అతడు కుక్కలతో ఎలా ఉంటున్నాడో చూడమంటాడు. దేశంలో సుమారు ఆరు కోట్ల ఊరకుక్కలున్నాయట. మనం వద్దనగానే అవి మాయం కావు. ఈ భూమ్మీది నుంచి ఎక్కడికీ పోవు. వాటిని మననిస్తూ, మనం ఇబ్బందిపడకుండా ఏ శాస్త్రీయ మార్గాలున్నాయో అన్వేషించడమే ఉత్తమ మార్గం. ప్రతి కుక్కకూ ఒక రోజంటూ ఉండాలిగా!

# గిరిజనుల కథ అసంపూర్ణమే

తెలంగాణ కథా సాహిత్యంలో గిరిజన భాషా సంస్కృతులు- 2



ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రపంచమంతా ఒకే వైపు పయనిస్తూ జాతిపరంగాను, భాషా పరంగాను, సంస్కృతిపరంగాను ఒకే లక్ష్యాన్ని సాధించడానికి ప్రయత్నిస్తున్నది. ఫలితంగా దీని ప్రభావం విభిన్న బలహీన వర్గాలు, బడుగు వర్గాలు, నాగరిక సమాజానికి దూరంగా ఉంటున్న ఆదిమ జాతులు, తెగల జీవితాలపై కూడా పడింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రవాణా సౌకర్యాలు, మారుమూల ప్రాంతాల్లో అందుబాటులోకి వచ్చిన విద్య, పట్టణ ప్రజలతో సంబంధాలు ఏర్పడటంతో తమ పురాతన సంస్కృతి, సంప్రదాయాలు జీవన లక్షణాలు గిరిజనులు కోల్పోతున్నారా? అని ప్రశ్న వేసుకుంటే అవుననే చెప్పాలి! కథా సాహిత్యంలో గిరిజన సాహిత్యం కాంట్రిబ్యూషన్ తక్కువనే చెప్పాలి. ఇటీవల జీవన్ సంపాదకత్వంలో వచ్చిన 'ఇప్పపూలు' (పరివర్తిత ముద్రణ), డాక్టర్ సూర్యాధనంజయ్, రమేష్ కార్తీక్ నాయక్ సంపాదకత్వంలో వచ్చిన 'కేసులా' కథా సంకలనాలు గిరిజన-సంచార తెగల జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, సామాజిక సంబంధాలు, సంస్కృతీ సంప్రదాయాలను మన ముందుకుతెస్తాయి. గిరిజన తెగలవారు గిరిజనేతరులతో సంబంధాలు ఏర్పర్చుకోవడం వల్ల వారి సంస్కృతులను వారే మరిచిపోవడం జరుగుతున్నది. కొండలు, అడవి ప్రాంతాల్లో ఏకాంతంగా జీవనం సాగించే సంచార తెగలు మైదాన ప్రాంతాల్లోకి, పట్టణాలకు జీవనోపాధి కోసం వలస రావడం ఒక కారణం కాగా, ఇప్పటితరం చదువుల కోసం, ఉద్యోగాల కోసం రావడం ఇతర భాషల సంపర్కంతో వారి గిరిజన భాషలను మర్చిపోయే స్థితికి రావడంతో గిరిజన భాషలు కూడా మరుగున పడిపోతున్నాయని చెప్పవచ్చు. కోయ తెగకు చెందిన పద్దం అనసూయ కథ 'మూగబోయిన శబ్దం', పి.విద్యాసాగర్ గొత్తికోయల కథ 'దాడి', సవర తెగకు చెందిన మల్లిపురం జగదీశ్ కథ 'దారి', అలాగే చెంచుల జీవితాలను, ఇతర ఆదివాసీ తెగల జీవనశైలులను కథాసాహిత్యంలో ప్రతిబింబించినా వారి భాషను కథల్లో వాడలేదు. కొన్ని కథలకు బహుశా ఆ తెగల జీవన పరిస్థితులు, సంస్కృతీ, అలవాట్లపై అవగాహన ఉండి కథకులు గిరిజనేతరులు కావడం, భాష తెలియకపోవడం ఒక కారణం కావచ్చు. మరో కారణం, గిరిజన భాషలు పాఠకులకు అర్థం గాక కథలో పఠనవేగం, అభిముఖ్యత తగ్గి ధ్యాస మళ్లిపోవచ్చన్న సందేహం ఉండొచ్చు. మిగతా ఆదివాసీ గిరిజన వర్గాలకన్నా గోర్ బంజారాలు గ్రామీణ, పట్టణ ప్రజలకు దగ్గరై ఎలాంటి సమస్యలు లేకుండా వారి సంస్కృతితో తమ సంస్కృతిని సమన్వయం చేసుకోగలుగుతున్నారు. చదువుల్లో, ఉద్యోగాల్లో ముందుండి సంప్రదాయపరమైన వస్త్రధారణ, ఆభరణాల విషయంలో ఆధునితను ఆహ్వానించగలిగారు. కథా రచనలు చేస్తూ వారి భాషను కథల్లో ప్రయోగిస్తూ వాటికి తెలుగు భాషలో అనువాదాలు ఇస్తూ పాఠకులకు అర్థమయ్యేరీతిలో కథను నడిపించగలిగే సహజత్వాన్ని అందిస్తున్నారు. గిరిజన తెగలకు చెందిన కథలు అడపాదడపా కొన్నిచోట్ల దర్శనమిచ్చినా ఈ మధ్య కాలంలో జీవన్ సంపాదకత్వంలో వచ్చిన ఇప్పపూలు, ఆచార్య సూర్యాధనంజయ్, రమేష్ కార్తీక్ నాయక్ సంపాదకత్వంలో వచ్చిన కేసులా కథా సంకలనాలు ప్రత్యేకంగా గిరిజన జీవితాలకు సంబందించినవి కావడం తెలంగాణ కథాసాహిత్యంలో ఒక ముందడుగు అని చెప్పవచ్చు. ప్రస్తుతం ప్రస్తావించిన కథల్లో కూడా చాలావరకు బంజారాల భాషనే వాడారు కథకులు. ఒక కథలో గోండుల భాష వాడినా ఇంకా కోయ, సవర, జాతావు లాంటి తెగల భాషలు కథల్లో కనబడలేదు. మున్ముందు ఆ తెగల మూలాలున్న రచయితలు రాయాలని ఆశిద్దాం. 'ధావ్లో' కథ రమేష్ కార్తీక్ నాయక్ రాసింది. 'ధావ్లో' అంటే విషాద గీతం. దుఃఖం, జీవన తాత్వికత నర్మగర్భంగా ఈ ఏడుపు పాటల్లో వ్యక్తమవుతాయి. ఈ కథ చదువుతున్నంతసేపు మనం కూడా బంజారాలమై పోయామా? తండాలో తిరుగుతున్నామా? అన్న భావనకు లోనవుతాం. భాష ఒక్కటే కాదు, దుఃఖం వెనుకాల ఉన్న బంజారాల జీవన సౌందర్యం, తాత్వికత, అనుబంధాల మధ్య ఉన్న ప్రేమ అన్నీ అభివ్యక్తమవుతాయి. ఉమ్మడి ఏపీని తీసుకుంటే గిరిజన సంచార తెగల సంఖ్య అధికంగానే ఉన్నది. తెలంగాణలో కోయ, సవర, గోండులున్నా గోర్ బంజారాలు అధిక శాతంలో ఉన్నారు. ఈ బంజారా తెగకు చెందినవారు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కలిగి విద్య, ఉద్యోగ రంగాల్లో ఇతర సంచార తెగల వారికన్నా ముందున్నారు. గిరిజన, సంచార తెగలు అటవీ ఉత్పత్తులను సేకరించి అమ్మడం, పోడు వ్యవసాయం చేయడం వీరి ప్రధాన జీవనాధారాలు. మైదాన ప్రాంతాల నుంచి వచ్చే వ్యాపారుల చేతిలో దోపిడీకి గురికావడం, ఫారెస్ట్ అధికారుల అవినీతి కారణంగా ఎదుర్కొనే సమస్యలు, పోలీసుల దాడులు ఇలా అనేకరకాల సమస్యల చిక్కుముడుల్లో ఇరుక్కున్న వీరి జీవితాలు ఇంకా సంఘర్షణల వలయంలోనే ఉండిపోయినవి. అటవీ ప్రాంతాల్లోని భూముల సంరక్షణార్థం గిరిజనేతరులు భూమిని కొనకూడదని ప్రభుత్వం 1/70 చట్టం తెచ్చినా లాభం లేకుండాపోయింది. గిరిజనాభివృద్ధి సంస్థలు, గిరిజన కార్పొరేషన్లు, గిరిజన సంక్షేమ పథకాలు వారికి ఎంత వరకు అందుబాటులోకి వస్తున్నాయో? ఇలా అనేక సమస్యలను స్పృశిస్తూ మనసును కలచివేసే సంఘటనలను, పరిణామాలను కథకులు తమ కథల ద్వారా ఎరుకజేశారు. ఈ కథల్లో రెండు విషయాలను స్పష్టంగా గమనించవచ్చు. ఒకటి, గిరిజనులకు చదువు లేకపోవడం, మూఢాచారాలను నమ్మడం ఇంకా పాత ఆచారాలను పాటిస్తూ ఆటవిక సమాజపు కట్టుబాట్లకు పరిమితం కావడం వల్ల వారి జీవనశైలిలో ఎదుగుదల లేదనే భావన, మరోవైపు చదువుకొని ఉద్యోగాలు చేసుకునేవారు వారి భాషను, వస్త్రధారణను, ఆచార వ్యవహారాలకు దూరంగా ఉండటం. ఈ వైరుధ్యాలు వారి జీవితాల్లో అనివార్యమవుతాయి. నగరీకరణ, నాగరీకరణ చెందాలంటే వారి భాషా సంస్కృతులకు దూరం కావలసిన పరిస్థితులు తప్పనిసరిగా ఏర్పడుతాయి. చదువు, ఉద్యోగాలు కావాలంటే వారు మాట్లాడే భాషకు దూరంగా ఉండక తప్పడం లేదు. అన్ని సందర్భాల్లో ఆచారాలు, ఆధునికత కలిసి సాగడం సాధ్యపడదన్నది వాస్తవం. హట్టన్, బీఎస్ గుహ, వెరియర్ ఎల్విన్, డీఎన్ మజుందార్ లాంటి సామాజిక శాస్త్రవేత్తలు గిరిజనుల భాషా సంస్కృతులపైన విశేష కృషి చేశారు. గ్రామీణ, పట్టణ ప్రజలకు, గిరిజన తెగలకు మధ్య సంస్కృతిలో ఉన్న భేదాలననుసరించి తెగల వర్గీకరణ చేశారు. 1950 దశకంలో వెరియర్ ఎల్విన్ సంస్కృతీ పరంగా గిరిజన తెగలను 4 విధాలుగా వర్గీకరించగా, మజుందార్ వర్గీకరణ గిరిజనుల జీవన సంక్షోభాలను తెలియజేసినా వారి పునరావాస కార్యక్రమాలకు ఆమోదయోగ్యం కాదని సంస్కృతీ ప్రాతిపదికగానే మూడు విధాలుగా వర్గీకరించారు. మజుందార్ వర్గీకరణలో గిరిజనులకు, గ్రామీణ, పట్టణ ప్రజల మధ్య ఆరోగ్యకరమైన, సృజనాత్మకమైన సంబంధాలు ఉండాలన్నది ప్రధానోద్దేశం. ఈ చారిత్రిక ఉద్యమ పోరాటాలు భారతీయ కథా సాహిత్యంలో, నవలా సాహిత్యంలో కొంతవరకు వచ్చినా ఇంకా రావలసి ఉన్నది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆధిపత్య పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనులు చేసిన పోరాటాలు కొంతవరకు చరిత్రకెక్కినా ఇంకా అనేక సంఘటనలు, సందర్భాల చిత్రీకరణతో గిరిజన కథాసాహిత్యాన్ని సంపన్నం చేయవలసిన అవసరం ఉన్నది.

# స్వాతంత్ర్య సమరంలో తెలుగు సాహిత్యం

రష్యా అధినేత లెనిన్ సాహిత్యం, కళలు సమాజంలోని పొరల్లోకి చొచ్చుకెళ్లి, ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి వాటి రూపాలను మార్చుకోవాలని అంటారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో సాహిత్య రచనలు ప్రజలను సంగ్రామంలో భాగస్వాములను చేశాయి. కవులు, రచయితలు ఆనాడు వారి కలాల ద్వారానే ప్రజలను ఉత్తేజపరిచి స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేశారు.. మన తెలుగు కవి కాళోజీ పేర్కొన్నట్టుగా ఒక అక్షరపు సిరా చుక్క లక్షల మెదళ్ల కదలిక అని గళానికున్న శక్తిని వివరించారు. వలస వాదానికి వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో కళ, సాహిత్యం రెండూ ఒక సాధనంగా పనిచేశాయి.

### కశ్మీర్ పుస్తకాలపై నిషేధం ఎందుకు?

### ఉర్రూతలూగించిన రచనలు..

స్వాతంత్ర్యోద్యమ నాయకులైన రబీంద్రనాథ్ ఠాగూర్, బంకించంద్ర చటర్జీ, గాంధీజీ, లజపతిరాయ్ మొదలైన వారి రచనలు ఉత్తర భారతదేశంలో స్వాతంత్ర ఉద్యమాన్ని ఉర్రూతలూగించాయి. వందేమాతర ఉద్యమంలో బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గేయం, మహమ్మద్ ఇక్బాల్ రాసిన సారే జహాసే అచ్చా, శ్యామ్ లాల్ గుప్తా రాసిన జెండా ఉంచా రహే హమారా మొదలైన గేయాలు, పద్యాలు స్వాతంత్ర ఉద్యమ ప్రచారంలో ప్రముఖ పాత్ర వహించాయి.

### రచయిత తన తరానికి జవాబుదారీ

### కత్తులు దూసిన దక్షిణాది..

దక్షిణ భారతంలో ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారిలో తెలుగు కవులు నాటి ఆంగ్లేయ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అనేక మైనటువంటి గేయాలు పద్యాలు రాశారు. తెలుగు కవుల సాహిత్యానికి ఆనాటి వివేకవర్ధిని, ఆంధ్ర భాషా సంజీవని, గోల్కొండ, విశాలాంధ్ర, కృష్ణ పత్రిక లాంటి తెలుగు పత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయి. జయ జయ ప్రియ భారత / జనయిత్రీ దివ్యధాత్రి / జయ జయ జయ శత సహస్ర/ నరనారీ హృదయ నేత్రి.. అంటూ రాసిన దేవులపల్లి కృష్ణశాస్త్రి భారత మాత కీర్తిని వర్ణించారు.

### గురజాడ, త్రిపురనేని, చిలకమర్తి



గురజాడ అప్పారావు 1910లో దేశమును ప్రేమించుమన్నా, మంచి అన్నది పెంచుమన్నా, వట్టి మాటలు కట్టి పెట్టవొయ్ అంటూ, దేశ స్వాతంత్ర్యానికి కృషి చేయాలని, పాడి పంటలు ఉన్న మన దేశం అంటూ, దేశాభివృద్ధికి ప్రజలు తోడ్పడాలంటూ ఉత్తేజపరిచారు. ముఖ్యంగా త్రిపురనేని వీరస్వామి చౌదరి గారు రాసిన వీర గంధము తెచ్చినారం వీరుడెవడో తెలుపుడి పూసిపోతము మెడకు వేతుమై పూలదండలో భక్తితో అనే పాట వేలాదిమందిని కదిలించింది, చిలకమర్తి లక్ష్మీ నరసింహారావు 22 సంవత్సరాల వయసులో రాసిన గయోపాఖ్యానం గొప్ప నాటకం. భరత ఖండము చక్కని పాడియావు, హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ, తెల్లవారను గడుసరి గొల్లవారు, పితుకుచున్నారు మూతులు బిగియ బట్టి.. అని తాను రాసిన సుప్రసిద్ధ పద్యం బ్రిటిష్ దోపిడీ విధానాన్ని ఎండగట్టింది.

### నిశ్శబ్ద రోదనం

### గరిమెళ్ల, దాశరథి

గరిమెళ్ల సత్యనారాయణ రాసిన.. 'మాకొద్దు తెల్ల దొరతనము దేవ, మాకొద్దీ తెల్లదొరతనము!, మామా ప్రాణాలపై పొంచి మానాలు హరించే! మాకొద్దు తెల్ల దొరతనము' అంటూ పాడిన పాట స్వాతంత్ర శంఖారావాన్ని పూరించింది. దేశభక్తి కవితలు రాసినందుకు గాను బ్రిటిష్ ప్రభుత్వం ఈయనకు జైలు శిక్ష వేసింది. జైలు శిక్ష అనుభవించిన ప్రథమ కవి గరిమెళ్ల. దాశరథి కృష్ణమాచార్య తెలంగాణకు చెందిన కవి రచయిత. నాటి నిజాం ప్రభువును ఎదిరిస్తూ అనేక రచనలు చేశారు. తెలంగాణ విముక్తి కోసం కృషి చేశారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించిన అప్పటి తెలంగాణ ఉద్యమానికి ప్రేరణ అందించిన కవి దాశరథి.

### ఏ దేశమేగినా..రాయప్రోలు

రాయప్రోలు సుబ్బారావు (1892-1984) ఆధునిక నవ్యాంధ్ర కవిగా పేరు పొంది తెలుగు సాహిత్య ప్రక్రియలో మూడు కొత్త కోణాలను ఆవిష్కరించారు. భావ కవిత్వాన్ని, ఖండకావ్య ప్రక్రియను, అమలిన శృంగారాన్ని మొదలెట్టిన రాయప్రోలు దేశభక్తిని ప్రస్ఫుటంగా చేసే రచనలు అనేకం చేశాడు. నాది జాతి నాది దేశం నాది భాష అను అహంకార దర్పనమందు అని ప్రబోధిస్తూ జాతీయ అభిమానాన్ని, దేశ అభిమానాన్ని, భాషాభిమానాన్ని ప్రతి ఒక్కరిలో ప్రవహింపజేసినటువంటి గొప్ప కవి రాయప్రోలు సుబ్బారావు. ఏ దేశమేగినా ఎందుకాలిడినా, ఏ పీఠమెక్కినా, ఎవ్వరేమనినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలపరా నీ జాతి నిండు గౌరవము అంటూ రాసిన పదాల అల్లిక భారత ప్రజలను తెలుగు ప్రజలను స్వరాజ్య సమరంలో ముందుకు నడిపింది.

## రాత్రి పూట డిన్నర్ చేశాక వాకింగ్

# చేస్తే ఎన్నో అద్భుతమైన ఫలితాలు



మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ వ్యాయామం చేయాలన్న సంగతి తెలిసిందే. అయితే వ్యాయామం అంటే మరీ కష్టపడి జిమ్‌లలో కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ కనీసం 30 నిమిషాల పాటు సాధారణ వాకింగ్ చేసినా చాలు. ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం వాకింగ్ చేయడం వల్ల రోజంతా మెటబాలిజం ఎక్కువగా ఉంటుంది. ఇది క్యాలరీలను కరిగిస్తూనే ఉంటుంది. కనుకనే ఉదయం వ్యాయామం చేయాలని వైద్యులు చెబుతుంటారు. అయితే కేవలం ఉదయం మాత్రమే కాదు.. రాత్రి పూట భోజనం అనంతరం కూడా వాకింగ్ చేయాలి. దీంతో మరింత ఎక్కువ ప్రయోజనం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయడం ఎన్నో మంచి ఫలితాలను ఇస్తుందని వారు అంటున్నారు.

### అధిక బరువు, షుగర్ లెవల్స్..

రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కనీసం 10 నిమిషాల పాటు తేలికపాటి నడక కొనసాగించాలి. రాత్రి పూట మన మెటబాలిజం తగ్గుతుంది. కానీ వాకింగ్ చేస్తే మెటబాలిజంను పెంచుకోవచ్చు. దీంతో రాత్రి మనం నిద్రించినా కూడా మన శరీరం క్యాలరీలను ఖర్చు చేస్తూనే ఉంటుంది. ఫలితంగా మనం నిద్రలో ఉన్నా కూడా మన శరీరంలోని కొవ్వు కరుగుతుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా రాత్రి పూట డిన్నర్ తరువాత వాకింగ్ చేస్తే ఎన్నో మంచి ఫలితాలను పొందవచ్చు. ఇక రాత్రి పూట భోజనం అనంతరం వాకింగ్ చేయడం వల్ల షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం రాత్రి డిన్నర్ తరువాత వాకింగ్ చేసేవారి ఫాస్టింగ్ షుగర్ లెవల్స్ చాలా వరకు తగ్గాయని తేల్చారు. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఫాస్టింగ్ షుగర్ లెవల్స్‌ను తగ్గించుకునేందుకు గాను రాత్రి పూట డిన్నర్ చేసిన అనంతరం వాకింగ్ చేయాలి. డయాబెటిస్ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేసే విషయం.

### కొలెస్ట్రాల్ లెవల్స్..

కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా ఉన్నవారు రోజూ కచ్చితమైన డైట్‌ను పాటిస్తూ వ్యాయామం చేయాల్సి ఉంటుంది. అప్పుడే కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. అయితే రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేయడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ గణనీయంగా తగ్గుతాయని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు రోజూ రాత్రి వాకింగ్ చేస్తే ఎంతగానో ఫలితం ఉంటుంది. అలాగే రోజూ రాత్రి వాకింగ్ చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి ఉండదు. భోజనం చేసిన వెంటనే గ్యాస్ వస్తుందని, కడుపు ఉబ్బరంగా ఉంటుందని భావించే వారు రాత్రి పూట భోజనం చేసిన అనంతరం కాసేపు వాకింగ్ చేస్తే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. రాత్రి పూట డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది.

### గుండె ఆరోగ్యానికి..


సాధారణంగా భోజనం చేసిన వెంటనే శరీరంలో రక్త సరఫరా మొత్తం జీర్ణాశయం వైప చేరుతుంది. కానీ రాత్రి తిన్న అనంతరం వాకింగ్ చేస్తే రక్త సరఫరా మెరుగు పడుతుంది. హైబీపీ ఉన్నవారికి ఇది ఎంతగానో మేలు చేస్తుంది. బీపీ ఉన్నవారు రాత్రి తిన్న అనంతరం వాకింగ్ చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. రాత్రి డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. రాత్రి వాకింగ్ చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా మారుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. ఇలా రాత్రి పూట డిన్నర్ అనంతరం వాకింగ్ చేయడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మీరు యజమానా? వాచ్ మ్యానా?


దైనందిన జీవితంలో సత్యం అనిపించిన ఎన్నో విషయాలు ఆర్థిక సూత్రాల్లో అంతగా ఇమడవు! ఓ మధ్యతరగతి మనిషికి పొదుపు అంటే%ా% ఖర్చులు తగ్గించుకోవడం వరకే ఆలోచిస్తాడు. మదుపు అంటే ప్రైవేటుగా చిట్స్ వేసి.. ధర్మవడ్డీకి తిప్పడమనే తెలుసు!! ముచ్చటపడి కట్టుకున్న ఇంట్లో మురిపెంగా ఉండాలని ఉన్నా.. ఇంకేదో ఆశిస్తాడు. రూపాయి, రూపాయి కూడబెట్టి ఇల్లు మీద ఇల్లు కట్టి.. యజమానిగా చెలామణీ కావాలని ఆశిస్తాడు. ఈ రకంగా ఆలోచించిన ఎందరో.. యజమానులుగా కన్నా, జీతం భత్యం లేని వాచ్‌మెన్లుగా మిగిలిపోతున్నారు. ఏ పెట్టుబడి అయినా మనల్ని ఉన్నస్థితి నుంచి ఉన్నత స్థాయికి తీసుకెళ్లేదై ఉండాలి. కానీ, ఆ పెట్టుబడే గుదిబండగా మారితే.. ఆశించిన లాభాలు రావు సరికదా, తలకు మించిన భారంగా పరిణమిస్తుంది. నడివయసులోనే సొంతింటి కలను నిజం చేసుకున్న వారు నిజంగా అదృష్టవంతులే! దానికి తృప్తిచెంది.. ఇతర పెట్టుబడుల గురించి ఆలోచిస్తే మేలైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చు. కానీ, చాలామంది మూసపద్ధతికి అలవాటుపడినవాళ్లే ఉంటారు. వాళ్లు చేసే తప్పులు ఎలా ఉంటాయో పరశురామ్ కథ చదివితే అర్థమవుతుంది. పరశురామ్ ప్రైవేట్ ఉద్యోగి. మంచి జీతం వస్తుంది. ఊళ్లో కొద్దోగొప్పో ఆస్తి ఉంది. భార్య, ఇద్దరు పిల్లలు. జీవితం ఉన్నంతలో రిచ్‌గానే సాగిపోతుంది. పిల్లలు బడి వయసు దాటి కాలేజీలోకి ప్రవేశించారు. ఒకరోజు పరశురామ్ అత్తామామ ఊడిపడ్డారు. అత్తగారేమో తన కూతురుతో వంటింట్లో సొంతిళ్లు సొద మొదలుపెట్టింది. మామగారేమో అల్లుడితో అదే విషయాన్ని తన అనుభవాన్నంతా రంగరించి చెప్పనారంభించాడు. ‘అల్లుడుగారూ! కూడబెట్టిన సొమ్ముతో మంచి స్థలం తీసుకోండి. మంచి బిల్డర్‌కు ఇచ్చి లోను మీద ఇల్లు కట్టుకోవచ్చు. మూడంతస్తులు వేసి.. పై పోర్షన్‌లో మీరు ఉండి, మిగతావి అద్దెకిస్తే.. తిని కూర్చోవచ్చు! ఏమంటారు?’ అన్నాడు. మామగారి ఆలోచన సబబుగానే తోచింది పరశురామ్‌కు. తల్లి బోధతో అతని భార్య కూడా ఆలోచించండి అన్నట్టుగా చూసింది.

### కోరికలు.. ఫిర్యాదులు..

ఇల్లు కట్టాలని ఫిక్సయిన పరశురామ్ అప్పటి వరకు తను కూడబెట్టుకున్న డబ్బంతా వెలికితీశాడు. ఈపీఎఫ్‌లో ఉన్న మొత్తాన్ని తీసుకున్నాడు. కొంత బంగారం కుదువపెట్టాడు. వెంచర్‌లో చిన్న స్థలాన్ని అమ్మేసి రూ.కోటి సర్దుబాటు చేసుకున్నాడు. ఆ మొత్తంతో నగర శివారులో 220 గజాల స్థలం కొన్నాడు. బిల్డర్‌ను సంప్రదిస్తే మరో కోటితో జీం2తోపాటు పైన పెంట్‌హౌజ్ నిర్మించేలా ఒప్పందం చేసుకున్నాడు. బ్యాంకులో రూ.1.20 కోట్లు గృహరుణం తీసుకున్నాడు. అప్పటికే 45 ఏండ్లు ఉండటంతో, లోను టెన్యూర్ 15 ఏండ్లు పెట్టుకున్నాడు. ఈఎమ్ఐ రూ.1.20 లక్షలుగా ఫిక్సయింది. అంటే అతని జీతంలో సగం వాయిదాకు చెల్లించాలని ఫిక్సయ్యాడు! ఇల్లు పూర్తయింది. ఆరు పోర్షన్లు అద్దెకిస్తే నెల తిరిగేసరికి రూ.60వేలు వసూలు అవుతున్నాయి. పరశురామ్ ఆనందానికి అవధుల్లేవ్. మూడు నెలలు గడిచాయో లేదో.. అద్దెదారులు పరస్పరం గొడవలకు దిగడం, తీర్పు కోసం పరశురామ్ తలుపు తట్టడం కామన్ అయిపోయింది. తప్పు చేసిన వారిని ఇల్లు ఖాళీ చేయించడమో, అలా చేయలేకపోతే తమదే ఒప్పు అనుకున్న వాళ్లు మరో ఇంటికి మకాం మార్చడమో జరుగుతూ వచ్చింది. ఆరు పోర్షన్లలో ఎప్పుడూ రెండు ఖాళీగానే ఉంటున్నాయి. ఇది చాలదన్నట్టు.. నీళ్లు రావడం లేదనీ, కరెంట్ బిల్లు ఎక్కువగా వస్తున్నదనీ, మంచి నీళు పైకి వచ్చేలా ఏర్పాటు చేయమనీ, వాష్‌రూమ్‌లో నీళ్లు పోవడం లేదనీ.. ఇలా రోజుకో ఫిర్యాదు రావడం మొదలైంది. వాళ్ల కోరికలు మన్నించలేక, ఫిర్యాదులు పరిష్కరించలేక.. పరశురామ్‌కు సొంతింట్లో ఉంటున్న ఆనందం రెండేండ్లకే ఆవిరైంది. అప్పటి వరకు తన దగ్గర ఉన్నదంతా ఊడ్చిపెట్టి, బ్యాంకు లోను తీసుకుని ఇల్లు కట్టుకున్నాడు. రిటైర్ అయ్యాక అద్దెల ద్వారా వచ్చే ఆదాయంతో బతుకు వెళ్లదీయొచ్చు అని భావించాడు. కానీ, వెలకట్టలేని మనశ్శాంతిని దూరం చేసుకున్నాడు. పైగా, బీపీ షుగర్ లెవల్స్ పెరిగాయి. ఆరోగ్యం నిదానంగా దెబ్బతినడం మొదలైంది. ఈఎమ్ఐ భారంతో పిల్లల పైచదువులప్పుడు పూర్తి స్థాయిలో అండగా నిలవలేకపోయాడు. స్పష్టంగా చెప్పాలంటే.. రెండు కోట్లకుపైగా ఇన్వెస్ట్ చేసిన యజమాని కాస్త ఆ ఇంటికి వాచ్‌మ్యాన్‌గా మారిపోయాడు. ఇప్పుడు మీరు ఆలోచించండి.. రూ.2.20 కోట్ల పెట్టుబడి పెట్టి.. ఇల్లు తీసుకున్న వ్యక్తి దర్జాగా బతక్కుండా, ఇలా నీరుగారిపోవడాన్ని ఏ ఆర్థిక సూత్రం మాత్రం ఆమోదిస్తుంది. ఇదే పరశురామ్ రూ.కోటితో ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌గానీ, అదే నగర శివారులో డూప్లెక్స్ ఇల్లు గానీ తీసుకుంటే.. ‘అనుభవించు రాజా!’ అని పాడుకుంటూ లైఫ్ ఎంజాయ్ చేసేవాడు. తానొకటి తలస్తే విధి మరొకటి తలచింది. శాశ్వత ఆదాయం మాయలోపడి జీవితంలో ప్రశాంతతకు దూరం అయ్యాడు. అప్పటి వరకు తన దగ్గర ఉన్నదంతా ఊడ్చిపెట్టి, బ్యాంకు లోను తీసుకుని ఇల్లు కట్టుకున్నాడు. రిటైర్ అయ్యాక అద్దెల ద్వారా వచ్చే ఆదాయంతో బతుకు వెళ్లదీయొచ్చు అని భావించాడు. కానీ, వెలకట్టలేని మనశ్శాంతిని దూరం చేసుకున్నాడు. పైగా, బీపీ షుగర్ లెవల్స్ పెరిగాయి. ఆరోగ్యం నిదానంగా దెబ్బతినడం మొదలైంది. ఈఎమ్ఐ భారంతో పిల్లల పైచదువులప్పుడు పూర్తి స్థాయిలో అండగా నిలవలేకపోయాడు.




# పేరులోనే అంతా ఉంది




మార్పు శాశ్వతం అనే చమత్కారాన్ని మనం తరచూ వింటూనే ఉంటాం. తెలుగు సాహిత్యంలో ఈ మార్పును కవులు బాగానే ఒంటపట్టించుకున్నారు. ముఖ్యంగా తమ కవిత్వ సంకలనాల శీర్షికల విషయంలో ఈ మార్పు కనిపిస్తుంది. ఇంతకుముందు అంటే రెండు, మూడు దశాబ్దాల క్రితం అన్నమాట.. కవిత్వ సంకలనాలకు మూస టైటిళ్లు ఉండేవి. తాము రాసిన కవితల్లో ఓ కవిత పేరే సంకలనానికి పెట్టేవారు. ఇది ఇప్పుడూ కొనసాగుతోంది కానీ, ఆ కవితకు పెడుతున్న శీర్షికే కొత్తగా, ఆకర్షణీయంగా ఉంటోంది. ముఖ్యంగా ఓ దశాబ్దం నుంచి కవుల్లో ఈ మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ఇదే మార్పు కోరిన తరంగా కనిపిస్తోంది. ‘ఒక వెళ్లిపోతాను’ అని ఎం.ఎస్.నాయుడు తన కవిత్వ సంకలనానికి అందులోని ఒక పద్యం పేరే పెడితే తెలుగు సాహిత్య లోకమంతా చాలా ఆశ్చర్య పోయింది. ఆ కవిత్వ సంకలనాన్ని ఆవిష్కరించిన ప్రముఖ కవయిత్రి విమల అయితే, ఆ పేరు చూసి కవిత్వంలో ఎన్ని మార్పులు వస్తున్నాయో అని ఆశ్చర్యచకితులయ్యారు. ఆ సభలోనే విమల మాట్లా డుతూ ఒక్క లైనులోనే ఓ కవితను చెబుతున్న వారూ ఉన్నారన్నారు. ఇదీ నేటి కవిత్వ భాష. ఇక ప్రసేన్ అయితే తన మూడు కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు చూసి ఆ కవిత్వం చదవాలనిపిస్తుంది. (కొనాలనిపించదు. కొట్టేసి చదవాలనిపిస్తుంది). ప్రసేన్‌కు జర్నలిస్టుగా అనుభవం ఎక్కువే కాబట్టి, అక్కడ హెడ్డిం గులు పెట్టినట్టే తన కవిత్వ సంకలనాలకు కొత్తకొత్త పేర్లు పెట్టి పాఠకులను తన వైపు తిప్పుకునేలా చేస్తున్నారా యన. అంటూ కార్పొరేట్ ప్రకటనలు వస్తున్నాయి కానీ, తెలుగు కవిత్వాన్ని మాత్రం ఆ కవర్ పేజీ, ముఖ్యంగా ఆ సంకలనానికి పెట్టిన పేరుని బట్టే చదువుతున్నారు. అంతేకాదు.. పుస్తక ప్రదర్శనల్లో కొంటున్నారు కూడా. ప్రసేన్ తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కొందరికి కొత్తగా అనిపిస్తే%ా% ఇంకొందరికి మాత్రం గమ్మత్తుగా అనిపించాయి. నాకు భలే నచ్చాయి ఆ పేర్లు. ప్రసేన్ రాసిన ఓ కవిత్వ సంకలనం పేరు ‘ఇంకా వుంది’. సృజనకారులకు ఎందులోనూ ముగింపు ఉండదు. కవి అనండి, రచయిత్రి కానివ్వండి ఏది రాసినా అంతా అసంపూర్ణమే. వాళ్లు చెప్పేందుకు ఇంకా చాలానే ఉం టుంది. బహుశా అందుకు సంకేతమే ఈ ‘ఇంకా వుంది’. ఇలాంటి తాత్వికతే మరో రెండు సంకలనాల టైటిళ్లలోనూ కనిపిస్తుంది. అందులో ఒకటి ‘ఎవరికి వర్తిస్తే వారికి’. ఈ కవిత్వం చదవడానికి కాసింత ధైర్యం కావాలనిపిస్తుంది. ఆ సంకలనం తెరిస్తే ‘మన గురించి, మనల్ని ఉద్దేశించి ఏమైనా రాశారా, మనల్ని మన అద్దం లో చూపించారా!? లేదా తన అద్దంలో చూపిం చారా!?’ అనే సంశయం ప్రారంభమవుతుంది. ఏది కనిపించినా అది ఎవరికి వర్తిస్తే వారికి అలా సీనియర్ కవిగా గుర్తింపు పొందిన జూకంటి జగన్నా థం తన కవిత్వ సంకలనాలకు పెట్టిన పేర్లు కూడా భలే గమ్మత్తుగా ఉంటాయి, బాగుం టాయి. ఈ మధ్య ఖమ్మం ఈస్థటిక్స్‌వారు ఉత్తమ కవిత్వ సంకలనంగా జూకంటి రాసిన ‘ఒక కప్పు చాయ్ నాలుగు మెస్సేజ్ లు’కే ప్రకటించారు. ఈ సంకలనానికి అవార్డు ప్రకటించారని తెలియగానే తొలు త ఆశ్చర్యపోయాను. జూకంటి ఇప్పటి కవి కాదు. ఇంతకుముందు కూడా తన కవిత్వ సంపుటాలకు ‘ఇండియా ప్రైవేట్ లిమిటెడ్’ అని, ‘వాస్కో డిగామా డాట్‌కామ్’ అని సరికొత్త పేర్లు పెట్టారాయన. అంటే నేటి తరంతో నాటి జూకంటి అప్‌డేట్ అవుతు న్నారనిపించింది. ఊరికే పేరేనా లోపల విషయం ఉందా అని చూస్తే చాలానే ఉందనిపిస్తుంది. ఈ కప్పు చాయ్ పద్యం ‘వన్నెల వెన్నెలని చూడలేదు/ ఉదార హృదయాన్ని కనలేదు’ అంటూ ప్రారంభమై మధ్యలో ‘ఏమరుపాటుగా కుర్చీలో కూర్చుని/ ఒక కప్పు చాయ్ సిప్ చేస్తూ/ సెల్‌లో ఎంగిలి మెసేజ్‌లు చదువుతూ/ కొత్త ప్రపంచంలోకి ప్రవేశం/ కాకిలగ్గం డేటింగ్ చాటింగ్ చేస్తుంటాడు’ అంటారు. ఎంత గొప్పగా వెటకరించారు సెల్‌ఫోన్‌లే లోకంగా బతుకుతున్న నేటితరాన్ని. కవులే కాదు.. కవయిత్రులు కూడా తమ సంకలనాలకు సరికొత్త పేర్లు పెడుతూ పాఠకులకు చేరువవుతున్నారు. తోట సుభాషిణి ‘ఒకటి ఒకటి పదకొండు’, మందరపు హైమావతి ‘రాతిచెయ్యి’ కవిత్వ సంకలనాలు తీసుకొచ్చారు. తన కవిత్వ సంకల నాలకు ‘లోహనది’, ‘మరో దశ’ వంటి సీరియస్ పేర్లు పెట్టిన వసీరా మూడో సంకలనానికి మాత్రం ‘సెల్ఫీ’ అని నామకరణం చేశారు. ఇది తన మూడు దశాబ్దాల కవిత్వ ప్రయాణంలో తానే తీసుకున్న సెల్ఫీ. ఎప్పుడూ అచ్చమైన కవిత్వం రాసే పసునూరి శ్రీధర్‌బాబు ‘నిద్రపోని మెలకువ చెప్పిన కల’ అంటూ పొయెటిక్ సంకల్పం చెప్పుకొన్నారు తన కొత్త కవిత్వానికి. తెలుగు సాహిత్యంలో చాలామందికి గురుస్థానంలోకి వచ్చిన సీనియర్ కవి శివారెడ్డి అయితే పొసగనివన్నీ కలిపి ఓ కవిత్వ సంకలనం వేశారు. అది కూడా దశాబ్దంన్నర క్రితమే. అలాగే ‘పక్కకు వొత్తిగిల్లితే’ ఏం జరుగుతుందో కూడా శివారెడ్డే చెప్పారు. ఎనిమిది పదుల వయసులోకి వచ్చాక అసలు సిసలు ప్రేమని కనుగొని దానికి ‘%ాంవ ఎశీ ాశీజవ%’ అను ప్రేమగీతం’ పాడారు. ఇంకా చాలామంది తమ కొత్త శీర్షికలు, కవిత్వ సంకలనాల పేర్లతో తెలుగు కవిత్వాన్ని వినిపిస్తున్నారు. ‘పేరులోన ఏముంది’ అన్నమాట కాదు నేడు వినిపిస్తున్నది.. ‘పేరులోనే అంతా ఉంది’ అన్నదే నేడు వినిపిస్తున్న కవిత్వం.

# ఆత్మ నివేదన

గత 127 వారాలుగా ‘కాశీమజిలీ కథలు’ అనుసృజనను ఆదరించిన పాఠకులకు ధన్యవాదాలు. 1930వ దశకంలో 12 భాగాలుగా మధిర సుబ్బన్న దీక్షితులు రచించిన కాశీమజిలీ కథల విశిష్టతను గురించి, ఈ అనుసృజనలో ఆ కథలను చెప్పేందుకు అనుసరించిన నిబంధనలను గురించి క్లుప్తంగా తెలియచేస్తూ.. ఈ శీర్షికను ఇంతటితో ముగిస్తున్నాం. తెలుగులో కాశీమజిలీ కథలకున్న ప్రాచుర్యం మరి దేనికీ లేదు. సంసార వ్యామోహాన్ని విడిచిపెట్టి సన్యాసం స్వీకరించిన మణిసిద్ధుడు అనే యతి.. కాశీయాత్ర చేయాలని నిశ్చయించుకుంటాడు. అయితే యాత్రలకు ఒంటరిగా వెళ్లరాదనే నియమాన్ని పురస్కరించుకుని, తనకు తోడుగా రమ్మని ఒక గోపాలకుణ్ని కోరుతాడు. కథలంటే మక్కువ కలిగిన ఆ గోపాలకుడు.. ‘దారిలో కనిపించే విశేషాలన్నిటినీ నాకు విడమరిచి చెబితేనే మీతో వస్తా!’ అని షరతు పెట్టాడు. మణిసిద్ధుని వద్ద ఒక అపురూపమైన మణి ఉంది. దాని సాయంతో దారిలో కనిపించిన ప్రతి విశేషాన్ని తెలుసుకుని, ఎప్పటికప్పుడు మణిసిద్ధుడు ఆ గోపాలకుడికి కథలు కథలుగా చెబుతాడు. అవే కాశీ మజిలీ కథలు. 1930వ దశకంలో మధిర సుబ్బన్న దీక్షిత కవి రచించిన కాశీమజిలీ కథలు తెలుగు పాఠకలోకాన్ని ఉర్రూతలూగించాయి. చిన్నా పెద్దా తేడాలేకుండా, పండిత పామరులనే భేదం లేకుండా.. ఒకప్పుడు తెలుగు వారందరూ కాశీమజిలీ కథలను ఆస్వాదించినవారే! పూర్తి జానపద శైలితో సాగినప్పటికీ, సామాన్యులకు అంతగా రుచించని వేదాంత, వ్యాకరణాది అంశాలను పరమార్థ బోధారూపంగా అందించిన అద్వితీయ రచన కాశీమజిలీ కథలు. మధిర సుబ్బన్న దీక్షితులు ఈ కథలను రచించేనాటికి తెలుగులో నవలలు లేవు. చిన్నవైనా, పెద్దవైనా కథలు మాత్రమే! కాశీమజిలీ కథల్లో 359 మజిలీలు ఉంటాయి. ఆ మజిలీలన్నిటిలో ‘కథ’ అనే పేరు కనిపిస్తుంది. లెక్కకు మిక్కిలిగా కథలుంటాయి. ఉదాహరణకు మొదటి సంపుటంలో వరప్రసాదుల కథ ఉంటుంది. ఇది అయిదుగురు స్నేహితుల కథ. ప్రధాన కథ ఇదే అయినప్పటికీ.. వేర్వేరు శీర్షికలకు కూడా కథ అనే పేరుతోనే పేర్కొన్నారు. ఈ అనుసృజనలో ప్రతిభాగానికీ వేర్వేరు శీర్షికలను ఉంచినప్పటికీ ప్రధాన కథ ప్రారంభాన్ని, ముగింపునీ తప్పనిసరిగా తెలియచేశాం. ఆవిధంగా చూస్తే ఇప్పటివరకు 28 కథలను మీరు చదివారు. ఇంకా మిగిలిన కథలేమయ్యాయి?! వాటిని ఎందుకు చెప్పలేదు!? అనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా స్మరించాల్సి ఉంది. కాశీమజిలీల్లో ప్రధాన కథ ఎప్పుడూ మణిసిద్ధుడనే యతి.. గోపాలకుడనే సహాయకుడికి బోధించినట్లుగా మొదలవుతుంది. కథలో చర్చించబోయే విషయాన్ని నాటకఫక్కీలో ముందుగా వారిద్దరి మాటల్లో చర్చించారు. అయితే ఈ అనుసృజనలో వారిద్దరి పాత్రలనూ పక్కన పెట్టినప్పటికీ అసలు స్మరించకుండా ఉండలేదు. ఇక, వరప్రసాదుల కథలోనే కృష్ణదేవరాయల వృత్తాంతం ఇమిడి ఉంటుంది. కృష్ణరాయని కథను కమనీయ కావ్యంగా తీర్చిదిద్దిన రచయిత, అందులోనే తిమ్మరుసు కథ, గజపతులతో సంబంధం వగైరా కథలను హేతుబద్ధంగానూ, చరిత్రకు అందే విధంగానూ రచించారు. అయినప్పటికీ ఈ అనుసృజనలో చారిత్రక పురుషులపై వచ్చిన కథలను తప్పించడం జరిగింది. కాశీమజిలీ కథలను మధిర సుబ్బన్న దీక్షితులు.. 1. జానపద ఇతివృత్తాలు, 2. చారిత్రక ఇతివృత్తాలు, 3. కావ్యకథలు, 4. పౌరాణిక కథలు అనే విభాగాల నుంచి స్వీకరించి రచించారు. ఇందులో ఇప్పటివరకు మనం జానపద ఇతివృత్తాలను మాత్రమే చదువుకున్నాం. కృష్ణరాయని కథతో పాటుగా.. జగన్నాథ పండితరాయలు, తెనాలి రామలింగడు వంటి చారిత్రక పురుషుల కథలను అప్పటి పండిత పామరులను రంజింపచేసే విధంగా సుబ్బన్న దీక్షితులు రచించారు. అవి ప్రాచీన తెలుగు సాహిత్యాన్ని అధ్యయనం చేసేవారికి బాగుంటాయి. జనబాహుళ్యాన్ని కాస్త తికమక పెడతాయి. కనుకనే వాటిని విడిచిపెట్టడం జరిగింది. రెండో సంపుటంలో పూరీ జగన్నాథుని అవతార నేపథ్యానికి సంబంధించిన ఇంద్రద్యుమ్న మహారాజు వృత్తాంతాన్ని యథాతథంగా వర్ణించాం. 8వ సంపుటిలోని పౌరాణికమైన మదాలస కథను చెప్పాం. పురాణ పాత్రల నేపథ్యాలతో వచ్చిన మరికొన్ని కథలనూ చెప్పాం. విక్రమార్కుడు ఉట్టికోసిన కథ, భేతాళుని వశం చేసుకున్న కథ ఒక క్రమపద్ధతిలో లేవు. అవన్నీ ఇతరత్ర బహుళ ప్రాచుర్యంలో ఉన్నవే. కాశీమజిలీల్లోనివే అయిన విక్రమార్కుని మనుమని కథను చదువుకున్నాం. కానీ, అతను పాతాళానికి వెళ్లి విభీషణుడు మొదలైన రాక్షసులను కలుసుకోవడం వగైరా కథలను నేటితరం వారికి ఓ పట్టాన కొరుకుడు పడవు కనుక, విడిచిపెట్టాం. వీణావిద్వాంసుని కథ చాలా చిన్నదే కానీ, మజా కలిగించే కథ కాదు. నాలుగు కులాలకు చెందిన నలుగురు కన్యలు ఒకే వరుణ్ని వరించిన కథను కూడా ఈ శీర్షికలో చెప్పలేదు. 5వ సంపుటిలోని శంకరవిజయాన్ని ఈ అనుసృజనకారుడు గతంలో నవలగా రచించారు. కనుక ఇక్కడ మళ్లీ చెప్పలేదు. అలాగే అదే సంపుటిలోని కాదంబరి అనే కావ్యకథను కూడా విడిచిపెట్టాం. ఈ అనుసృజనలో మూలంలోని వర్ణనాసౌందర్యాన్ని చెడగొట్టలేదు. ఏ ముఖ్యవిషయాలు చెప్పడం ద్వారా పాఠకుల స్థాయి పెరిగేలా మూలకర్త వాటిని రచించారో.. వాటిని చెప్పకుండా వదిలి పెట్టలేదు. కాశీమజిలీ కథలకు రెండో మూడో సరళ అనువాదాలు వచ్చాయి. ఇందులోని అనేక కథలను విఠలాచార్య వంటివారు పలు సినిమాల్లో ఉపయోగించుకున్నారు. జగదేకవీరుని కథ, చిక్కడు దొరకడు.. వంటి హిట్ సినిమాలు కాశీమజిలీల్లోని ముఖ్యమైన థాట్‌ని ఉపయోగించుకుని చేసిన కథలే. కాశీమజిలీలను రూపొందించడంలో మధిర సుబ్బన్న దీక్షితకవి చూపించిన రచనా నైపుణ్యం అనితర సాధ్యం. అయినప్పటికీ ప్రతికథకూ ప్రాచీన సాహిత్యపు మూలాలు కూడా కొన్ని ఉన్నాయి. ప్రధానంగా కథాసరిత్సాగరం కనిపిస్తుంది. అలాగే సంస్కృత కావ్యాలలోని కథలను తనదైన భాషలోకి మలుచుకుని, గమ్మత్తయిన మలుపులతో మధిర సుబ్బన్న దీక్షితులు ఆరోజుల్లో ఆబాలగోపాలాన్ని అలరించారు. నేటికీ ఈ కథలు వీటికివే సాటి అని చెప్పుకోవాలి. ఈ అనుసృజనకు ఇది చివరి భాగం. కాశీమజిలీల్లోని తొలిభాగం మణిసిద్ధుడనే యతికి, గోపాలకుడికి మధ్య సంభాషణతో మొదలు అవుతుంది. 12వ సంపుటిలో కాశీమాహాత్మ్య గాథలుంటాయి. అవన్నీ మన పౌరాణికాలను పరమార్థ బోధారూపంగా చెప్పినవి. కాశీఖండం నుంచి స్వీకరించిన దివోదాసు కథ ప్రత్యేకంగా ఇందులో వర్ణించారు. ఈ కథ పద్మకల్పంలోని స్వాయంభువ మనువు కాలానికి చెందినది. అప్పట్లో అరవై ఏళ్లపాటు భూమిపై అనావృష్టి సంభవించింది. పాడిపంటలు నశించాయి. ప్రజలు విశూచి, మశూచి మొదలైన దారుణ రోగాలపాలయ్యారు. ప్రజలు కోటానుకోట్లుగా మరణిస్తుండగా, యమధర్మరాజు విసిగిపోసాగాడు. యజ్ఞయాగాదికాలు చెడ్డాయి. మానవులకు కలుగుతున్న అన్యాయానికి ఇంద్రాదులను నిలవేసి అడిగేవారే కరవయ్యారు. ఈ విశేషాలన్నీ నారదుడి వల్ల విన్న బ్రహ్మదేవుడు.. స్వాయంభువ మనువు వంశంలో పుట్టిన రిపుంజయుణ్ని ధరణీచక్రాన్ని పాలించవలసిందిగా నియమించాడు. రిపుంజయుని పేరును దివోదాసుగా మార్చాడు. అయితే దివోదాసు ఒక షరతు పెట్టాడు. “దేవతలకు స్వర్గం, నాగులకు పాతాళం ఉండగా.. వారు ఈ భూమిమీద ఎందుకు సంచరించాలి? వాళ్లు భూమి వదిలిపోవాలి. నేను కాశీని రాజధానిగా పాలిస్తాను.. కనుక శివుడు కూడా అక్కడినుంచి వెళ్లిపోవాలి” అన్నాడు. బ్రహ్మదేవుడు అతని కోరికను శివునికి విన్నవించగా.. “బ్రహ్మ! నీవు చేసిన నిర్ణయానికి కట్టుబడి.. నేను మందర పర్వతానికి వెళ్లిపోతాను. నేను తిరిగి వచ్చేదాకా ఈ ధరణీచక్రాన్ని దివోదాసుడే ఏలనీ” అన్నాడు. దివోదాసు అధికారం చేపట్టగానే నేలపై పాతాళవాసులను తరిమికొట్టాడు. తన బలంతో వర్షదేవతలను శాసించి వర్షాలు కురిపించాడు. దాంతో భూమి సస్యశ్యామలమైంది. నేలపై ధర్మం నాలుగు పాదాలతో నడవసాగింది. కొంతకాలం జరిగిన పిమ్మట దివోదాసు రాజ్యంలో పుట్టలోని పామువల్ల పుత్రుణ్ని పోగొట్టుకున్న ఆటవికులు న్యాయంకోసం అతని వద్దకు వచ్చారు. వారికి ఆ పుత్రుణ్ని తిరిగి ఇచ్చే నిమిత్తం.. దివోదాసు కథంతా చిత్రవిచిత్రాలతో సుబ్బన్న దీక్షితులుగారి శైలిలో సుందరంగా సాగుతుంది. ఆ కథలో భాగంగా రసాతలం నుంచి నాగులు, యక్షులు మొదలైనవారంతా భూమిపై నివసించడానికి తగిన అనుమతిని దివోదాసు మంజూరు చేశాడు. కానీ, దేవతలను మాత్రం రానివ్వలేదు. కాశీని విడిచి ఉండటం ఇష్టంలేని దేవతలు బృహస్పతికి మొరపెట్టుకున్నారు. ఆయన సూచన మేరకు భూలోకంలో అగ్నిదేవుడు తన తత్త్వాన్ని ఉపసంహరించాడు. వాయువు స్తంభించాడు. వరుణుడు వర్షించడం మానేశాడు. దేవతల కపటం గ్రహించిన దివోదాసు, తన యోగవిద్యాబలంతో తానే సర్వదేవతామయునిగా మారిపోయాడు. రాజ్యాన్ని ఎప్పటిలా పాలించసాగాడు. కాశీనగరం శివుని నివాసభూమి. ఆయన కాశీవియోగాన్ని సహించలేక ముందుగా అరవైనాలుగు మంది యోగినీస్త్రీలను కాశీకి పంపాడు. వారు కాశీలో స్థిరపడిపోయారు. ఆలస్యం భరించలేక, శివుడు తరువాత సూర్యుడిని పిలిచాడు. “దివోదాసును ఏదోవిధంగా ధర్మవిముఖుడిని చేయి” అని కోరాడు. కానీ ఆ పని సూర్యుడివల్ల కూడా కాలేదు. అటుపై ఈశ్వరుని ఆజ్ఞపై బ్రహ్మ బ్రాహ్మణ వేషంలో కాశీకి వెళ్లి.. దశాశ్వమేధ యాగాలతో ఈశ్వరుడిని ప్రతిష్ఠించి.. గంగానదికి పడమటి తీరంలో ఉండసాగాడు. కానీ, కాశీని విడిచిపెట్టి వెనక్కు రాలేకపోయాడు. ఆ తరువాత ప్రమథులు కూడా వెళ్లి.. ఆ క్షేత్రంలోని అద్భుతానందాన్ని అనుభవిస్తూ అక్కడే ఉండిపోయారు. అప్పుడు దుంఠి భట్టారకుడై గణపతి వెళ్లాడు. అతడు కాశీవాసులకు అనేక దుశ్శకునాలు కల్పిస్తూ, వాటికి శాంతులు కూడా తెలియచేయసాగాడు. ఒకనాడు దుంఠి భట్టారకుని దర్శనానికి దివోదాసు వెళ్లాడు. “కాశీ ప్రజలకు ఉత్పాతాలు రావడానికి కారణం ఏమిటి?” అని ప్రశ్నించాడు. అప్పుడు భట్టారకుడు.. “ఇటుపైన ఇంకా ఉత్పాతాలు రావడానికి అవకాశముంది. వాటిని నేను ఉపశమింప చేయగలను. కానీ, నువ్వు ఇక్కడ ఉండటం మంచిదికాదు. నేటికి పద్దెనిమిదో రోజున నీకోసం ఒక బ్రాహ్మణుడు వస్తాడు. అతడు చెప్పినట్లుగా చేయి” అని సూచించాడు. ఆయన చెప్పినట్లుగానే ఆ పద్దెనిమిది రోజులలో చాలా వింతలు జరిగాయి. విష్ణువే లక్ష్మీ గరుడ సమేతంగా దిగివచ్చాడు. వాళ్ల బోధలతో అధర్మం పెచ్చుపెరిగి పోయింది. పద్దెనిమిదో రోజున మధుసూదనుడు బ్రాహ్మణ వేషంలో దివోదాసుని కలుసుకున్నాడు. అప్పుడు విఘ్నేశ్వరుడు రాజు హృదయాన్ని ఆవేశించి ఉన్నాడు. “ఇన్నాళ్లూ నా రాజ్యంలో అకాల మరణాలు, వ్యాధులు, దారిద్ర్యం, ముసలితనం లేవు. ఎందుకో అవన్నీ ఇప్పుడు కలుగుతున్నాయి. నేను దేవతలను తృణీకరించిన అపరాధం తప్ప మరే దోషమూ ఎరుగను. ఇదంతా దేవతలు కల్పించిన నాటకంలా కనిపిస్తున్నది. ఏదేమైనా నేను చాలాకాలం రాజ్యం చేశాను. నా ఇంద్రియాలు విశ్రాంతి కోరుతున్నాయి. నేను మోక్షం కోరుకుంటున్నాను. ఏం చేయాలో సెలవియ్యండి” అని కోరాడు దివోదాసుడు. ఆపైన మధుసూదనుడు చెప్పినట్లుగా, కాశీలో లింగప్రతిష్ఠ చేశాడు. తన కొడుక్కి పట్టాభిషేకం చేసి, దైవభక్తిని ఉపదేశించాడు. తాను తపోవనానికి వెళ్లిపోయాడు. దివోదాసు వారణాసి వదిలేసి వెళ్లాడన్న వార్త విష్ణువు ద్వారా తెలుసుకున్న ఈశ్వరుడు తిరిగి వచ్చాడు. ఆయనతోపాటు సర్వదేవతలూ కాశీ చేరుకున్నారు. ఆనాటినుంచి ఈ భూమండలాన్ని దేవతలే పాలిస్తారని విశ్వేశ్వరుడు ప్రకటించాడు. దివోదాసు కథ తరువాత, కాశీమజిలీ కథల్లోని 12వ సంపుటిలో.. పుండరీకుని కథను వర్ణించారు. ఈ కథ మనందరం ఎరిగిన పాండురంగ మహత్యాన్ని చాటే పుండరీకుని కథ కాదు. వైకుంఠ సభలో ఈశ్వరుడి చేత శపించబడిన ఇంద్ర, చంద్రులు.. పుండరీక, కుమారకేసరులుగా జన్మించారు. పార్వతీదేవి శాపం వల్ల అహల్య, తార పాతాళంలో ఉదయసుందరి, తారావళులుగా పుట్టి, భూలోకంలో అనేక కష్టాలు పడ్డారు. పుండరీక, కుమారకేసరులను పెళ్లాడారు. వాళ్లే తరువాతి జన్మలో గంధర్వలోకంలో హంసుడికి మహాశ్వేతగా, చిత్రరథుడికి కాదంబరిగా.. ఈశ్వరుడి వరం వల్ల జన్మించారు. ఇంద్రచంద్రుల మరో రూపాలైన చంద్రాపీడ, పుండరీకులని వివాహమాడి సంతానం పొందగానే వారి శాపం తొలగిపోయింది. చంద్రుడి భార్య అయిన రోహిణి కూడా అతణ్ని మూడు జన్మలలోనూ అనుసరించింది. కాశీమజిలీల్లో అటుపైన వైశ్వానర, నిర్వృతి, వరుణుడు మొదలైన దిక్పతుల పూర్వగాథలు ఉంటాయి. చివరిగా మణిసిద్ధుడు, గోపాలుడు కాశీపుర ప్రవేశం చేసి, అక్కడే స్థిరపడడంతో పన్నెండో భాగం పరిసమాప్తమైంది.



## దిగొచ్చిన బంగారం తులంపై రూ.1,400 తగ్గిన ధర



బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

**భారీగా తగ్గిన వెండి...**

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92, 800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ. 3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.

## సాయి లైఫ్ ఐపీవో అదుర్స్




సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## మొబిక్విక్ ఐపీఓకు అనూహ్య
## స్పందన 119 రెట్లు బిడ్లు దాఖలు




ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ మొబిక్విక్ ఐపీఓ 119.38 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మూడు రోజుల పాటు జరిగిన సబ్‌స్క్రిప్షన్‌లో ఇన్వెస్టర్లు భారీగా పాల్గొన్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకుంది. 1,18,71,696 షేర్లకు గాను 1,41.72,65,686 బిడ్లు దాఖలయ్యాయని ఎన్ఎస్ఈ గణాంకాలు చెబుతున్నాయి. రిటైల్ ఇన్‌డివిద్యుయల్ ఇన్వెస్టర్లు (ఆర్ఐఐ) 134.67 రెట్లు సబ్ స్క్రిప్షన్లు దాఖలు చేస్తే, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి 119.50 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. నాన్ %-% ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 10.8.95 రెట్లు సబ్ స్క్రిప్షన్లు సమర్పించారు. అంతకు ముందు మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మొబిక్విక్ సంస్థకు రూ.257 కోట్ల నిధులు లభించాయి. మొబిక్విక్ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.265-272గా ఖరారు చేసింది. తాజాగా ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొబిక్విక్ ఐపీఓకు వెళ్లడం రెండోసారి. గతంలో 2021 జూలైలో ఐపీఓకు వెళ్లాలని నిర్ణయించుకున్నా, అననుకూల మార్కెట్ పరిస్థితుల వల్ల వెనక్కు తగ్గింది. 2021 జూలైలో రూ.1,900 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓ ప్రతిపాదనలు సమర్పించినా, గత జనవరిలో సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ ముసాయిదా ప్రకారం రూ.700 కోట్ల నుంచి రూ.572 కోట్లకు కుదించింది. బిపిన్ ప్రీత్ సింగ్, ఉపాసన టకూలు మొబిక్విక్ యాప్ స్థాపించారు. డిజిటల్ క్రెడిట్‌లో ఫైనాన్సియల్ ప్రొడక్ట్స్, ఇన్వెస్ట్ మెంట్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మొబిక్విక్ సేవలందిస్తోంది. మొబిక్విక్ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరించాయి. త్వరలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మొబిక్విక్ షేర్లు లిస్ట్ అవుతాయి.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే
## లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# -1,207 నుంచి 0924 వరకు

### తీవ్ర ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
### లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు
### చివరకు సెన్సెక్స్ 843, నిఫ్టీ 220 పాయింట్లు వృద్ధి



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. ఉదయం భారీగా నష్టాలు ఎదురవగా, ఆఖర్లో తేరుకుని లాభపడ్డాయి. అమ్మకాల ఒత్తిడితో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం ఏకంగా 1,207.14 పాయింట్లు పడిపోయింది. అయితే ఆ తర్వాత మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నది. ఈ క్రమంలోనే 843.16 పాయింట్లు లేదా 1.04 శాతం పుంజుకొని 82,133.12 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 923.96 పాయింట్లు లేదా 1.13 శాతం ఎగబాకడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా ఇంట్రా-డేలో 367.90 పాయింట్లు దిగజారింది. కానీ ఆఖర్లలో 219.60 పాయింట్లు లేదా 0.89 శాతం పెరిగి 24,768.30 వద్ద నిలిచింది.

**ఇదీ సంగతి..**

ఉదయం ఆరంభం నుంచే మెటల్, సర్వీసెస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ రంగాల షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. టాటా స్టీల్, ఇండస్ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్‌ల్లో పెద్ద ఎత్తున సెల్లింగ్ ప్రెషర్ నమోదైంది. దీంతో సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధిరేటు 3.5 శాతానికి మందగించడం ఇన్వెస్టర్లను ఒకింత ఆందోళనకు గురిచేసింది. అయితే ద్రవ్యోల్బణం గతంతో పోల్చితే శాంతించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికున్న అవకాశాలను ఇది సజీవం చేసింది. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 6.21 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకట్టుకున్నాయి. టెలికం, టెక్నాలజీ, బ్యాంకింగ్, ఐటీ షేర్లూ లాభపడ్డాయి.

**అంతర్జాతీయంగా..**

ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. దక్షిణ కొరియా మార్కెట్ మాత్రం లాభపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 0.54 శాతం ఎగిసి 73.77 డాలర్లు పలికింది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. గురువారం మరో రూ.3,560.01 కోట్ల పెట్టుబడుల్ని ఉపసంహరించుకున్నారు.

## మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పెషల్
## క్రెడిట్ కార్డు తియారాతో ఆకర్షణీయ ఆఫర్లు ఇవీ డిటెయిల్స్




బ్యాంకు ఆఫ్ బరోడా అనుబంధ బీవోబీ కార్డు లిమిటెడ్.. మహిళల కోసం ప్రత్యేకంగా తియారా క్రెడిట్ కార్డు ఆవిష్కరించింది. ఈ క్రెడిట్ కార్డుతో ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ క్యాటగిరీల్లో పలు బెనిఫిట్లతోపాటు రివార్డు పాయింట్లు లభిస్తాయి. రూపే నెట్‌వర్క్‌పై పని చేస్తుందీ క్రెడిట్ కార్డు. తియారా క్రెడిట్ కార్డు దారులకు మైంత్రా, నైకా, ఫ్లిప్ కార్ట్, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీల ఓచర్లు ఉచితంగా లభిస్తాయి. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ సభ్యత్వం కూడా లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ మీద డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఓచర్లు, మెంబర్ షిప్‌లు కలిపి రూ.31 వేల విలువపై బెనిఫిట్లు అందిస్తున్నట్లు బీఓబీ కార్డు లిమిటెడ్ వెల్లడించింది. జీఎస్టీతోపాటు రూ.2,499 చెల్లిస్తే ఈ కార్డు పొందొచ్చు. వార్షిక ఫీజు కూడా ఇంతే మొత్తం చెల్లించాల్సి ఉంటది. కార్డు తీసుకున్న 60 రోజుల్లో రూ.25 వేల విలువైన లావాదేవీలు జరిపితే జాయినింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు. అలాగే ఏటా రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు కూడా రద్దు అవుతుంది.

**తియారా క్రెడిట్ కార్డుపై ఇవీ బెనిఫిట్లు..**

ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100లకు 15 రివార్డు పాయింట్లు, ఇతర లావాదేవీలపై ప్రతి రూ.100లకు మూడు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ప్రతి బిల్లింగ్ సైకిల్ లో రూ.500 వరకూ జరిపే యూపీఐ లావాదేవీలకే రివార్డు పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మూడు నెలల గడువులో రూ.500 విలువ గల నైకా, మైంత్రా, ఫ్లిప్‌కార్ట్ ఓచర్లు, రూ.1500 విలువ గల లాక్మే సలోన్ ఓచర్ ఉచితంగా లభిస్తుంది. ఉచితంగా అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వంటి ఓటీటీ వేదికల వార్షిక సబ్ స్క్రిప్షన్ లభిస్తుంది. మూడు నెలలకోసారి బుక్ మై షోలో సినిమా టికెట్ బుకింగ్ పై రూ.250 డిస్కౌంట్ అందిస్తుంది. ఏడాదిలో మూడు నెలలు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఇస్తారు. మూడు నెలలకో రూ.250 విలువ గల బిగ్ బాస్కెట్ ఓచర్ లభిస్తుంది. వీటితోపాటు హెల్త్ ప్యాకేజీ, రూ.10 లక్షల వరకూ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, దేశీయ విమాన ప్రయాణాలకు అన్ లిమిటెడ్ లాంజ్ ఫెసిలిటీ, ఫ్యుయల్ సర్ చార్జి రద్దు వంటి సదుపాయాలు కల్పించారు.

## మూడు చక్రాల బుల్లికారు ఒక్కసారి
## రీచార్జి చేస్తే 200 కిలోమీటర్లు పరుగులే



మన దేశంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీరందరూ మోటారు సైకిళ్లనే వినియోగిస్తారు. కారు కొనుగోలు చేసే స్థాయికి వీరికి ఉండదు. ఈ నేపథ్యంలో బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరుగుతోంది. ఈ విభాగంలో అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు విడుదల అవుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్ల ధరలు కొంచె అధికంగా ఉండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన స్ట్రోమ్ మోటార్స్ అనే స్టార్టప్ కంపెనీ అత్యంత తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ కారు కొలతల విషయానికి వస్తే పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్‌లోకి విడుదల కాలేదు. దీనికి తుదిమెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్‌లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు.

## భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది
## జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ

భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదులతో కలిపి 400కు పైగా ప్రవహిస్తున్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటువంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార?ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార?ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించుకుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార?ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార?ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే,



జార?ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమిటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.

## టాటా కార్లు కొనడానికి నెల మాత్రమే
## సమయం వచ్చే నెల నుంచి భారీగా ధరల బాదుడు



టాటా మోటార్స్ ఇటీవల తన కంపెనీ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జనవరి 2025 నుంచి అమల్లోకి వస్తాయి. టాటా కంపెనీకు సంబంధించిన ఎస్‌యూవీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర మోడళ్లకు వర్తిస్తుంది. వేరియంట్, మోడల్ ఆధారంగా 3 శాతం వరకు పెరుగుతుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, ద్రవ్యోల్బణం కారణంగా ధరలను పెంపును ప్రకటిస్తున్నట్లు టాటా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. టాటా నిర్ణయంతో త్వరలోనే మారుతి సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా మరిన్ని వంటి కంపెనీలు త్వరలోనే ధరలు పెంచే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. టాటా కంపెనీకు సంబంధించి నెక్సాన్ ఈవీ, పంచ్ ఈవీ, కర్వ్ ఈవీ, టియాగో ఈవీ వంటి ప్రముఖ మోడల్స్ ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈవీ ప్రియులు వీలైనంత త్వరగా కార్లను కొనుగోలు చేసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ వల్ల పెరిగిన ఉత్పత్తి వ్యయం కారణంగా టాటా ఈవీ కార్ల ధరల పెంపును నిర్ణయం తీసుకుందని వివరిస్తున్నారు. టాటా మోటార్స్ నవంబర్ 2024లో కార్ల డెలివరీలో స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. నవంబర్ 2024లో ఈ కంపెనీ 74,753 యూనిట్లను డెలివరీ చేసింది. గతేడాది నవంబర్‌లో 74,172 యూనిట్లను విక్రయించింది. నవంబర్ 2023లో 46,143 యూనిట్ల నుంచి ఈవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు 2% పెరుగుదలను నమోదు చేశాయి. అంటే దాదాపు మొత్తం 47,117 యూనిట్లు పెరిగాయి. నవంబర్ 2024లో 47,063 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం అయితే 46,068 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇతర తయారీదారులు కూడా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పెరుగుతున్న వ్యయాల కారణంగా టాటా మోటార్స్ ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. మారుతి సుజుకి కంపెనీ కూడా ఇటీవల 4 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. హ్యుందాయ్ ధరలను రూ. 25,000 వరకు పెంచాలని యోచిస్తోంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com